ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 198, పేజీలు : 12 వెల : 6.50

మాజీ కెప్టెన్‌పై రూ.200 కోట్ల దావా వేసిన శ్రీలంక బోర్డు 9లో

పాక్‌లో బస్సు, ఆయిల్‌టాంకర్ ఢీ: 20మంది సజీవదహనం!

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో రాష్ట్రం టాప్




మంగళవారం అచ్యుతాపురం సెజ్‌లో ఎటిసి టైర్ల కంపెనీ రెండోదశ పనులకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

### వృద్ధిరేటులో రాష్ట్రం 11.43 శాతం
### అచ్యుతాపురం సెజ్‌లో ఎటిసి టైర్ల కంపెనీ రెండో దశ పనులకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్
### రానున్న రెండేళ్లలో మరో 56 పరిశ్రమలు: సిఎం జగన్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** మూడేళ్ళుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దేశ వ్యాప్తంగా ఏపీయే నంబర్-1 స్థానం సంపాదించిందని, గ్రోత్ రేట్‌లో కూడా ఏపీ 11.43 శాతం సాధించి అన్ని రాష్ట్రాల కంటే మనమే ముందున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్‌కు చెందిన యకుహమా సంస్థ ఏర్పాటు చేసిన ఏటీసీ టైర్ల కంపెనీ రెండు దశ పనులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. తొలి దశ ఉత్పత్తుల్ని ప్రారంభించిన అనంతరం కొద్ది సేపు కంపెనీలో కలియదిరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్ళల్లో ఏపీలో 98భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, రూ.39,350 కోట్లతో ప్రారంభమైన సంస్థల్లో సుమారు 60,541 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రూ.8,285 కోట్లతో ఎంఎస్ఎంఈ సంస్థలు ప్రారంభమైతే 1,98,521 మందికి ఉద్యోగాలు వేయించామన్నారు. రానున్న రెండేళ్ళలోకూడా రూ.1.54కోట్లతో 56 భారీ పరిశ్రమలు రానున్నాయని, 1,65,150 మందికి ఉపాధి లభించనుందని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమల్లో 75శాతం మంది స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని చట్టం చేశామని, తద్వారా ఏపీలో ఉద్యోగాల కొలువులు పెరుగుతున్నాయని సీఎం జగన్‌చెప్పారు. మెరుగైన ఉద్యోగాలుంటే పేదరికం అనేదే ఉండదని, ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. తాము పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నామని, గతంలో లేని ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌ను క్లియర్ చేశామన్నారు. లక్ష ఎం ఎస్ఎంఈలుంటే 10లక్షల ఉద్యోగాలుండేవని ≫2

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### భారీ వర్షాలకు అవకాశం
### ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ
### ఒడిశాకు వరుణ గండం

**ప్రభాతవార్త, భువనేశ్వర్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల పలు రాష్ట్రాల్లో మంగళవారం నుంచి 4 రోజుల పాటు భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ (ఐఎండి) వెల్లడించింది. బంగాళాఖాతంలో ఈనెల 19న అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రంలోని నబారంగాపూర్, నౌపద, బాలస్‌గిర్, బార్గర్హ్, ఝూర్సుగూడ జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఐఎండీ అధికారులు మంగళవారం ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**ఎల్లో అలర్ట్ జారీ:** ఈ అల్పపీడనం ప్రభావం వల్ల ఒడిశాలోని సముద్రతీర జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆగస్టు 17వతేదీన ఒడిశా కోస్తా జిల్లాలైన కియోంజర్, మయూర్ భంజ్ దేన్ కనాల్, అంగూల్, కంథామన్, బౌధ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. 17వ తేదీన పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈనెల 18, 19 వ తేదీల్లో కూడా పలుజిల్లాల్లో భారీనుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దు:** అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తరఛత్తీస్ ≫2


## తగ్గుతున్న కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో కరోనా కేసులు ఒక్కసారిగా భారీ సంఖ్యలో తగ్గాయి. గడచిన 24 గంటల్లో 8813 మందికి కరోనాసోకి 29 మంది చనిపోయారు. అటు కేసులు ఇటు మరణాల్లో కూడా తగ్గుదల నమోదయింది. రికవరీలపరంగాచూస్తే కొత్తకేసులకంటే రికవరీలే ఎక్కువ ఉన్నాయి. 15,040 మంది ఒక్కరోజులోనే రికవరీ అయ్యారు. క్రియాశీలకేసులు కూడా 6256 వరకూ తగ్గాయి. దీనితో దేశంలో క్రియాశీలకేసులు 1,11,252 మందివరకూ ఉన్నట్లు తేలింది. మంగళవారం నాటికి కరోనా కేసులు దేశంలో 4,42,77,194 మంది కాగారికవరీలు 4,36,38,844 వరకూ ఉన్నాయి. మరణాలుకూడా 5,27,098కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.54శాతం కాగా మరణాలు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది.

రోజువారి పాజిటివిటీరేటు 4.15శాతం కాగా వారం ప్రాతిపదికన చూస్తే 4.79శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. క్రియాశీలకేసులు కూడా మొత్తం కరోనా బాధితుల్లో కేవలం 0.25శాతం మాత్రమే ఉన్నట్లు ప్రకటిం చింది. కాగా మంగళవారం నాటికి దేశ వ్యాప్తంగా 208.31 కోట్ల కరోనా టీకాడోసులు వేసినట్లు తేల్చింది. ఇప్పటివరకూ కరోనా పరీక్షలు 88.06 కోట్లవరకూ ఉన్నాయి. ఇక రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1189 మందికిసోకి ఒకరుచనిపోతే కేరళలో 758 కేసులునమోదయి ఒక్కరు చనిపో యారు. దక్షిణాది రాష్ట్రాల్లో నిన్నమొన్నటివరకూ కేరళలోనే అత్యధికకేసులు,మరణాలుంటే మంగళవారం నాటికి భారీసంఖ్యలో తగ్గాయి. కర్ణాటకలో 1206 మందికి సో కితే తమిళనాడులో 703 మందికి సోకింది.

ఉత్తరప్రదేశ్‌లో 671మందికి సోకి ఇద్దరుచనిపోగా ఢిల్లీలో 1227 మందికిసోకి ఎనిమిది మంది చనిపోయారు. రాజస్థాన్‌లో 401, గుజరాత్‌లో 290,హర్యానాలో 709 కేసులు నమోదుకాగా పుదుచ్చేరిలో 517 కేసులు నమోద య్యాయి. ఇతరత్రా మిగిలిన రాష్ట్రాల్లో 100 నుంచి 500 లోపే కొత్తకేసులున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తన బులిటెన్‌లో వివరించింది.

ఇప్పటికే ఢిల్లీ, మహారాష్ట్ర,పంజాబ్‌లలో ఫేస్ మాస్క్ వినియోగించని వారికి రూ.500 వరకూ జరిమానాలు విధిస్తుండటంతో క్రమం తప్పకుండా మాస్క్ వినియో గిస్తున్నారు.



### కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 59.63 కోట్లు |
| మరణాలు | 64.57 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 8,813 |
| మరణాలు | 29 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 406 |
| మృతులు | 0 |

## సంక్షేమాన్ని 'ఉచితం'తో పోల్చొద్దు



### వైఎస్సార్సీ ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అన్నవి ఉచితాలు కావు అని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి అన్నారు. వాటిని ఉచితాలతో పోల్చి చూడడం పూర్తిగా తప్పు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉచితాల మీద ఇప్పుడు విమర్శలు వస్తున్నాయని, కానీ సంక్షేమ పథకాలను ఆ కేటగిరీలో చేర్చడం కూడని పని విస్పష్టంగా పేర్కొన్నారు. ప్రజల సొమ్మును ఉచితాలుగా పంచిపెట్టడం ద్వారా భారీ ఆర్థిక నష్టం చేకూరుతుందన్న ప్రధాని నరేంద్రమోడీ ఈ మధ్య పదే పదే చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ తన విధానాన్ని స్పష్టంగా తెలియజేసింది. ఆ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి సంక్షేమ పథకాలను ఉచితాలుగా ఎలా చూస్తారని ప్రశ్నించారు. ఉచితాలు అంటే ఓ టీవీని, లేక ఫ్రిజ్‌ను ఓ ఇంటికి తాయిలంగా ఇవ్వడంగా ఆయన పేర్కొన్నారు. దానివల్ల ఆ ఇంటికి కొన్నాళ్ళ పాటు ప్రయోజనం సమకూరినా దీర్ఘకాలంగా ఏమీ లబ్ది ఉండదని ఆయన పేర్కొన్నానరు. అదే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు వస్తోందని ఆయన చెప్పారు. దానివల్ల వారు అన్ని రకాలుగా ప్రగతిబాటన నడచి ఓ నిర్ణీత కాలానికి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారని వివరించారు. అందువల్ల సంక్షేమం అన్నది దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేదే తప్ప నష్టం చేకూర్చేది కానే కాదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తురన్న రైతు భరోసా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల ఎనరోల్‌మెంట్ పెరుగుతుందని, వారు రేపటి పౌరులుగా ఉత్తమ విద్యార్థులుగా మారుతారన్నారు. అదే విధంగా ఆరోగ్యం మీద చేసే ఖర్చు కూడా ఎప్పుడూ వృధా కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారుతోందన్న విమర్శలకు విజయసాయిరెడ్డి బదులిస్తూ 2014లో రాష్ట్రం విడిపోయిన నాటికే 1.24 లక్షల కోట్ల అప్పుగా మారిందని వివరించారు. ఉచితాల మీద న్యాయస్థానాల జోక్యం కంటే ప్రజల అవగాహనే ఎక్కు వ ముఖ్యమని విజయసాయిరెడ్డి ≫2

## చదువులు పూర్తయితే వెంటనే ఉపాధి

**విజయవాడ.ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులు చదువులు పూర్తయిన వెంటనే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉంటుందనిఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోను, జాతీయంగాను, అంతర్జాతీయం అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం విద్యార్థులకు అందించే దిశలో కార్యచరణ రూపకల్పనకు ఆయన అధికారులకు కీలకాదేశాలు అందజేసారు.అంతే కాకుండా ఆయా నైపుణ్యత రంగాల్లో ప్రావీణ్యత సాధించిన యువకులు రుణ సదుపాయం కల్పించి సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు సహకారం అందిస్తోంది. పారిశ్రామిక రంగంలో స్థానికంగా ఉన్న యువతకు 75శాతం అవకాశం కల్పించనున్నది వివిధరంగాల్లో మానవ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు.ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే దిశలో మన యువతను తీర్చిదిద్దాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు.స్థానికంగా మానవ వనరుల వినియోగాన్ని అధికంగా వినియోగించడం వలన రాష్ట్రం సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా రాణిస్తుందని సీఎం జగన్ మోహనరెడ్డి అభిప్రాయ పడుతున్నారు.అందుకు అనుగుణంగానే ఆయన అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తూ స్కిల్,కమ్యూనికేషన్ టెకి న్క్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే పనిలేకుండా ,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ

### ప్రభుత్వ కార్యాచరణ ఉంటుందన్న సిఎం జగన్
### యువతకు నైపుణ్యాభివృద్ధిలో ప్రత్యేక శిక్షణ
### 35 ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు

సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళాసాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.నూతన పారిశ్రామికవిధానాన్ని ఉపాధి అవకాశాల కల్పన, ప్రాంతాలనడుమ సమతుల్యత,



పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచు కుని రూపొందించా మన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళి కను అమలు చేయనున్నట్లు అధికారులు ≫2

## గుజరాత్‌లో 1026 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం

**ముంబయి, ఆగస్టు 16:** గుజరాత్‌నుంచి అందిన సమాచారంతో ముంబయికి చెందిన పోలీసులు భారీ ఎత్తున మెఫెడ్రోన్‌ను స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్ ఓడరేవుకు సమీపంలో సుమారు 1026 కోట్ల విలువైన మత్తుపదార్థం ఉన్నట్లు తేలింది. గుజరాత్‌లోని అంకలేశ్వర్‌లో శనివారంనుంచి దాడులు జరిపి 513 కిలోల నిషేధిత మెఫెడ్రాన్‌ను స్వాధీనంచేసుకున్నారు. ఈ మత్తుమందు విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 1026 కోట్లవరకూ ఉంటుందని అంచనా. అంకలేశ్వర్‌లోని ఒక ఉత్పత్తి యూనిట్‌లోనే వీటిని తయారీచేస్తున్నారు. గిరిరాజ్ దీక్షిత్ అనే కెమిస్ట్రీ పోస్టుగ్రాడ్యుయేట్‌సాయంతో ఈ మత్తును తయారుచేస్తున్నారు. మరో సహ నిందితుడు కూడా ఈ ఖచ్చితమైన ఫార్ములాను ఉపయోగించి మెఫెడ్రోన్‌ను ప్రయోగాలకు సిద్ధం చేసినట్లు తేలింది. ముంబయి నగరపోలీసులు ఇటీవల జరిపిన దాడుల్లో భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న మెఫెడ్రాన్ ఇదేనని డిప్యూటికమిషనర్ ఎఎన్‌సి దత్తా నల్వాడే తెలిపారు. నలసోపారావద్ద ఈనెలలోనే 700 కిలోల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 1218 కిలోల ఈ మత్తుపదార్థాన్ని స్వాధీనంచేసుకున్నారు. 2435 కోట్లవిలువైన ఈ మత్తు ఉత్పత్తిని స్వాధీనంచేసుకున్న పోలీసులు ఏడుగురిని అరెస్టుచేసారు. మార్చినెలలో 200 గ్రాముల మెపెడ్రాన్ స్వాధీనంతో ఈమొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈకేసులు ఇప్పటివరకూ షంషుల్లా ఒబేదుల్లాఖాన్, అయూబ్ ఇజర్ అహ్మద్‌షేక్, రేష్మా సంజయ్‌కుమార్ చందన్, రియాజ్ అబ్దుల్ ≫2

## ముంపు మండలాల్లో నిత్యం నరకమే

### నిర్వాసితులకు శాపంగా మారిన కాపర్‌డ్యామ్
### పోలవరం బ్యాక్ వాటర్‌పై సర్వేలు జరిగేనా?
### కేంద్ర జోక్యంలేకుంటే ఆర్అండ్ఆర్ అసాధ్యమే



శబరి కొత్తగూడెంలో వరదలు సృష్టించిన విధ్వంసం దృశ్యం(ఫైల్)

**చింతూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఎపి ప్రజల జీవనాడి పోలవరం.కాని పోలవరం నిర్మాణంతో ముంపునకు గురవుతున్న ప్రాంతాల ప్రజలకు మాత్రం పోలవరం శాపంగా మారింది.కేంద్రం జోక్యం లేకుంటె ఆర్ అండ్ ఆర్ వచ్చే పరిస్దితి కనుచూపు మేరలో కనిపించే పరిస్దితి లేదు. కాంటూరు లెవల్ పేరుతో ఇక్కడ ప్రజలను నిలువునా ముంచుతున్నారు తప్ప,పోలవరం కోసం త్యాగం చేసిన ప్రజలకు న్యాయం చేయటంతో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అవుతున్నాయి అనటంలో అతిశయోక్తి కాదు.అడవి తల్లిని నమ్ముకొని,శబరి,గోదావరి పరివాహక ప్రాంతాల్లో స్వేచ్చా వాయువులను పీల్చుకుంటు ఉన్నదాంట్లో సర్దుకొని పోతు ప్రశాంతంగా జీవిస్తున్న 3లక్షల మంది జీవితాల్లో పోలవరం చిచ్చుపెట్టింది.గోదావరి వరదలను దశాబ్దాలుగా చూసిన అనుభవం ఉన్నా ,కాపర్ డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా జరిగిన విధ్వంసం, జరుగుతున్న పరిణామాలు,నిత్యం వెంటాడుతున్న వరద ఇక్కడి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి.గతంకు భిన్నంగా గోదావరి,శబరి నదులు ఎగపోటు,భారీ వర్షాలతో చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాక,వేలేరుపాడు,దేవిపట్నం,కుక్కునూరు మండలాల్లో వందలాది గ్రామాలు జలసమాధి అయ్యాయి. నిర్వాశితులకు నిలువ నీడలేక, నిద్రలేక, కడుపునిండ తిండిలేక గత నెలరోజులుగా ≫2

## నదిలో పడిన జవాన్ల బస్సు

### ఆరుగురు మృతి
### జమ్మూకశ్మీర్‌లో ఘోరం

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్మూకశ్మీర్‌లో మంగళవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పహల్గాంలో 39 మంది టిబిపి జవాన్లు, పోలీసుల్ని తీసుకెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయింది. దీంతో అందులో ఉన్న జవాన్లు, పోలీసులకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఆరుగురు జవాన్లు చనిపోయినట్లు ప్రాథమికంగా సమాచారం అందింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్‌కి (ఐటిబిపి) చెందిన ఓ బస్సు నదిలో పడిన ఘటనలో మంగళవారం కనీసం ఆరుగురు జవాన్లు మృత్యువాతపడినట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులోనే ఉన్న 30 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది.ఘటన జరిగిన సమ యంలో బస్సులో మొత్తం 39 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 37 మంది ఐటిబిపి, ఇద్దరు జమ్మూకశ్మీర్ పోలీసులు ఉన్నారు. చందన్ వారి జిగ్ మోర్ ఫ్రిస్లాన్ వద్ద బస్సు అదుపు తప్పిపడిపోయినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన 30 మందిని పహల్గామ్‌లో ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వీరిని అనంత్ నాగ్‌లోని ప్రభుత్వ ≫2



కంపెనీ ఉత్పత్తి చేసిన టైర్‌పై సంతకం చేస్తున్న సీఎం జగన్

# రాష్ట్రం టాప్

≫ వివరించారు. ఏటీసీ టైర్ల కంపెనీ కూడా మరో 81 కోట్ల రూపాయలతో రెండో దశ పనులు చేపట్టిందన్నారు. ఎగుమతుల్ని కూడా ప్రోత్సహించేందుకు చూస్తున్నామని, ఇప్పటివరకూ ఆరు పోర్టులుంటే ఈ మూడేళ్ళలో మరో మూడింటిని ఏర్పాటుచేయిస్తున్నామన్నారు. 9 ఫిషింగ్ హార్బర్ల ద్వారా 19. 3 బిలియన్ డార్ల, ఎగుమతుల్ని సాధించగలిగామన్నారు. తీరంలో ప్రతి 50 కి.మీ దూరంలో పోర్టు గాని, హార్బర్ గానీ ఉండేలా చూస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఏపీలో విశాఖ-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు, చెన్నై-బెంగుళూరు కారిడార్లకు మనవద్దే అనుసంధానం ఉందని వివరించారు. పరిశ్రమలన్నీ ఏపీవైపే చూస్తున్నాయని, గతంలో ఎవరికీ తెలియని, ఎవరూ ముందుకురాని, ఎవర్నీ ప్రోత్సహించని విధంగా ఉండేదని, ఇప్పుడు కడప జిల్లా బద్వేలులో సెంచురీ ప్లైవుడ్ కంపెనీ ప్రారంభం కానుందని, శ్రీ సిమెంట్, ఆదిత్యా బిర్లా వంటి వారు గతంలో ముఖ్యమంత్రుల్లో కలవలేదని, ఇప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సీఎంతో కలిసి చర్చించారని గుర్తు చేశారు. వారు తమ ప్రతిపాదనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారన్నారు. విశాఖలో వచ్చే నెలల్లో ఆదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్రం పారి శ్రామికీకరణ దిశగా అడుగులు వేయాలంటే ప్రభుత్వానికి, కలెక్టర్లు, మంత్రులకు అన్ని వర్గాలూ సహకరించాలని కోరారు. గడచిన మూడేళ్ళలో రూ.1463 కోట్ల మొత్తాన్ని ఎంఎస్‌ఎంఈలకు ఇచ్చామన్నారు. ఎగుమతుల విషయంలోనూ ప్రగతిసాధిం చామని, మూడు పోర్టులు ఏపీలో కార్యకలా పాలు ప్రారంభిస్తే ఏపీ నుంచే 10శాతం ఎగుమతులు తీసుకొచ్చే విధంగా అడుగులు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని జగన్ పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలకు తాము కూడా అండగా ఉంటామన్నారు. చిన్న చిన్న సమస్య లుంటే తక్షణమే పరిష్కరించుకోవాలన్నారు. 15 నెలల్లోనే ఏటీసీ టైర్ల కంపెనీ ఉత్పత్తిని ప్రారం భించడం అభినందనీయమని జగన్ కొనియా డారు. కంపెనీ ప్రతినిధులు కూడా తాము సాధిం చిన విజయాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రెండో దశ పనులు ఆగస్టు నాటికి పూర్తి అవుతా యని కంపెనీ ప్రతినిధులు వివరించారు. కార్య క్రమంలో డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాల నాయుడు, రాజన్న దొర, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎంపీలు సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, యలమం చిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, పలువురు ఉన్న తాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నదిలో పడిన జవాన్ల బస్సు

≫ వైద్య కళాశాలకి మెరుగైన వైద్యం కోసం పంపారు. స్వల్పగాయాలతో మరో ముగ్గురు పహల్గామ్‌లోని సబ్ డిస్ట్రిక్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వర్షాకాలం కావడం, కొండల మధ్య నుంచి సాగుతున్న ప్రయాణంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 541721
2nd Prize Rs.7000/- 47527
3rd Prize Rs.3500/-
06688 08465 16533 29200 31954
47104 58054 82334 83798 87442
4th Prize Rs.200/-
0678 3199 3351 4770 5798 6392 7149
8640 8943 9392
5th Prize Rs.100/-
0000 0628 0724 1225 1741 3362 3632
4739 5133 9250
6th Prize Rs.50/-
0008 2234 3347 4662 6217 7498 9089
0288 2415 3393 4698 6299 7508 9108
0462 2448 3490 4882 6310 7554 9264
0754 2477 3525 4990 6368 7712 9304
0764 2589 3757 5088 6387 7879 9440
0860 2638 3764 5268 6406 7978 9567
1046 2905 3791 5317 6764 8121 9572
1252 2909 4091 5328 6789 8528 9793
1396 2929 4189 5449 6959 8529 9831
1497 2960 4260 5604 7113 8535 9886
1798 3053 4270 5731 7118 8584
1815 3174 4274 5987 7132 8604
1931 3228 4407 6000 7191 8620
1969 3323 4410 6156 7203 8885
2116 3346 4635 6184 7383 8978

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 625749
2nd Prize Rs.7000/- 34648
3rd Prize Rs.3500/-
07913 17807 32765 39514 46946
71878 74235 86898 94391 94414
4th Prize Rs.200/-
0085 0241 0623 1474 3283 6548 7136
8431 8639 9904
5th Prize Rs.100/-
0209 1257 1401 1805 3850 4429 6755
7385 8225 8803
6th Prize Rs.50/-
0132 1203 2079 3703 5813 7409 8819
0158 1249 2154 3785 5839 7494 8902
0327 1282 2319 3816 5910 7515 8954
0331 1318 2381 4015 6180 7632 9155
0416 1412 2505 4021 6436 7635 9257
0565 1462 2738 4494 6751 7685 9525
0689 1502 2766 4502 6945 7980 9717
0790 1806 2806 4540 7036 8069 9860
0889 1816 2961 4944 7063 8110 9910
0905 1885 3030 4946 7106 8446 9991
0916 1894 3048 5234 7127 8510
1053 1906 3100 5549 7180 8533
1109 1992 3281 5618 7207 8583
1123 2008 3419 5686 7258 8707
1131 2049 3513 5759 7359 8759

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:16/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 857572
2nd Prize Rs.7000/- 24477
3rd Prize Rs.3500/-
27760 32173 51665 63489 77191
86908 86942 87395 90279 95452
4th Prize Rs.200/-
0740 1510 1563 3087 4989 5124 5387
6960 9232 9456
5th Prize Rs.100/-
0666 1134 2678 3671 3684 5759 7872
9142 9382 9870
6th Prize Rs.50/-
0027 1153 3650 5479 6585 8088 9536
0077 1459 3832 5489 6638 8170 9539
0087 1649 3902 5499 6670 8172 9634
0088 1854 3965 5641 7043 8357 9659
0108 2131 3969 5795 7281 8421 9721
0121 2308 3991 5799 7329 8717 9773
0196 2342 4224 5864 7403 8742 9801
0276 2382 4292 6014 7404 8972 9805
0335 2571 4368 6016 7473 9217 9815
0368 2858 4705 6338 7479 9220 9822
0397 2921 4950 6371 7589 9224
0474 2943 5088 6383 7666 9395
0693 3214 5245 6393 7755 9434
0745 3556 5281 6400 7823 9465
1027 3606 5369 6547 8026 9488

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 173318
2nd Prize Rs.7000/- 41154
3rd Prize Rs.3500/-
30409 32257 39748 43244 60271
67013 70231 78493 82587 92742
4th Prize Rs.200/-
0594 1408 1665 4087 4164 4747 6123
6365 9070 9935
5th Prize Rs.100/-
0657 1734 1745 1796 2143 5507 5638
7360 7846 7934
6th Prize Rs.50/-
0301 3193 4320 5909 7031 7835 9688
0312 3262 4524 6087 7094 7945 9696
0351 3293 4806 6285 7118 8012 9767
0737 3464 4896 6298 7128 8220 9814
0740 3548 4956 6305 7190 8255 9832
0967 3605 5051 6477 7204 8265 9853
1531 3697 5202 6565 7231 8300 9862
1574 3733 5213 6649 7318 8491 9903
1828 3843 5411 6669 7493 8916 9987
2083 3922 5487 6707 7539 8942 9991
2098 3940 5561 6746 7540 8950
2177 4192 5577 6805 7543 8971
2406 4224 5586 6945 7571 9056
2893 4236 5587 6970 7655 9106
2902 4262 5630 6984 7801 9424

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 476536
2nd Prize Rs.7000/- 23976
3rd Prize Rs.3500/-
08216 16849 20280 30896 32063
33566 44224 47326 76588 85237
4th Prize Rs.200/-
1657 2081 2585 3058 4193 4526 4915
5872 6289 8286
5th Prize Rs.100/-
1255 1336 1887 2882 3206 3765 5376
6581 6603 7496
6th Prize Rs.50/-
0028 1221 2513 3778 5742 7043 8869
0034 1299 2825 3832 5799 7266 8883
0115 1342 3031 3877 5826 7304 9275
0183 1399 3065 3988 5861 7316 9320
0250 1745 3124 4175 5880 7321 9528
0360 1748 3157 4199 5884 7383 9694
0589 1838 3188 4400 5984 7444 9723
0595 2058 3260 4684 6094 7467 9734
0660 2066 3273 4760 6117 7616 9867
0664 2111 3281 5165 6229 7823 9962
0684 2139 3360 5255 6494 7975
0978 2196 3439 5410 6570 8006
1026 2411 3473 5418 6647 8269
1054 2435 3609 5441 6698 8342
1079 2496 3683 5544 7011 8473

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 568683
2nd Prize Rs.7000/- 00574
3rd Prize Rs.3500/-
05739 22067 37870 41764 58744
83742 88012 91937 92519 93364
4th Prize Rs.200/-
0057 1954 2603 2614 2751 3560 7635
7816 8218 9701
5th Prize Rs.100/-
0225 2949 3852 5203 7732 7938 8258
9023 9623 9629
6th Prize Rs.50/-
0419 1415 3200 3952 5253 7034 8342
0431 1449 3229 3985 5409 7065 8386
0520 1653 3311 4287 5488 7139 8588
0548 1728 3340 4385 5623 7156 8592
0650 1844 3349 4487 5677 7246 8711
0797 1890 3358 4520 5788 7365 9095
0843 1950 3465 4631 5892 7392 9165
0846 2235 3616 4667 5896 7430 9209
0950 2299 3630 4733 6025 7799 9487
1006 2779 3705 4820 6126 7865 9769
1036 2913 3713 4852 6419 7922
1109 2938 3751 4879 6468 7945
1130 3034 3851 4925 6584 7949
1199 3070 3861 5178 6961 7959
1379 3157 3917 5213 7003 8157

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 164786
2nd Prize Rs.7000/- 56411
3rd Prize Rs.3500/-
02838 13869 15779 20351 35017
41329 53798 57635 63709 65777
4th Prize Rs.200/-
1821 3480 5371 5519 6844 7274 8285
8865 9507 9659
5th Prize Rs.100/-
2440 2887 3824 4063 4197 4536 5101
5277 5348 9384
6th Prize Rs.50/-
0286 1762 3278 4463 6642 7899 9037
0361 1919 3325 4765 6832 8075 9153
0658 1970 3344 4862 6892 8076 9210
0824 2000 3594 4969 6899 8179 9251
0853 2122 3621 5000 6929 8191 9373
0858 2175 3636 5132 6984 8239 9478
1105 2197 3730 5356 7047 8278 9528
1131 2225 3761 5425 7323 8299 9606
1173 2403 3942 5450 7353 8483 9883
1196 2890 3946 5525 7374 8628 9993
1293 2998 4024 6324 7401 8644
1322 3083 4053 6328 7578 8708
1387 3102 4156 6347 7586 8841
1480 3132 4219 6466 7653 8907
1561 3276 4373 6549 7776 8952

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 234380
2nd Prize Rs.7000/- 04199
3rd Prize Rs.3500/-
04291 30334 40197 40762 44166
55919 67516 80691 82141 98095
4th Prize Rs.200/-
1411 1462 1737 2162 2413 5468 6195
7137 8402 8989
5th Prize Rs.100/-
0377 0447 1350 1402 1605 2806 3001
6017 6905 9221
6th Prize Rs.50/-
0032 1073 3059 4637 6309 8001 9381
0035 1487 3094 4654 6317 8025 9690
0106 1743 3234 4925 6379 8218 9707
0155 1864 3440 5034 6393 8257 9732
0349 1882 3606 5186 6483 8317 9747
0387 1962 3681 5253 6487 8329 9872
0427 2087 3736 5306 6873 8370 9895
0464 2257 3778 5311 6981 8491 9902
0497 2352 3961 5391 7037 8512 9933
0539 2514 3975 5505 7073 8549 9954
0680 2652 3996 5660 7326 8923
0789 2765 4071 5733 7550 8968
0880 2805 4336 5808 7658 9001
1006 2816 4426 5993 7845 9017
1053 2998 4454 6226 7894 9268

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 375427
2nd Prize Rs.7000/- 57309
3rd Prize Rs.3500/-
05876 07654 12973 15080 17091
28525 37501 65927 89604 91162
4th Prize Rs.200/-
1373 1470 2514 2538 5022 5728 6100
6198 6690 7876
5th Prize Rs.100/-
0269 2413 2493 2737 4370 4824 5428
5578 8265 8484
6th Prize Rs.50/-
0220 1906 3831 4499 6169 7621 9069
0307 2189 3838 4510 6252 7655 9132
0376 2350 3842 4684 6342 7813 9204
0653 2357 3843 4733 6510 7828 9384
0799 2412 3856 4811 6547 7938 9698
1161 2492 3872 4905 6554 7953 9754
1201 2585 3897 4997 6604 7973 9802
1239 2637 4042 5161 6637 8028 9854
1365 3093 4140 5219 6651 8108 9898
1411 3128 4187 5240 6809 8205 9963
1414 3213 4247 5243 6829 8224
1485 3245 4256 5442 6955 8318
1572 3425 4302 5508 7115 8483
1611 3698 4304 5698 7200 8668
1896 3793 4382 5960 7554 8857

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 563161
2nd Prize Rs.7000/- 42920
3rd Prize Rs.3500/-
06218 06586 25414 30887 45576
49984 64018 86656 89376 91743
4th Prize Rs.200/-
1502 1567 2621 3354 4201 4716 6084
6597 9310 9350
5th Prize Rs.100/-
2725 3332 3643 3863 4130 5078 5319
8886 8888 9274
6th Prize Rs.50/-
0014 1111 2738 3805 5188 6844 9136
0039 1262 2781 3909 5390 7601 9206
0159 1267 2845 3974 5635 7608 9333
0223 1351 2983 3980 5732 7688 9511
0337 1568 3115 4111 5773 8012 9567
0426 1620 3169 4151 5798 8050 9665
0489 1876 3197 4260 5799 8137 9672
0529 1883 3226 4261 5897 8173 9790
0546 2144 3232 4335 6092 8212 9820
0576 2252 3244 4474 6239 8393 9993
0710 2349 3299 4764 6271 8598
0718 2455 3324 4779 6402 8845
0859 2574 3666 4804 6475 8850
0873 2660 3737 4940 6595 8941
0924 2670 3753 5051 6658 9092

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 672624
2nd Prize Rs.7000/- 15114
3rd Prize Rs.3500/-
15516 26358 37221 37906 48626
59830 61426 72834 83325 94532
4th Prize Rs.200/-
0500 1655 3521 4516 5750 6835 7131
7531 7977 8214
5th Prize Rs.100/-
0132 0349 2378 3417 4342 6392 7505
8742 9000 9929
6th Prize Rs.50/-
0044 1575 2604 3770 5257 6715 8640
0158 1666 2693 4002 5385 6938 9099
0197 1669 2779 4231 5398 7023 9147
0221 1686 2882 4265 5431 7162 9221
0225 1702 2909 4270 5455 7196 9442
0318 1829 3077 4363 5550 7637 9473
0498 1902 3148 4593 5780 7767 9506
0560 2024 3201 4608 5874 7773 9713
0984 2081 3358 4629 5891 7870 9796
1030 2203 3361 4748 5972 7872 9954
1218 2206 3397 4824 6249 8388
1222 2243 3467 4866 6279 8391
1323 2274 3687 5020 6403 8421
1390 2464 3726 5097 6421 8432
1443 2579 3769 5113 6661 8587

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 719146
2nd Prize Rs.7000/- 82726
3rd Prize Rs.3500/-
14699 14955 25615 36112 47678
58334 69236 71442 82319 93640
4th Prize Rs.200/-
0041 0401 3703 3825 4063 4935 4949
6319 7429 8597
5th Prize Rs.100/-
0141 2031 4155 4498 5257 5802 6114
7448 7561 8358
6th Prize Rs.50/-
0287 1986 3339 4339 5109 6821 8724
0360 2275 3378 4350 5331 7001 8772
0505 2327 3513 4358 5376 7018 8793
0585 2330 3590 4424 5836 7192 8843
0677 2333 3733 4445 5932 7217 8867
0895 2583 3775 4461 6056 7322 9180
0929 2671 3848 4514 6072 7572 9313
0967 2790 3863 4588 6194 7658 9564
0991 2818 3902 4689 6283 7894 9713
1112 2880 3981 4706 6386 7922 9742
1144 2923 4172 4734 6435 7934
1152 2974 4205 4740 6612 7982
1522 3085 4225 5022 6638 8223
1612 3127 4254 5071 6655 8400
1695 3238 4284 5107 6740 8591

# వెంటనే ఉపాధి

≫ సీఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం., వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.

పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి. కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు. కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు, ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.

# సంక్షేమాన్ని 'ఉచితం'తో పోల్చొద్దు

≫అన్నారు. ప్రజలే ఏ ప్రభుత్వాన్ని అయినా కొనసాగించడానికి, దించడానికి నిర్ణయించే అసలైన న్యాయ నిర్ణేతలు అని ఆయన వివరించారు. చట్టాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా? లేవా? అన్నది మాత్రం కోర్టులు చూడాల్సి వుంటోందని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇదిలా వుండగా రాష్ట్రాలు అప్పులు మితిమీరి చేస్తున్నాయన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. రాష్ట్రాలు కొన్ని నిబంధనలకు లోబడి మాత్రమే అప్పులు తేగలవని చెప్పారు. ఫిజికల్ రెస్పాన్స్‌బిలిటీ అంటే బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్‌ను అనుసరించి మాత్రమే రాష్ట్రాలు అప్పులు చేయగలవని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఒక దేశంగాఉన్న శ్రీలంకతో రాష్ట్రాలను పోల్చడం చాలా తప్పుడు విధానమని విజయసాయిరెడ్డి వివరించారు. ఇక కేంద్రం కూడా అప్పులు చేస్తోందని ఆయన చెబుతూ, స్థూల జాతీయ ఆదాయంలో ఏకంగా అరవై శాతం పైగా అప్పులు చేసిన కేంద్రం విషయం కూడా ఇక్కడ చర్చించాల్సిన అంశమేనన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

≫ ఘడ్ ప్రాంతంలోనూ గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. ఒడిశా తీరాన్ని ఆనుకుని ఉన్న బంగాళాఖాతంలో రాగల 24 గంటల్లో సాగరం అల్లకల్లోలంగా ఉంటుందని అధికారులు వివరించారు. అల్పపీడనం ప్రభావం వల్ల పశ్చిమబెంగాల్, ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో 18వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అధికారులు వివరించారు. అప్పపీడన ప్రభావం వల్ల సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్న నదులు:** భారీవర్షాలు కురస్తుండటంతో జునాఘడ్ బ్లాకులోని హాతి నది వరద నీటితో పొంగి ప్రవహిస్తోంది. భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ఒడిశా చీఫ్ సెక్రటరీ సురేష్ మహాపాత్ర మంగళవారం అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. హారాకుండ్ డ్యామ్ స్లూయిస్ గేట్లు మూసివేయాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు. మహానది కూడా వరద నీటితో పొంగి ప్రవహిస్తోంది. మహానది వరద నీటితో మా భట్టరికా దేవాలయం మునిగిపోవడంతో అధికారులు 144 సెక్షన్ విధించారు. మహానది ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. ఒడిశా రాష్ట్రంలో 43 ప్రాంతాల్లో 200 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదవడంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## మాదక ద్రవ్యాలు స్వాధీనం

≫ సత్తార్ మీనన్, ప్రేమ్‌ప్రకాష్ పరస్‌నాథ్‌సింగ్; కిరణ్‌పవార్‌లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సింథటిక్ సైకోట్రోఫిక్ ఉత్పత్తిగా మత్తును ఉత్తేజపరిచేశక్తిగా మెఫెడ్రోన్‌ను గుర్తించడంతో ఎన్‌డిపిసి చట్టంపరిధిలో ఈ ఉత్పత్తిపై నిషేధం విధించారు.

# తెలంగాణలో కొత్తగా 406 పాజిటీవ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు16:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరు గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 406కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,29,873పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 27,348మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,70,43,665 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,22,667మంది కోలుకోగా (99.13శాతం) మంగళవారం 494మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 3095కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 177 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో1, భద్రాద్రి కొత్తగూడెంలో3, జగిత్యాలలో5, జనగామ్‌లో5, జయశంకర్ భూపాలపల్లిలో2, జోగులాంబ గద్వాలలో2, కామారెడ్డిలో6, కరీంనగర్‌లో11, ఖమ్మంలో10, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో2, మహబూబ్‌నగర్‌లో14, మహబూబాబాద్‌లో2, మంచిర్యాలలో6, మెదక్‌లో9, మేడ్చల్ మల్కాజిగిరిలో32, ములుగులో0, నాగర్‌కర్నూలులో 3, నల్లగొండలో18, నారాయణ్‌పేటలో0, నిర్మల్‌లో0, నిజామాబాద్‌లో8, పెద్దపల్లిలో13, రాజన్నసిరిసిల్లలో7, రంగారెడ్డిలో27, సంగారెడ్డిలో5, సిద్దిపేటలో6, సూర్యపేటలో5, వికారాబాద్‌లో2, వనపర్తిలో1, వరంగల్ రూరల్‌లో3, హన్మకొండలో 5, యాదాద్రి భువనగిరిలో16 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ



చింతూరు మండల కేంద్రం నీటమునిగిన దృశ్యం(ఫైల్)

# ముంపు మండలాల్లో నిత్యం నరకమే

≫ అవస్థలు పడుతుంటె మళ్ళి గోదావరికి వరదరావటంతో ముంపు మండలాల ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం నీడనిచ్చిన ఇంటిని, సాకిన గ్రామానికి ,సర్వాన్ని వదిలి వెళ్ళటానికి సిద్ధమైన నిర్వాశితులకు మానవతా దృక్పదంతో న్యాయం చేయాల్సింది పోయి తప్పుడు సర్వేలతో నిండా ముంచి నిలువ నీడలేకుండా చేసి ఇక్కడ నుంచి ఎవరికి వారే తరలిపోయేలా(పొమ్మనలేక పొగపెట్టం అన్నట్టు ) చేయాలి అన్నదే లక్ష్యంగా జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. కాంటూరు పాయింట్ పేరుతో చేసిన సర్వేలు తప్పుల తడక. ప్రజల వత్తిడి మేరకు చేపట్టిన లీడార్ సర్వే కొంతవరకు న్యాయం చేసింది అనే చెప్పాలి. కాని బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురవుతున్న గ్రామాలపై కూడా ప్రత్యేక సర్వే చేపట్టి తక్షణం పోలవరం నిర్మాణం కారణంగా ముంపునకు గురవుతున్న అన్ని గ్రామాల ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ ఇచ్చి సాగనపటం ప్రభుత్వాల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. కాని ఆ దిశగా అడుగులు మాత్రం పడటం లేదు. కేవలం 41.15కాంటూరు వరకు ఉన్నా గ్రామాలకు మాత్రమే ఆర్ అండ్ ఆర్ ఇస్తామని, మిగిలిన గ్రామాలకు కేంద్రం ఇస్తె మాత్రమే ఇవ్వగలం తప్ప ,రూ॥20వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించే స్థితిలో లేదని గత నెల 27న చింతూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. భద్రాచలం వద్ద గోదావరికి 72అడుగుల వరద వస్తె ఎటపాక నుంచి కూనవరం, వి. ఆర్. పురం, చింతూరు, దేవిపట్నం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని వందల గ్రామాలు నీటమునిగాయి. ఇక్కడి ప్రజలకు న్యాయం జరగాలి అంటె కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం అనేది ఇక్కడి ప్రజలకు అర్థం అయ్యింది. ఇక అసలు వాస్తవాల్లోకి వస్తె గత 15 సంవత్సరాలుగా రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో పోలవరం ప్రచార ఆయుధంగా మారుతుందె తప్ప ,అటు నిర్మాణం వల్ల లబ్దిపొందెవారికి గాని, నిర్మాణం వల్ల నష్టపోయేవారికి గాని న్యాయం జరిగిన దాఖలాలు కనిపించటం లేదు. ఎన్నికల ముందు నిర్వాశితులకు అండగా ఉంటామని హామి ఇస్తున్న పాలకులు అధికారంలోకి రాగానే నిర్వాశితుల గోడు పట్టించుకున్న నాథుడు లేదు. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు నిర్వాశిత ప్రజలకు పరిహారం, పునరావాసం కల్పించాల్సిన ప్రభుత్వాలు 15సం॥లుగా పూర్తి స్థాయిలో సర్వేలే చేపట్టలేకపోయారు అంటె పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 1986లో గోదావరి నదికి వచ్చిన వరదల్లో భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 75.6అడుగులు అప్పుడు జరిగిన నష్టం కంటె ఈఏడాది జూలైలో వచ్చిన వరదలకు భద్రాచలం వద్ద 72 అడుగులు మాత్రమే. విధ్వంసం మాత్రం 1986 కంటె వేల రేట్లు ఎక్కువగా జరిగింది. దానికి కారణం పోలవరం కాపర్‌డ్యాం బ్యాక్ వాటర్. గత నెల 10 నుంచి నేటి వరకు(జూలై10 నుంచి అగష్టు17 వరకు) ముంపు మండలాల్లో ఎక్కడా పూర్తి స్థాయిలో వరద తగ్గలేదు. దాంతో వేల కుటుంబాలు నిలువ నీడలేక తల్లడిల్లుతున్నాయి. పోలవరం కాపర్‌డ్యాం వల్ల చింతూరు, ఎటపాక, కూనవరం, వి. ఆర్. పురం, వేలేరుపాడు, కుక్కునూరు, దేవిపట్నం మండలాల్లో వందల గ్రామాలు నీటమునిగాయి. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గుర్యయ్యే 373 గ్రామాలను పునరావాస కాలనీలకు తరలించాల్సి ఉండగా 2022జూలై నాటికి తరలించిన గ్రామాల సంఖ్య కేవలం 27 మాత్రమే. 15సం॥లుగా కేవలం 27 గ్రామాలను తరలిస్తె మిగిలిన గ్రామాల పరిస్థితి ఎంటి. ఇంకా ముంపు గ్రామాల సంఖ్య పెరిగే ఛాన్స్ ఉంది. పునరావాస కాలనీల కోసం నిర్మించిన కాలనీలు సైతం నీటమునిగాయి అంటె వీళ్ళ ముంపు లెక్కలు తప్పుడు తడక అని చెప్పాల్సిందే. పునరావాసం కోసం ఎటపాక మండలం రాయనపేటలో నిర్మించిన పునరావా కాలని మునిగిపోయింది. అలాగే కుక్కునూరు మండలంలోని కివ్వాక, దామరచర్ల, వుప్పేరు గ్రామాల్లో ఉన్న నిర్వాశిత గ్రామాలు మునిగిపోయాయి అంటె తప్పెవరిది. పునరావాల కాలనీలే మునిగిపోతుంటె ముంపు గ్రామాల సర్వేలు కంటితుడుపులాంటివి అని స్పష్టం అవుతుంది. పోలవరం వద్ద 45.72మీటర్ల స్థాయిలో నీళ్ళునెలబెడితె మునగాల్సిన గ్రామాలు నీరు నిలపకుండానే మునిగిపోయాయి. మొన్నటి వరదలకు పోలవరం స్పీల్‌వే వద్ద 36.545మీటర్లు, ఎగువ కాపర్‌డ్యాం వద్ద 36.890మీటర్ల మేర గర్షి స్థాయిలో నీటిమట్టం రికార్డు అయ్యింది. రెండో దశలో ఉన్న ముంపు గ్రామాలు సైతం పూర్తిగా నీటమునిగిపోయి భాధితులు కట్టుబట్టలతో మిగిలిపోయారు. కూనవరం మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాలు మునిగిపోయాయి. కూనవరం మండలంలో ఒక్కగ్రామం తప్ప మిగిలిన గ్రామాలు అన్ని 45.72 కాంటూరులో ఉన్నవే మరి దీన్ని ఎమనాలి. ఇలా కుక్కునూరు మండలంలో 84 గ్రామాలకు గాను 76 గ్రామాలు మునిగిపోయాయి. మొదటి కాంటూరులో ఉన్నది 8గ్రామాలు మాత్రమే. వేలేరుపాడు మండలంలో సైతం 14 రెవెన్యూ గ్రామాలు మునిగిపోయాయి. 41.15 కాంటూరులో ఆరుగ్రామాలే ఉన్నాయి. మిరి మిగిలిన గ్రామాల పరిస్థితి ఆగమ్యగోచరమేనా. చింతూరు మండల కేంద్రంతో పాటు సుమారు 34 గ్రామాలు నీటమునిగిపోయాయి. చింతూరు కూడా 45.72కాంటూరులోనే ఉందట. మరి పరిస్థితి ఇది. కాంటూరు లెవల్స్‌పై ఇంకా ఇక్కడ ప్రజలకు అవగాహన రాలేదు. పోలవరం ప్రాజెక్టు వద్ద 41.15మీటర్ల ఎత్తున నీరు నిలబడితె నీట మునిగే గ్రామాలు 41.15కాంటూరులో ఉన్నట్టు, అదే 45.72మీటర్ల ఎత్తుకు నీరు నిలబెడితె మునిగే గ్రామాలు 45.72 కాంటూరులో ఉన్నట్టు. ప్రాజెక్టు బెసెమెంట్ లెవల్ సుమారు 25మీటర్లు. ఆ స్థాయికి 365 రోజులు నీళ్ళు నిలబడే ఉంటాయి. అక్కడ నుండి గేట్లు అమర్చి ఉంటాయి. పరిస్థితిని బట్టి నీటి అవసరాలను బట్టి గేట్లు ఆపరేట్ చేస్తారు. ఇది అసలు విషయం. ఈ లెక్కన జూలై వరదలకు మునిగిన గ్రామాలు ఏఏ కాంటూరుల్లో ఉన్నాయో అధికారులే తేల్చాలి. అందుకోసం పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై సర్వే నిర్వహించాలి. తద్వారా అన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలి. పోలవరంలో ప్రధాన ఆనకట్టె పూర్తి కాలేదు. విధ్వంసం ఇలా ఉంటె ముంపు గ్రామాల పరిస్థితి ఎంటి అనేది ఇక్కడ ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది. ఈ ఎడాది వరదల కారణంగా ముంపు మండలాల్లో 5శాతం కూడా వ్యవసాయం జరిగే పరిస్థితి లేదు. దాంతో రోజువారి కూలీ కూడా దొరకని పరిస్థితి. ఇలాంటి పరిస్థితి ఇక్కడి ప్రజలకు మొదటిసారి ఎదురైంది. దాంతో ముంపు మండలాల్లోని ప్రజల్లో అందరిని ఆందోళనకు గురిచేస్తున్న అంశం. పోలవరం. జూలై వరదలకు కాకావికలమైన వరద భాధితులు అలససొలసి ,వరదనీటిలో అనేక చోట్ల ఆందోళనకు దిగారు. అయిన పట్టించుకున్న దాఖలాలు బహు అరుదు. ఇప్పటికైనా పాలకుల్లో మార్పు వచ్చి మానవతా దృక్పదంతో ముంపు ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ ఇచ్చి త్యాగధనులుగా భావించి ఆదుకోవాలి తప్ప మీరు మునిగి పోండి మాకు అవసరం లేదు అన్నట్టు వ్యవహరిస్తె మాత్రం లక్షల మంది నిర్వాశితుల ఉసురు పోసుకుంటారు. మరోసారి ఈ ప్రాంత ప్రజలు పోలవరంకు వ్యతిరేకంగా పోరాడకుండా వీరికి జరిగిన నష్టాన్ని పూడ్చటానికి ముంపు గ్రామాలన్నింటికి ఆర్ అండ్ ఆర్ ఇచ్చి న్యాయం చేయాలని కోరుకుంటూ ఈ కథనం.

## వారం - వర్జ్యం

17-8-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె మఖ
షష్ఠి రా.11-31; అశ్విని రా.1-53
వర్జ్యం రా.9-47 ల 11-25
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలు. విద్యార్థులకు సానుకూలంగా ఉంటుంది.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** విదేశీ ప్రయాణ ఆలోచనలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. స్త్రీలకు బాగుంటుంది. చర్చలు వాయిదా.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శత్రువులు మిత్రులుగా మారతారు.

**వృశ్చికం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** ప్రతికూలతలు ఉంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ యోగం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** భూ వివాదాలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నిముషం ఆలస్యమైతే ఆబ్సెంట్!

- ఆ రోజుకు సెలవు పెట్టుకోవాల్సిందే
- సిమ్స్-ఏపి యాప్‌ను ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి
- ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది హాజరుకు కొత్త విధానం
- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు



మొబైల్ యాప్‌లో హాజరు వేయడానికి కుస్తీ పడుతున్న అనంతపురం కెకె కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల టీచర్లు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** నిముషం ఆలస్యం అయితే అనుమతించేది లేదు. ఈ నిబంధన వివిధ పోటీ పరీక్షల సమయంలో వింటాం. నీట్, జేఈఈ,ఎంసెట్ లాంటి పోటీ పరీక్షల్లో తరచూ చూస్తాం. ఇప్పుడిదే ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులకూ వర్తింపనుంది. ఒక్క నిమిషం ఆలస్యమైనా ఆటోమేటిక్‌గా ఆబ్సెంట్ వేసే కొత్త విధానాన్ని పాఠశాల విద్యాశాఖ తీసుకొచ్చింది. ఈ విధానం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 4 వేలకు పైగా పాఠశాలలున్నాయి. ఇందులో దాదాపు 19 వేల మంది ఉపాధ్యాయులున్నారు. ఇందులో వందలాది మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి బయోమెట్రిక్, ఐరిస్ హాజరు విధానం ఉండేది. కరోనా నుంచి ఇది ఆగిపోయింది. ఇప్పుడు దాని స్థానంలో పాఠశాల విద్యాశాఖ ఫేషియల్ రికగ్నిషన్ (ముఖహాజరు) విధానాన్ని తీసుకొచ్చింది. ఇందుకోసం సిమ్స్-ఏపీ అనే మొబైల్ యాప్‌ను రూపొందించింది. ప్రతి ఉపాధ్యాయుడు, పాఠశాలల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది తమ సొంత ఫోన్లలో దీనిని డౌన్‌లోడ్ చేసుకుని లాగిన్ అవ్వాలి. అంతకంటే ముందు ప్రధానోపాధ్యాయుడు తన లాగిన్‌లో ఆ పాఠశాలలోని బోధన, బోధనేతర సిబ్బంది వివరాలు నమోదు చేయాలి. ప్రతి ఉపాధ్యాయుడు, ఉద్యోగికి ఎన్ని సెలవులు ఉన్నాయో కూడా అందులో పేర్కొనాలి. ఆ తరం కూడా ఉపాధ్యాయులు, ఉద్యోగులను పాఠశాలలోనే మూడు యాంగిల్స్ ఫొటోలు తీసి, యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత వారు ప్రతి రోజూ పాఠశాలకు వచ్చిన వెంటనే యాప్‌లో లాగిన్ అయి ఫోటో తీసుకుని అప్‌లోడ్ చేస్తే హాజరు పడుతుంది. అయితే ఇది ఖచ్చితంగా ఉదయం 9 గంటల లోపే చేయాలి. ఆ తర్వాత నిమిషం దాటినా హాజరు యాప్ అంగీకరించదు. హాజరుకు బదులుగా లీవ్ పెట్టుకోవాలని సూచిస్తుంది. వెంటనే హెడ్ మాస్టర్ లాగిన్ నుంచి సెలవు పెట్టుకోవాలి. ఒకవేళ ఎక్కడ ఉన్న ఉదయం 9 గంటల లోపు ఫోటో తీసుకుందామనుకున్నా కుదరదు. ఎందుకంటే ప్రతి పాఠశాల జీపీఎస్ ఆధారంగా రేడియేషన్‌ను గుర్తిస్తారు. అందువల్ల ఖచ్చితంగా ఆ ఆవరణలోకి వస్తేనే హాజరు తీసుకుంటుంది. దీంతో ఇకపై ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఉదయం 9గంటల లోపు ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండి తీరాలి. గత ప్రభుత్వంలో బయోమెట్రిక్, ఐరిస్ విధానాన్ని తెచ్చినప్పుడు టీచర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అప్పటి విధానంలో బయోమెట్రిక్ తప్పు నిసర్గ సమయంలో ప్రత్యేక నిబంధనలు పెట్టలేదు. కొంత ఇటూ అటూ అయినా బయోమెట్రిక్ విధానం హాజరును తీసుకునేది. ?ఇప్పుడు ఒక్క నిమిషం ఆలస్యమైనా లాభం లేదు. ఐదు, పది నిమిషాలు ఆలస్యం అయినా పర్వేదని భావించడానికి వీల్లేదు.

**ఇంటర్నెట్- సాంకేతిక సమస్యలతో ఇబ్బందే**

గతంలో ఇచ్చిన బయోమెట్రిక్ యంత్రాలు సరిగా పనిచేయనందునే సిమ్స్-ఏపీ యాప్‌ను రూపొందించినట్లు విద్యాశాఖ చెబుతోంది అయితే ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేని ఉపాధ్యాయులున్నారు. ఒకవేళ ఉన్నా వాటిలో యాప్‌లను ఎలా వినియోగించాలో తెలియనివారు కూడా చాలా మందే వున్నారు. అసలు స్మార్ట్ ఫోనే లేని వారు ఇప్పుడేం చేయాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. అన్నిటికీ మించి చాలా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్య చాలా వుంది. ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇది తీవ్రంగా వుంది. అలాంటప్పుడు నిర్దేశిత సమయంలోగా ఖచ్చితంగా హాజరు నమోదు వేయడం ఎలా సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు నిలదీస్తున్నారు. అలాగే కనీసం ఐదు, పది నిముషాలైనా గ్రేస్ పీరియడ్ లేకుండా నిమిషం నిబంధన పెడితే ఎలాగని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, బస్సుల ఆలస్యం, ఏదో ఒక సమస్యతో అప్పుడప్పుడూ కొంత జాప్యమవుతూ ఉంటుందని అంటున్నారు. ఇప్పటి వరకూ వేర్వేరు హాజరు విధానాలుండగా పాఠశాల విద్యాశాఖ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరికీ ఒకే యాప్ సిమ్స్-ఏపీని తీసుకొచ్చింది. విద్యార్థులకు కూడా అదే యాప్‌లో హాజరు వేయాలని స్పష్టం చేసింది. ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యార్థుల పేర్లను యాప్‌లో నమోదు చేసుకుంటున్నారు. హై స్కూల్ టీచర్లకు హాజరును హెడ్మాస్టర్లు ప్రవేశపెడితే ప్రాథమిక పాఠశాలల్లో ఆ బాధ్యతలను పెద్ద పాఠశాలలు (స్కూల్ కాంప్లెక్స్‌)లకు అప్పగించారు. ఎవరి పాఠశాల ఆవరణలో వారికి హాజరును ముందుగా రికార్డు చేయాలి. అయితే ఇటీవల విలీనమైన పోట్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇతర స్కూళ్లకు వెళ్లారు. కానీ రికార్డుల్లో ఇంకా పాత పాఠశాలలనే చూపిస్తున్నారు. ఇప్పుడు వారు ఎక్కడ హాజరు నమోదు చేయాలనే దానిపై స్పష్టత లేకుండా పోయింది. మరో వైపు విద్యార్థుల హాజరుకు ఇప్పటి వరకూ 10:30 గంటల వరకు సమయం ఉండగా... అప్పుడు దానిని 10 గంటలకే కుదించారు. ప్రస్తుత సమయమే చాలట్లేదని టీచర్లు గగ్గోలు పెడుతుంటే దానిని ఇంకా కుదించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నిబంధనను ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు.



## కొనసాగుతున్న వరుస సెలవుల రద్దీ

**తిరుమల,ఆగస్టు16 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు మూడురోజులు రావడంతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారిపోయింది. ఏకంగా శుక్రవారం నుంచి మంగళవారం ఉదయం వరకు తిరుమల భక్తులతో కిటకిటలాడింది. సోమవారం సాయంత్రానికి సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతుండగా మంగళవారం ఉదయం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం 7గంటలకు వైకుంఠంలోని 30 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. వేసవిసెలవుల అనంతరం వరుససెలవులతో తిరుమల పోటెత్తింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రివరకు 62,949మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీచేస్తాం

### గోమాత గోడు వినిపిస్తాం: తిరుమలలో యుగతులసీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివకుమార్



**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులు ఆరాధ్యదైవంగా భావించి పూజించే గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని యుగతులసీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ టిటిడి బోర్డుసభ్యుడు కె.శివకుమార్ అన్నారు. గత రెండేళ్ళుగా ఈడిమాండ్ హిందువుల నుంచి ,గోసంరక్షకుల నుంచి పెద్దఎత్తున ఉన్న ప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కలియుగప్రత్యక్ష దైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో యుగతులసీ ఫౌండేషన్ తరపున, హిందువుల విశ్వాసంపై పోటీ చేస్తున్నట్లు శివకుమార్ ప్రకటించారు. గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలని మునుగోడు వేదికగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గోవు పట్ల కేంద్రంలో ఉన్న నిబద్ధత చూపాల్సిన అవసరం ఉందన్నారు. గోరక్షణ ద్వారా గోరాష్ట్రం, గోదేశం స్థాపనకు కృషి చేస్తామన్నారు. తిరుపతిలో జరిగిన గోమహా సమ్మేళనాలు, టిటిడి పాలకమండలి కూడా గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలని తీర్మానించాయన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణ మన్నారు. దేశవ్యాప్తంగా గోహత్యలు పెరిగిపోతున్నాయని, గో సంతతి అంతరించిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవును రక్షించినపుడే దేశం, ప్రపంచం సౌఖ్యంగా ఉంటుందని శివకుమార్ పేర్కొన్నారు. మునుగోడు ఎన్నికల్లో గోమాత సంరక్షణ ధ్యేయంగా పోటీచేస్తున్నామని, అక్కడ గెలుపు దేశానికి మలుపుఅని అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గోరాజ్యం స్థాపనకు గోవిందుని పిలుపుగా ఆయన అభివర్ణించారు. హిందువులు, ప్రజలు కూడా దీన్ని గమనించి మద్దతు తెలపాలని కోరారు. ఇప్పటికే కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో దేవదేవునికి గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతో నైవేద్యం తయారుచేసి నివేదిస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన శివకుమార్ విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ఆయనకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఏడుకొండల వెంకన్న దయతో గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించేవరకు తమ దీక్ష ఆగదని అన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్ రూ.1.05,00,000 విరాళ మొత్తాన్ని చెక్కురూపంలో సీఎం జగన్‌కు అందజేస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్ విరాళం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్(జెమ్ గ్రానైట్స్(గ్రూప్ఆఫ్ కంపెనీ) రూ. 1.05,00,000విరాళాన్ని సీఎం జగన్‌కు చెక్కు రూపంలో అందించింది.సీఎం క్యాంపు కార్యాలయం జెమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ వీరమణి ఈ విరాళాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అందజేసారు.కోవిడ్-19 నివారణకు సీఎం వైఎస్ జగన్ తీసుకున్న సమర్ధవంతమైన చర్యలు తమను ఎంతగానో ప్రభావితం చేసాయనిఈ సందర్భంగా వీరమణి తెలిపారు.ఈ(జెమ్ గ్రానైట్స్)డైరెక్టర్ ఆర్, గుణశేఖరన్,మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుడు,ఆదివాసీ గాంధీ చదలకు సన్మానం చేస్తున్న దృశ్యం

## స్వాతంత్ర్య సమరయోధుడు,ఆదివాసీ గాంధీ చదలకు సన్మానం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్త ప్రతినిధి:**తెలుగు రాష్ట్రాల్లో మైదాన ప్రాంత ఆదివాసీగా గాంధీగా గుర్తింపు పొందిన చదల జానకి రామయ్యకు ఆజాదికా అమృతోత్సవ సందర్భంగా ఘన సన్మానం జరిగింది,14 ఏళ్ళ వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోను,అనంతర కాలంలో తెలంగాణా సాయుధ పోరాటంలోను చదల జానకి రామయ్య కీలకంగా పాల్గొన్నారు.దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరువాత మైదాన ప్రాంత ఆదివాసీల హక్కుల కోసం ఆయన ఉద్యమించారు.ఆదివాసి జాతీయ సేవా సంఘం అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన దగ్గర నుంచి ఆ పార్టీలోనే ఆయన కొనసాగారు.పలు పదవులు నిర్వహించారు.వయోభారం మీద పడటంతో దశాబ్దకాలంనుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.గిరిజనోడు పత్రికను నిర్వహించిన చదల,స్వాతంత్ర్య ఉద్యమం.మైదాన ప్రాంత ఆదివాసిల పోరాటానికి సంబంధించి పలు వ్యాసాలు రాసారు.పుస్తకాలు ప్రచురించారు.75వ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా చదల జానకి రామయ్యను నందిగామ లోని ఆయన స్వగృహంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య,గ్రామ మాజీ సర్పంచి శాఖమూరు స్వర్ణలతా వంశీధర్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యేచూరి రాము ఘరంగా సత్కరించారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంభు శ్రీవరసిద్ది వినాయక స్వామి(కాణిపాకం) బ్రహ్మోత్సవాలకు పూతలపట్టు ఎంఎల్‌ఏ ఎంఎస్‌బాబు, కాణిపాకం దేవస్దానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఏ.మోహనరెడ్డి,ఆలయ ఈవో ఎంవీ సురేష్‌బాబు ఆహ్వానం పత్రం అందజేసారు.ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 20 వరకు జరుగనున్న బ్రహోత్సవాలు,దీంతో పాటు ఈ నెల 21 జరగనున్న చతుర్వేదహవన సహిత మహా కుంభాబిషేకం ఆహ్వానించారు.అనంతరం స్వామి వారి ప్రసాదాలు, వస్త్రం అందజేసి ఎద ఆశీర్వచనం ఆలయ వేదపండితులు అందజేసారు. ఆలయ ఏఈవో కె.విద్యాసాగర్‌రెడ్డి,ఎం,చంద్రశేఖరరెడ్డి,వి. మార్కండేయశర్మ,ఎం.శ్రీనివాసశర్మ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మాతృభూమిని మరువలేను!

### ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా: కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్



రఘువీరారెడ్డితోపాటు కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్

**మడకశిర టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురంగ్రామం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, మాతృభూమిని మరువలేనని మా చిన్నాన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందిస్తూ.. అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానని కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా సేవా తత్పరతతో మాజీ మంత్రి మా బాబాయ్ రఘువీరారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు తనవంతుగా చేయూతనందిస్తానని ప్రముఖ సిని కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ పేర్కొన్నారు. తన స్వగ్రామమైన నీలకంఠాపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేశారు. ఈసందర్భంగా రఘువీరారెడ్డి నిర్మించిన దేవాలయ నిర్మాణాన్ని చూపి ఆశ్చర్యం వేసిందని ప్రజలతో మమేకం చేసుకుని ఆలయాన్ని నిర్మించిన తీరు ఎంతగానో నాకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ఆలయ నిర్మాణం గొప్ప ప్రాశస్తిని చాటే విధంగా నిర్మించడం అనిర్వచనీయమన్నారు. మా తండ్రి సుభాష్ జయంతిని పురస్కరించుకుని నీలకంఠాపురంరావడం ఈ గ్రామంలో ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి తీసుకోవడం మా చిన్నాన్న చొరవ ఆసుపత్రి ఏర్పాటుకు మా చిన్నాన్నకు తాను సైతం చేయూతను అందిస్తానని ఈ సందర్భంగాకంటి ఆసుపత్రిడాక్టర్లతో ఆసుపత్రి నిర్వహణ తీరును తదితర వివరాలను అడిగి తెలుసుకుని స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం సినిమా విశేషాల గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభాస్‌తో సినిమా ప్రారంభిస్తానని తెలిపారు. కెజిఎఫ్ లాగా దుమ్ముధూళితో మమేకమైన సినిమాలను ప్రస్తుతం నిర్మిస్తున్నారా అని విలేకరులు అడగగా అన్ని అలాగే చేయలేమని వీక్షిస్తే తెలుస్తుందని చమత్కారంగా సమాధానం ఇచ్చారు. ప్రశాంత్ నీల్ అంటే ప్రశాంత్ నీలకంఠాపురం అని తన చావు అనంతరం కూడా ఇక్కడే తన సమాధి ఉంటుందని పేర్కొనడం విశేషం. అనంతరం తన తండ్రి సమాధి వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రశాంత్ నీల్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్టేజ్‌పైకి సునీతా రఘువీర్ ప్రశాంత్‌నీల్ తీసుకెళ్లారు. ఆసుపత్రి పరిశీలిస్తున్నప్పుడు ఆసుపత్రి నిర్మాణం తదితర అంశాలపై చిన్నాన్న రఘువీరాతో ముచ్చటించారు. పాఠశాల ఆవరణంలో ప్రశాంత్ నీల్ ప్రసంగించడానికి అభిమానులు భారీగా తరలి రావడంతో ప్రసంగించకుండానే దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించడానికి వెళ్లారు. ప్రశాంత్ నీలకంఠాపురం అని ప్రశాంత నీల ప్రశాంత నీలాంటి నీలకంఠాపురం అని తన చావు అనంతరం తన సమాధి కూడా నీలకంఠాపురంలోనే అని తెలిపిన కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీలకంఠాపురం నిర్మించిన దేవాలయం అద్భుతంగా ఉన్నాయి. నిస్వార్థ సేవతో మా చిన్నాన్న చేస్తున్న కార్యక్రమంలో భాగంగా చేయూతను అందిస్తాను. ప్రస్తుతం ప్రభాస్‌తో సలార్ సినిమా నిర్మాణంలో ఉందని 2023 ఏప్రిల్‌లో ఎన్టీఆర్‌తో మరో సినిమా డైరెక్టర్ కెజిఎఫ్ సినిమా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెలపారు.తన తండ్రి జన్మదినం సందర్భంగా సమాధిని సందర్శించి ఘననివాళులు అర్పించారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో తన సహచరులందరూ ప్రశాంత్ నీలకంఠాపురం అని పిలుస్తారని గర్వంగా తెలియజేశారు.

# మోటారు బైక్‌ను ఢీకొన్న ట్రాలీ ఆటో ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

### మెరుగైన వైద్యం కోసం ఇద్దరు తరలింపు

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులోని కస్తూర్బపాఠశాల వద్ద మంగళావారం మోటారు బైక్‌ను ట్రాలీఆటో ఢీ కొన్న సంఘటనలో ఆటో డ్రైవర్‌తో సహ మోటారు బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యభర్తలు మృతి చెందారు.త్రిపురాంతకం మండంలోని వడ్డుపాలెం కు చెందిన దోరడ్ల రంగయ్య(45) అతని భార్య మరియమ్మ(42)లు వైద్య పరీక్షల నిమిత్తం మోటారు బైక్‌పై య ర్రగొండ పాలెం వచ్చారు.పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో మరియమ్మకు పరీక్షలు చేయించి తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు వారు మోటారు బైక్‌పై బయలుదేరారు.కస్తూర్బ పాఠశాల వద్ద ఎదురుగా వచ్చిన ట్రాలీ ఆటో ఢీ కొని బోల్తా పడింది.దీంతో రంగయ్య,మరియమ్మలతో పాటు ట్రాలీ ఆటో



సంఘటనా స్థలం వద్ద దృశ్యం



మృతి చెందిన భార్యాభర్తలు రంగయ్య, మరియమ్మ(ఫైల్)



మృతి చెందిన డ్రైవర్ భాగ్యరాజు(ఫైల్)

డ్రైవర్ భాగ్యరాజు(35) అక్కడికి అక్కడే మృతి చెందారు.ఆటోలో ప్రయాణం చేస్తున్న ఆసిఫ్,కిషోర్,నవీన్,మున్న లకు తీవ్రంగా గాయాలయ్యాయి.ట్రాలీ ఆటోకు చెందిన వీరందరు త్రిపురాంతకం రోడ్డులో కల్యాణ మండపం నిర్మాణం కోసం గుంటూరు జిల్లా పెద్దకాకాని నుంచి వచ్చిన కూలీలు మధ్యాహ్నం తాగేందుకు నీరు,నిత్యావసర వస్తువులు తెచ్చుకోవటానికి వీరు ట్రాలీఆటోలో యర్రగొండపాలెం వస్తున్న సమయంలో ఈ సంఘటణ జరిగిందని క్షతగాతులు తెలిపారు.రంగయ్య, మరియమ్మలకు ముగ్గరు పిల్లలు,డైవర్ భాగ్యరాజుకు ఇద్దరు పిల్లలు అని వారి బంధువులు తెలిపారు. కిషోర్,నవీన్‌లకు మెరుగైన వైద్యకోసం గుంటూరుకు తరలించారు. సీఐ కె.మారుతీకృష్ణ,ఎస్సై కోటయ్య హుటాహుటిన సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు.ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని వారు తెలిపారు.



## ఏడుకొండలపై 19న గోకులాష్టమి, 20న ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఏడాది తిరుమలలో శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉట్లోత్సవం వేడుకలను సంప్రదాయంగా జరుపుకుంటారు. ఈ ఏడాది ఈనెల 19వతేదీ కృష్ణాష్టమి, 20న ఉట్లోత్సవం పర్వదినాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమోక్తంగా శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. ద్వాపరయుగపురుషుడు శ్రీకృష్ణుడే శ్రీనివాసుడుగా తిరుమలలో కొలువై ఉండటంతో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం వైభవంగా జరుపుకుంటారు. 19వతేదీ శుక్రవారం ఉదయం దేవదేవునికి అభిషేకం సేవ చేసిన అనంతరం ఆలయంలోపల బంగారువాకిలి ముఖమండపంలో రాత్రి 7గంటల నుంచి 9వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామి వారిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి భూదేవిఅమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. దీంతో గోకులాష్టమి ఆస్థానం ముగుస్తుంది. అంతకుముందు ఉదయం గోగర్భండ్యామ్ వద్ద వున్న ఉద్యానవనంలోని కాళీయ మర్ధిని శ్రీకృష్ణుని విగ్రహానికి విశేష అభిషేకాలు, పూజలు అర్చకులు నిర్వహిస్తారు. **20న ఉట్లోత్సవం:** గోకులాష్టమి మరుసటిరోజు 20వతేదీ శనివారం తిరుమలకొండపై ఆలయ మాఢవీధుల్లో ఉట్లోత్సవం వేడుకగా జరుపుకుంటారు. సాయంత్రం 4గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరోతిరుచ్చిపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ వెంకన్నకు ఆనందాన్ని కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



**విజయవాడ,ఆగస్టు 16, ప్రభాతవార్త:** టిడిపి మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్యల సార్ధ్యంలో మంగళవారం సర్ధార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విచ్చేసారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు సర్ధార్ గౌతు లచ్చన్న ఆశయాల గురించి వివరించి, వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలువునిచ్చారు. ఆయన విగ్రహానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్,ఇలియాస్, టిడిపి నాయకులు బాబా ప్రసాద్,వెంకన్న,దాసు,అంగరి తులసీదాస్,లంకా శేషగిరి,లతీఫున్నీసా, సుశీల, హైమావతి, వసంత, టిడిపి పార్టీ నాయకులు, గౌతు లచ్చన్న అభిమానులు పాల్గొన్నారు.

# వెయ్యి కిలోల వెండి కొనుగోలుకు దేవాదాయశాఖ గ్రీన్ సిగ్నల్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ వెయ్యి కిలోల వెండి కొనుగోలుకు అనుమతిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారి చేసింది. ఈ కొనుగోళ్ళలో పారదర్శకత ఉండాలనే లక్ష్యంతో ప్రత్యేక కమిటిని నియమించారు.కొనుగోలుకు సుమూహూర్తంగా ఈ నెల 24న ఖరారు చేసారు. ప్రత్యేక కమిటిలో పాలక మండలి చైర్మెన్‌తోపాటు స్థానిక అధికారులు, అర్చకులు, దేవాదాయశాఖ నుంచి మరో ఐదు మందిని సభ్యులుగా నియమించారు.గతంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏళ్ళ తరబడి మగ్గుతున్న వెండి నిల్వలు సుమారు 16టన్నులను రెండేళ్ళ క్రితం విక్రయించారు.ప్రస్తుతం కొత్తగా వెయ్యి కిలోల వెండి కొనుగోలు చేయాల్సి వచ్చింది.

**పెరుగుతున్న రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలు, రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే భక్తుల సంఖ్య రోజు రోజుకు గణనీయంగా పెరుగుతుంది. ఇక్కడి పూజలకు ఇక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మింట్‌లో నాగపడగలను తయారు చేస్తున్నారు. రోజుకు 15కిలోల వెండితో నాగపడగలను 5,10 గ్రాముల బరువుతో తయారు చేస్తున్నారు. ఈ నాగపడగలను భక్తులు పూజలు చేసుకున్న తరువాత స్వామి అమ్మవార్ల హుండీల్లో సమర్పిస్తారు.ఇవి ఆలయానికి వచ్చే ఆదాయ మార్గాల్లో ఒకటి.రోజుకు కనీసం 3వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరుగుతున్నాయి.ఈ సంఖ్యను పరిగణలోకి తీసుకున్న ధర్మకర్తల మండలి ఆలయాధికారులు వెండికొనుగోలుకుప్రతిపాదించారు.ప్రస్తుతం ఒక్కొక్కసారి సుమారు 1500 కిలోల వెండి నాగపడగలను హైదరాబాదులోని మింట్‌కు తీసుకెళ్ళి కరగించి వెండి కడ్డీలుగా చేసుకొని ఇక్కడకు తెచ్చి ప్రతి రోజూ వెండి నాగపడగలను తయారు చేసుకుంటున్నారు. ఇందుకు ఆలయంలో ప్రత్యేక మింట్‌ను ఏర్పాటు చేసారు. ఇక్కడి రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించిన నివేదికలను పరిశీలించిన దేవాదాయశాఖ 12 మందితోకమిటిని నియమిస్తూ వారి పర్యవేక్షణలో కొనుగోలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఈ నెల 24న కొనుగోలుకు నిర్ణయించారు.

వార్త

వాదనలో మహాబలమైన
సాధనం మౌనం.

-డబ్ల్యు ఎమర్సన్

# ఈ చావులను ఆపలేమా?

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కధనరంగంలో దూకుతారు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా దానికి ఒక లక్ష్యం,అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం యుద్ధంలో అసువులు బాసిన మన వీర జవానులను ఇప్పటికీ మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. స్వాతంత్ర్యసమరంలో అసువులు బాసిన ఎందరోత్యాగమూర్తులను నేటికీ స్మరించుకుంటూ వారి త్యాగాలను మననం చేసుకుంటూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు. అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదంలో బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి వారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిసున్నారు.ఒక్కరో, ఇద్దరో కాదు, ఒకరోజు, రెండు రోజులో కాదు ప్రతినిత్యం ఈ మరణాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది అసువులు బాస్తూనే ఉన్నారు. లక్షల సంఖ్యలో క్షతగాత్రులవుతున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. తాజాగా సోమవారం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒక చిన్నారితోసహా ఐదుగురు అసువులు బాసారు. మరో ఐదుగురు క్షతగాత్రులయ్యారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైం విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గిరిధర్ తన పదిమంది కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని కాలాబుర్గి జిల్లా గాన్గాపూర్ దత్తత్రేయస్వామి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా బంగూర్ వద్ద కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు మరణించారు. ఇక మంగళవారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ముప్పైఏడు మంది ఆర్మీజవానులు, మరో ఇద్దరు పోలీసులతో వెళుతున్న ఆర్మీబస్సు పహల్గామ్ లోయలో పడిపోయింది. బ్రేక్‌లు విఫలం కావడం వల్ల ఈ బస్సు పడిపోయిందని ఆరుగురు సైనికులు మరణించినట్లు, మరో ఇరవైఐదు మందికిపైగా గాయపడినట్లు, అందులో పదిమంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటు న్నట్లు కొత్త చట్టాలు ప్రవేశపెడుతున్నట్లు పాలకులు ఎంతగా చెప్తున్నా దేశవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గే సూచనలు ఏమాత్రం కన్పించడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా యేటా దాదాపు పన్నెండు, నుంచి పధ్నాలుగు లక్షల మంది చనిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలు వెల్లడిస్తున్నాయి. మరో ఐదుకోట్ల మంది క్షత గాత్రులవుతున్నట్లు ఆ లెక్కలు వివరిస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. పోలీసు రికార్డుల్లోకి రాని, అందని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. బహుశా భారత్ చైనా యుద్ధంలో కూడా ఇంతమంది మరణించి ఉండక పోవచ్చు. ఈ చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిది నుండి ముప్పైఐదేళ్ల వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో లేక చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో లక్షలాది కుటుంబాలు వీధినపడ్డాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటే ధ్వనించని హృదయం ఉండదు. వరదల్లోనో, మరే ప్రకృతి బీభత్సంలో వంద, రెండు వందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారి గురించి ఏమాత్రం పట్టించుకోక పోవడం అత్యంత దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవు తున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలామంది రోడ్డు ప్రమాదాల్లో అసులువు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గూర్చి పాలకులకు తెలియంది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈరోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత అట్టహాసంగా రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులతో, మరింత పటిష్టంగా పర్యవేక్షణ చేసేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. అప్పటి నుండి ఆ అధికారి కార్యాలయానికి జీతభత్యాల కింద యేటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దీన్ని కూడా రెండుగా విభజించారు. కానీ వారికి బాధ్యతలు అప్పగించకుండా, పనిలేకుండా కేవలం సంతకం పెట్టి వెళ్లే పరిస్థితి కల్పించారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారని ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద ఈ చావులకు అందరూ బాధ్యులే. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ప్రమాదాలకు అడ్డుకట్టవేయాలి. ప్రధానంగా మద్యంమత్తులో వాహనాలను నడిపి ప్రాణాలు తీసిన వాహన చోదకులకు కఠిన జైలుశిక్షతో పాటు మళ్లీ జీవితకాలంలో వాహనం నడపడానికి వీలులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

బంగారంలోని ప్రతి కణానికి విలువ ఉన్నట్లే, జీవితంలో ప్రతిక్షణానికి విలువ ఉంది.



జార్జ్ ఇలియట్

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనం.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## కుట్ర కోణం ఛేదించాలి

ఎంతో పరువు ప్రతిష్టలు గల పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్‌గారిపై అసభ్యకర వీడియోతో దుష్ప్రచారం చేయడం తగదు. వైకాపామంత్రులు, ఇతరనేతలు ఇందులో కుట్ర ఉందని అంటున్నారు. మరోవైపు గవర్నర్‌గారు, జాతీయ మహిళా కమిషన్ ఈఉదంతంపై తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే అధికార పక్షం నేతలు ఈ అంశంపై ఎవరికి తోచిన విధంగా వారు విరుద్ధ ప్రకటనలు చేయడంతో ప్రజల్లో పలు అనుమానాలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో మాధవ్‌పై నింద తొలగించుకోవాలంటే సి.బి.ఐ దర్యాప్తుచేయించాలి. ప్రభుత్వం ఈ విషయం ఇంతటితో వదిలేస్తే మాజీ మంత్రి నాని చెప్పినట్లు మరికొంత మంది నేతలపై ఇలాంటి వీడియోలు విడుదల అవ్వొచ్చు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సాగుపై రైతన్న అనాసక్తి

సేద్యపు ఖర్చులు పెరగడం, ఆదాయం పడిపోవడంతో కౌలు రైతులు మాగాణి భూములసాగుపై అనాసక్తి కనబరుస్తున్నారు. సాగు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం ఫలితంగా రాబడి తక్కువగా ఉండటం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఎకరా పొలంలో వరి సాగు చేయడానికి 35వేల రూపాయల వరకు ఖర్చవుతుంది. పెద్దమొత్తంలో ఖర్చుపెడుతూ నాలుగు నెలల పాటు పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటే చివరికి కష్టాలేమిగలడం అన్నదాతలకు కన్నీళ్లుతెప్పిస్తున్నాయి. దీంతో పొలాలను బీడుగా వదిలేస్తున్నారు. రైతులు పంటలు సాగు చేయడానికి ముందుకు రాకపోవడంతో వ్యవసాయ పనులపై ఆధారపడిన కూలీలు పనులు దొరకక అర్ధాకలితో అలమటిస్తున్నారు. వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రజాస్వామ్యం అంధకారంలోకి..

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తులు అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గురి అవుతున్నారు. సామాన్యులపై రాజకీయ శక్తుల ఆగడాలు అధికమై ప్రజాస్వామ్యరాజ్యంలో శాంతియుతంగా బతికే అవకాశం లేకుండా పోతుంది. దేశంలో వ్యవస్థలు చట్టాలు కూడా నేరస్తులకు రాజకీయశక్తులకు అనుకూలంగా పలుకుతూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజలు శాంతియుతంగా స్వేచ్ఛగా బతికినాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

## నాయకుల భాషతీరు మారాలి

ఇటీవల పలుసందర్భాలలో వివిధ రాజకీయపార్టీల నాయకులు మాట్లాడే భాషతీరు సమంజసంగా లేదు. ప్రజల ఓట్లచే చట్టసభలకు ఎన్నికైన నేతలుతమ హుందాతనాన్నికోల్పోయి అసభ్యంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకే కలంకం, మాయని మచ్చ. వివిధ పార్టీల నాయకులు ఆయా పార్టీల సమావేశాలు, బహిరంగ సభలలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద ఏక వచన సంబోధన చేయడం, అంతు చూస్తా, నాలుక కోస్తా, సమాధి కడుత, లాంటి చెప్పరాని మాటలు మాట్లాడుతూ వారి ప్రతిష్టను వారే దిగజార్చుకుంటూ ఉంటున్నారు. రాజకీయ నాయకులు ఇప్పటికైన తమ నోటి దురుసు తగ్గించుకుని హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలి. ఇటీవల ఒక పార్టీ బహిరంగ సభలో అద్దంకి దయాకర్ పరుష పదజాలంతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిను దూషించి, తక్షణమే క్షమాపణలు కోరిఅభాసుపాలు కావడం, పి.సి.సి అధ్యక్షులు కూడా సారీ చెప్పడం ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఆదర్శంగా నిలుస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

## ఫ్యామిలీ డాక్టర్ ఎక్కడ?

ఈ నెల 15వ తేదీనుంచి ప్రతి గ్రామంలోనూ ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినా, అది ఎక్కడా అమలులోకి రాలేదు. వాస్తవానికి ఇప్పుడున్న వైద్యశాలల్లోనే తగినంతమంది వైద్యులు లేరు. వైద్య పరికరాలు పనిచేయని దుస్థితి. మందుల, సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్యసేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇప్పటికే వైద్యశాఖలో వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపులకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో అదనపు ఖర్చుతో కూడిన ఈ ఫ్యామిలీ డాక్టర్ పథకం ఆచరణ సాధ్యం కాదు. ఆర్భాటపు ప్రకటనలతో అభాసుపాలవడం తప్పితే ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## విలువల పతనం

నరనరాన కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఆ పార్టీలో ఎంతో కాలంగా ఉన్న రాజ్‌గోపాల్ బిజెపిలో చేరటం హర్షణీయం కాదు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసింది. పదవుల నిచ్చి గౌరవించింది. అయితే బిజెపి పంచన చేరి అంతా మరచి పోయారు. ఏరుదాటిన రాజగోపాల్ తెప్పతగల బెట్టేశారు. ఒక పార్టీలో ఉండి మరో పార్టీలోకి ఫిరాయింపులు చేయడం ప్రజలను మోసగించడమే అవుతుంది. ఫిరాయింపులు చేసిన నాయకులపై చర్యలు తీసుకునేలా చట్టం తేవాలి.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కనీస హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ!

**పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కింది.**



రామకిష్టయ్య సంగనభట్ల

బ్రిటిష్ ప్రభుత్వం 17 ఆగస్టు 1860 నాడు పోలీసు కమిషన్ ఏర్పాటు చేసింది. పోలీసు కమిషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860 నాడు సమర్పించింది. భారతదేశంలోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయడం, ఉన్న వాటిని అభివృద్ధి చేయడం గురించి సలహాలు ఇవ్వడం ఈ పోలీసు కమిషన్ విధులు. 22వ మార్చి 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే నేటికీ అమలులో ఉన్న పోలీసు చట్టం 1861 ఏర్పడింది. శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. విలువైనది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడం అన్నది అత్యున్నత స్థాయి త్యాగం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగుగంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకువచ్చేది పోలీసే. శాంతిభద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేది పోలీసు వ్యవస్థ. ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం. బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ల కనీస ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బైఐదు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమకాలీన సమాజ పరిస్థితులకనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్లుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల వలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపకపోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని కిందిస్థాయి ఉద్యోగులైన కానిస్టేబుళ్లు,, హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధారపడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో



ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సింది వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్లాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్లాల్సిన దుస్థితులు అనుక్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పనిదినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రౌడీలు, గుండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్లూ, పుట్టా, పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్యకృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒక్కోసారి కొన్ని రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్లి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్లే వరకూ, రాత్రి పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురికాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. వీటన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను, నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలు, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు ఖచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో ధర్మవీర కమిషన్ సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోకపోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటాసుమోలు, 1600 ఇన్నోవా కార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతోపాటు ప్రతినెల పోలీసు స్టేషన్ నిర్వహణకు, కమిషన రేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్‌కు 50వేలు, పట్టణ, మండల పోలీసు స్టేషన్లకు 25వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టంపరిచారు. ఇటీవల హోం గార్డులకు జీతభత్యాలను కూడా పెంచింది. ప్రధానంగా 'మీవెంటే మేమున్నాం' అంటూ వారికి అన్నివిధాలా అభయహస్తం అందిస్తూ 'మీ సంక్షేమమే మాకుముఖ్యం' అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# మల్టీ అలైన్మెంట్‌తో భారత్ సరికొత్త ప్రయాణం

ఐ.ప్రసాదరావు

ప్రపంచదేశాలు అన్నియు రెండు కూటములు అమెరికా ఆధ్వర్యంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో కొన్ని దేశాలు, మరికొన్ని దేశాలు రష్యా ఆధ్వర్యంలో సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న వేళ, 1947లో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో మనదేశంతోపాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు, అప్పుడే స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏకమై ఈ రెండు కూటములలో చేరకుండా, కొత్త కూటమి (అలీన విధానం 'నామ్') ఏర్పాటు చేసుకుని, నేటి వరకూ కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన విదేశాంగ విధానం 'నామ్' నుంచి దూరం జరుగుతూ, అమెరికావైపు కొంచెం మొగ్గుచూపడం మొదలు పెట్టారు. గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ కారణంగా, మార్పులు చెందుతున్న ప్రపంచ పరిస్థితులు, ఇటీవల రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోపక్క చైనా-తైవాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇటువంటి పరిస్థితుల్లో ప్రతీ దేశం తమతమ విదేశాంగ విధానం, ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ దేశాలతో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి మార్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా వాస్తవం చెప్పాలంటే మన భారతదేశం కూడా 2016నుంచి నామ్‌కు దూరంగా విదేశాంగ విధానంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ 'నాన్ అలైన్మెంట్ నుంచి మల్టీ అలైన్మెంట్' వైపు అడుగులు వేస్తోంది. మోడీ-జయశంకర్ ఆలోచనలతో సరికొత్త విదేశాంగ విధానం వైపు ప్రయాణం ప్రారంభం చేస్తున్నారు. విడివిడిగా ఉన్నదేశాలు, సంబంధాలను మెరుగుపరచడానికి 'బ్రిడ్జిలు' కట్టుకుంటూ ముందుకు సాగిపోవటమే మా విధానం అని భారత విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్ ఉద్ఘాటించారు. ముఖ్యంగా మన చుట్టుపక్కల దేశాలతో సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, చొరబాటులు, ఉగ్రవాదం సమస్యలు మనలను వెంటాడుతూ వచ్చాయి. దీనిలో భాగంగా మనం పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్ చేశాం. గాల్వాన్ వద్ద ఉద్రిక్తతలు మనం అందరం చూస్తూ ఉన్నాం. రష్యాతో మన వ్యాపారం ప్రస్తుతం కూడా సైనిక శక్తి నిమిత్తం 400 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఈ రోజు కూడా జరుపుతున్న సందర్భంలో మనపై యూరప్ దేశాల ఒత్తిడి అధికంగా ఉంటుంది. వందే భారత్, ఆపరేషన్ గంగా వంటి కార్యక్ర మాలు చేపట్టి వివిధ పనులు పూర్తి చేసుకుంటున్నాం. అదే సమయంలో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకకు అనేక రకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. యుద్ధంతో సర్వం కోల్పోతున్న ఉక్రెయిన్ వాసులకు మానవతా దృక్పథంతో సేవలు అందించడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో మన విదేశాంగ విధానం పలుమార్పులు చోటు చేసుకున్నాయి. భారతదేశ జాతీయ సమగ్రత, ఆర్థికాభివృద్ధి, అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించుటకు మన విదేశాంగ విధానం పెద్దపీట వేస్తుంది. దేశ ముఖచిత్రాన్ని మార్చేవిధంగా అనగా త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు, అన్నిదేశాలతో సత్సంబంధాలు మెరుగుపరచడానికి, ప్రపంచంలో ఉన్న పెద్దసమస్యలు పరిష్కారానికి మనం పెద్దరికం తీసుకునే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దౌత్య సంబంధాలు మెరుగుపరచాలి. మన సంస్కృతి సంప్రదాయాలు, ఇతర దేశాలకు నమూనాగా ఉండేటట్లు చూసుకోవాలి వంటి విధానాలతో ముందుకుసాగుతున్నారు. సౌత్‌ఈస్ట్‌ఆసియా, వెస్ట్ ఆసియా, సెంట్రల్ ఆసియా, హిందూ సముద్ర ప్రాంతంలో, అలాగే బిగ్‌పవర్స్ అమెరికా, రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో, యుఎఇ, ఇజ్రాయెల్, ఇరాన్, ఆఫ్రికా దేశాలతో మరింత సంబంధాలు మెరుగుపరిచే విధంగా ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా వివిధ కూట ములు జి7, జి20, ఐ2యు2, బీమ్‌స్టెక్, బ్రిక్స్ వంటి దేశాలతో భారత్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుచేతనే ఇటీవల భారత్ ఇంటర్నేషనల్ సోలార్‌అమ్యునిట్స్, సమ్మిట్ విత్ సెంట్రల్ ఆసియన్ నేషన్స్, సమ్మిట్ విత్ పసిఫిక్ ఐలాండ్ నేషన్స్, ఇండో-నార్డిక్ సమ్మిట్ వంటివి నిర్వహించారు. ఇటీవల కొవిడ్ కాలంలో మనదేశం 'వ్యాక్సిన్' ఇతర దేశాలకు సరఫరా చేసింది. వివిధరకాల మందులు మానవతా దృక్పథంతో అందిం చుట జరుగుతుంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్క్, రెనివబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, సప్లయ్ చైన్ జపాన్, ఆస్ట్రేలియా, వంటి దేశాలతో సంబంధాలు, ఫిలిప్పైన్స్, వియత్నాం వంటి దేశాలతో సైనిక సహకారం, యుఎఇతో, ఎఫ్.టి.ఏ ఒప్పందాలు ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా ఫ్రాన్స్‌తో సైనికసహకారం, ఇజ్రాయెల్, ఇరాన్‌తో, ఆఫ్రికాదేశాలతో మరెన్నో ఒప్పందాలు చేసుకుంటూ భారత్ ముందుకు సాగుతోంది. చైనాతో, రష్యాతో వ్యాపారాలు కూడా మామూలుగానే కొనసాగిస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కీలక పాత్ర పోషించే పరిస్థితి ఏర్పడింది. అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ప్రపంచంలో వివిధ దేశాలు భారతదేశ ఆర్థిక, రాజకీయ విధానాల పట్ల ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇందులో భాగంగానే 2023 జి20 సమావేశం భారత్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రస్తుత రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాల ఆలోచనలు మారిపోయాయి. ఏ ఒక్కదేశం, ఏ ఇతర ఒకటి రెండు దేశాలపై ఆధారపడే ఒరవడికి స్వస్తిపలుకుతున్నారు. అందుచేతనే మన దేశంకూడా ప్రపంచంలో చిన్నదేశంనుంచి అతిపెద్ద దేశంతోకూడా మంచిసంబంధాలు మెరుగుపరచడానికి, మన దౌత్య సంబంధాలు, విదేశీవిధానాలు పరిస్థితులు బట్టి మనకు లాభంగా అనుకూలంగా మార్చుకుంటూ ముందుకుపోవాల్సిన అవసరంఉంది. అదే సమయంలో భారత్ రాజ్యాంగస్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద భావనలుమరింతగా బలపడేందుకు పునాది వేయాలి. అదే సమయంలో భారత్ రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద భావనలు మరింతగా బలపడేందుకు పునాది వేయాలి. ●

# యువతులపై పెరుగుతున్న పాశ్చాత్యీకరణ ప్రభావం



నీలం సంపత్

తరతరాలుగా సాంప్రదాయ ఉక్కు సంకెళ్లలో బందీగా ఉన్న మహిళలు చైతన్యవంతులై ఆ బానిస బంధనాలను ఛేదిస్తూ, స్వేచ్ఛా జీవులుగా అవతరిస్తూ లింగ వివక్షను తోసిరాజంటూ, పురుషులతో సమానంగా జీవనాన్ని కొనసాగిస్తున్న వేళ ఆధునిక నాగరికత విషవలయంలో చిక్కుకొన్న కొంత మంది యువతులు అనైతిక జీవనం వైపు ఆకర్షింపబడి అంతర్జాతీయ ఉమెన్ ట్రాఫికింగ్ మాఫియా వలలో చిక్కుకొని విలవిల్లాడుతున్నారనే వార్తల పుకార్లు శికార్లు చేస్తున్న వైనం స్త్రీవాదులకు ఆందోళన కలిగిస్తోంది. వస్తుసంస్కృతిలో భాగంగా స్త్రీ జాతిని తరతరాలుగా వేధిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారం, ఆర్థిక వనరుల లేమితో ఆకలి తీర్చుకోవడానికి అనివార్యంగా తమ శరీరాన్ని అమ్ముకోవలసిన దుస్థితికి నెట్టివేయబడుతున్న నిరుపేద యువతుల్ని ఆ వ్యభిచార కూపంలో నుండి కాపాడటానికి ప్రభుత్వాలు 1956 నుండి నేటివరకు ఎన్నో చట్టాలను జారీ చేయడంతో పాటు మరోవైపు ఆకలి కేకల పునాదులలోనే ఊపిరి పోసుకుంటున్న ఈ సామాజిక దురాచారం రూపు మాపడానికి సదరు యువతులను ఆర్థికంగా బలవంతులుగా మార్చి వారిని సాధికారత వైపు మళ్లించడానికి అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు, వివిధ సామాజిక సేవా సంస్థల తోడ్పాటుతో వ్యభిచార రక్కసిపై జరుపుతున్న పోరాటం నేపథ్యంలో కొంత మేరకు ఆశించిన ఫలితాలను అందిస్తున్నాయనేది నిర్వివాదాంశమే. ఓవైపు వ్యభిచారాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కొత్త ఆశలను రేకెత్తిస్తుంటే మరోవైపు ఊహించని ఆశనిపాతంలా మధ్యతరగతే కాదు, ఉన్నత వర్గాలకు చెందిన యువతుల్లో సైతం కొంత మంది నాగరికత ముసుగులో మల్టీ ప్లెక్సులూ, షాపింగ్ మాల్స్, పబ్బులు, బార్లూ, రెస్టారెంట్లలో అత్యంత సంపన్న జీవనపు రుచి చూడాలనే ఆకర్షణలోపడి, ఆ కలర్‌ఫుల్ జీవనాన్ని అనుభవించడానికి అవసరమైన ఆర్థిక వనరుల సేకరణ కోసం సెక్స్‌వర్కర్లుగా మారి తమ శరీరాలను అమ్మడానికి సిద్ధపడుతుండడం తమ దృష్టిలోకి వచ్చిందనీ, ఇది ఆధునిక సమాజంలో స్త్రీ గౌరవంపై



మాయని మచ్చేనంటూ ఇటీవలే సాక్షాత్తు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేయడం ఇప్పుడిప్పుడే చిగురిస్తున్న మహిళా సమానత్వం, సాధికారత, ఆత్మగౌరవాల పట్ల ఆశనిపాతమేనని చెప్పకతప్పదు. సామాజిక పర్యావరణం మానవ జీవనాన్ని అనివార్యంగా ప్రభావితం చేస్తుందనే వాదనను నిజం చేస్తూ తమ కలలను నిజం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో తమ కుటుంబాలకు, తల్లిదండ్రుల ప్రత్యక్ష అజమాయిషీ, పర్యవేక్షణలకు దూరంగా పట్టణాలకు వలస వెళ్లి అక్కడే విద్యార్థులుగా, ఉపాధి కోసం వివిధ రంగాలలో ఉద్యోగులుగా జీవనాన్ని కొనసాగిస్తున్న యువతులలో కొంత మంది విశృంఖల జీవనపు విషవలయంలోకి నెట్టివేయబడి తప్పుదారిలో నడుస్తూ తమ ఆత్మగౌరవాన్ని తామే కోల్పోతున్న వైనంతో గుండె చెరువు అవుతోంది. నిన్నటివరకు విలాసమంటే తెలియక అరకొర జీవితాలను గడిపిన యువతుల్లో కొంతమంది కాస్మోపోలిటన్ కల్చర్ ఉధృతి వారి కళ్లముందే తోటివారు కోట్ల రూపాయల విలువ చేసే మాల్స్‌లో విలువైన వస్తువులను కొనుగోలు చేస్తూ సంపన్న జీవనాన్ని అనుభవిస్తుంటే తామెందుకువాటిని అనుభవించరాదనే ధోరణే కొంతమంది యువతులను డబ్బుల సంపాదన కోసం వ్యభిచారంవైపు మళ్లిస్తుందనే సామాజికవేత్తల అభిప్రాయం ఎంతోప్రాధాన్యత సంతరించుకుంటుంది. స్త్రీల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారాన్ని అది బలపడడానికి సహకరిస్తున్న మద్యం, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, ఉమెన్ ట్రాఫికింగ్ లాంటి సామాజిక రుగ్మతలను కూకటివేళ్లతో పెకిలించాలి. పాశ్చాత్య నాగరికత ప్రభావంతో పెడదారులు బడుతున్న యువతను చైతన్యపరిచి మహిళల గౌరవాన్ని పెంపొందిస్తూ స్త్రీని ఓవస్తువుగా కాకుండా ఓ మనిషిగా, ఓ మానవతా మూర్తిగా గుర్తించే ఓ ఆదర్శ సమాజనిర్మాణానికి నడుంకట్టాలి. లింగ వివక్ష అమానవీయ చట్రంలోనుండి స్త్రీలను కాపాడాల్సిన బాధ్యతను కుటుంబ సంస్కృతిలో భాగంగాభావిస్తూ తమ తమ కుటుంబాలలోకి నూతనంగా ప్రవేశిస్తున్నసభ్యులకు ఉగ్గుపాలతోనే సదరు మానవీయ విలువలను రంగరించిపోస్తూ వయస్సుతో పాటు తమ పిల్లలజీవనశైలినీ, అలవాట్లనూ, మానసిక పరివర్తననూ ఎప్పటికప్పుడూ పరిశీలిస్తూ వారు విలాసవంతమైన జీవితాలచే ఆకర్షించబడి కాలుజారకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిందే. మరోవైపు ప్రభుత్వాలు సైతం పాశ్చాత్యీకరణ ద్వారా యాత్రికులను ఆకర్షిస్తూ రాబడి వనరులను పెంపొందించుకునే నెపంతో ఈ సమాజంలో మానవతా విలువలను సమాధి చేస్తున్న వ్యభిచారం లాంటి సామాజిక దురాచారాల్ని ప్రేరేపించే సాంఘిక పర్యావరణాన్ని సృష్టించడాన్ని ససేమిరా కొనసాగించ రాదు. బాల్యం నుండే ప్రాథమిక విద్యార్థి దశ నుండే మానవీయ విలువలను ఈ తరానికి అందించే విద్యావిధానాన్ని రూపొందించి ఆచరించాలి. ●

## క్విస్ విద్యాసంస్థలతో మలేషియా యూనివర్సిటీ ఒప్పందం

ఒంగోలు టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త

క్విస్ విద్యాసంస్థలతో మలేషియాలోని మల్టీమీడియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. తద్వారా రెండు విద్యా సంస్థల విద్యార్థులు ఉన్నత విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, ఆలోచనలు, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలపై పరస్పరం ప్రయోజనం పొందుతారు. ఒప్పంద పత్రాల స్వీకరణ కార్యక్రమంలో క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ ఎన్ఎస్ కళ్యాణ్ చక్రవర్తి, మల్టీమీడియా యూనివర్సిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాటో మజ్లిహామ్ మొహసూద్, డీన్ డాక్టర్ ఫజ్లి అబ్బాస్, క్విస్ డీన్ డాక్టర్ జాఫర్ ఆలి తదితరులు పాల్గొన్నారు.



## యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా బొట్లా రామారావు ఎన్నిక

ఒంగోలు టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త

అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవ వేడుకల సన్నాహక సమావేశం తిరుపతిలో జాతీయ ఉపాధ్యక్షులు సోమ్ ప్రకాష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా బొట్లా రామారావు, ప్రధాన కార్యదర్శులుగా డి ఆంజనేయమూర్తి,ఎ పూర్ణచంద్రరావు,ఉపాధ్యక్షులుగా పి శేషఫణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ నుండి పార్లమెంట్ దాకా యాదవుల ప్రధాన డిమాండ్‌లను తీసుకుపోవడం, గ్రామగ్రామాన యాదవ అభ్యుదయ సమితి ఏర్పాటు, శతాబ్ది ఉత్సవాలను ఏపిలో ఘనంగా నిర్వహించడం గురించి సమగ్రంగా చర్చించి తీర్మానాలు చేశారు.



## ఘనంగా వాజ్‌పాయ్ వర్ధంతి వేడుకలు

ఒంగోలు టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త

స్థానిక బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్‌బిహారి వాజ్‌పాయ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన వాజ్‌పాయ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రస్తానాన్ని ప్రారంభించారని, జనసంఘ్ బిజెపిగా రూపాంతరం చెందడంలో ముఖ్యపాత్ర పోషించారని, ప్రధానిగా దేశాన్ని అగ్రగామిగా నిలిపారని, జీవితకాలం ప్రజా సేవలో గడిపిన ఆ మహానేతను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్‌అశోక్,జిల్లా కార్యదర్శి రాయపాటి అజయ్,నగర అధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు,కంభంపాటి ఆంజనేయులు, ఎస్‌టి మోర్చా అబద్దరావు, ఎస్‌సి మోర్చా రామయ్య,బిజెవైఎం రాజేష్ వర్మ,పార్టీ నేతలు తిరుమల, అనిల్, ధనిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.





**అటల్ సేన ఆధ్వర్యంలో...**

అటల్ సేన ఆధ్వర్యంలో స్థానిక రామ్‌నగర్‌లో జరిగిన వాజ్‌పాయ్ వర్ధంతి కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి కృష్ణారెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెగ్గం శ్రీనివాసరావు,పార్టీ నేతలు రాధాకృష్ణ,సుధాకర్, రామకృష్ణ,వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక భేటి

ఒంగోలు టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం, బాపట్ల, నెల్లూరు రీజనల్ కో-ఆర్డినేటర్, శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నవరత్నాలు పథకం ప్రయోజనాలు, దళితుల సంక్షేమం కోసమై తీసుకున్న చర్యలను తెలియ జెప్పేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే యాత్రల గురించి ఈ సందర్భంగా చర్చించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, జివి నరసింహారావు, వెంకట్, రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘననివాళ్లు

సంతనూతలపాడు, ప్రభాతవార్త

76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం బస్టాండ్ సెంటర్ వద్ద వాసవీ, మహిళా క్లబ్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో గాంధీజీ, పొట్టి శ్రీరాములకు ఘననివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను వాసవీక్లబ్ అధ్యక్షులు జి.బదిరి నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ మహిళా క్లబ్ అధ్యక్షులు జి.పద్మజ, గౌతమ్‌పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్ లక్ష్మి శిరీషా, ఏఎంసీ డైరక్టర్ జి.పాండురంగారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.శరత్‌బాబు, వాసవీ క్లబ్, మహిళా, ఆర్యవైశ్య నాయకులు ఎస్‌వి సుబ్బారావు, సీహెచ్‌వి బ్రహ్మయ్య, చలువాది శ్రీనివాసరావు, ఎన్‌వీ సుబ్బారావు, ఎస్.సత్యనారాయణ,పి.ఆంజనేయులు, వి.పాండు, ప్రసాదరావు, కే.లక్ష్మణ, వి.కవిత, విజయలక్ష్మి, జి.లక్ష్మి, వార్డుమెంబరు ఎన్.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న కిరణ్‌ప్రభాకర్

కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఉత్తమ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా కిరణ్‌ప్రభాకర్ అవార్డును అందుకున్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంఛార్జి మంత్రి నాగార్జున చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ, పలువురు అధికారులు కిరణ్‌ప్రభాకర్‌ను సిబ్బంది, తదితరులు అభినందించారు.



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## మెగాస్టార్ జన్మదిన వారోత్సవాలు ప్రారంభం

ఒంగోలు టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త

మాజీ కేంద్ర మంత్రి కొణిదెల చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో లాయర్‌పేటలోని చిట్టి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు చిటె ట్టం ప్రసాద్, జిల్లా కార్యదర్శులు చనపతి రాంబాబు, ముత్యాల కళ్యాణ్,పలువురు పార్టీ నేతలతో పాటు మెగాస్టార్ అభిమానులు పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం

- మోటారు బైక్‌ను ఢీ కొన్న ట్రాలీ ఆటో
- ముగ్గురు మృతి చెందగా 4గురికి గాయాలు
- మెరుగైన వైద్యం కోసం ఇద్దరిని తరలింపు

యర్రగొండపాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త

యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులోని కస్తూర్భపాఠశాల వద్ద మంగళవారం మోటారు బైక్‌ను ట్రాలీఆటో ఢీ కొన్న సంఘటనలో ఆటో డ్రైవర్‌తో సహ మోటారు బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యభర్తలు మృతి చెందారు. త్రిపురాంతకం మండంలోని వడ్డుపాలెంకు చెందిన దోరడ్ల రంగయ్య(45) అతని భార్య మరియమ్మ (42)లు వైద్య పరీక్షల నిమిత్తం మోటారు బైక్‌పై యర్రగొండపాలెం వచ్చారు.పట్టణంలోని ప్రవేటు వైద్యశాలలో మరియమ్మకు పరీక్షలు చేయించి తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు వారు మోటారు బైక్‌పై బయలుదేరారు. కస్తూర్భ పాఠశాల వద్ద ఎదురుగా వచ్చిన ట్రాలీ ఆటో ఢీ కొని బోల్తా పడింది.దీంతో రంగయ్య, మరియమ్మలతో పాటు ట్రాలీ ఆటో డ్రైవర్ భాగ్యరాజు(35) అక్కడికి అక్కడే మృతి చెందారు.ఆటోలో ప్రయాణం చేస్తున్న ఆసిఫ్,కిషోర్, నవీన్,మున్నలకు తీవ్రంగా గాయాలయ్యాయి. ట్రాలీ ఆటోకు చెందిన వీరందరు త్రిపురాంతకం రోడ్డులో కల్యాణ మండపం నిర్మాణం కోసం గుంటూరు జిల్లా పెద్దకాకాని నుంచి వచ్చిన కూలీలు మధ్యాహ్నం త్రాగేందుకు నీరు,నిత్యావసర వస్తువులు తెచ్చుకోనుటానికి వీరు ట్రాలీఆటోలో యర్రగొండపాలెం వస్తున్న సమయంలో ఈ సంఘటణ జరిగిందని క్షతగాతులు తెలిపారు. రంగయ్య,మరియమ్మలకు ముగ్గురు పిల్లలు, డైవర్ భాగ్యరాజుకు ఇద్దరు పిల్లలు అని వారి బంధువులు తెలిపారు.కిషోర్,నవీన్‌లకు మెరుగైన వైద్యకోసం గుంటూరుకు తరలించారు. సీఐ కె.మారుతీకృష్ణ,ఎస్సై కోటయ్య హుటాహుటిన సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని వారు తెలిపారు.

















# ఈ శ్రమ్ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు

ఈ శ్రమ్ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. అరు ్హలైన కార్మికుల కోసం బుధ, గురువారాల్లో సచివాలయాల స్థాయిలో నమోదు చేయాలని అన్నారు. మంగళవారం మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఈ -శ్రమ్ కార్డు గురించి ఆయా వర్గాల వారికి వాలంటీర్ల ద్వారా అవగాహన కల్పించి ఖచ్చితంగా నమోదు చేయించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ప్రతి సచివాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. అదే విధంగా కొత్తగా ఆధార్ కార్డు కోసం నమోదు, చిరునామాలో మార్పులు చేసుకోవడానికి కూడా ఈనెల 23,24వ తేదీల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ విషయంపైనా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా భారిన పడకుండా క్షేత్రస్థాయిలో పంచాయతీ, ఏఎన్ఎం, సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన చెప్పారు. ప్రతి రోజు ఏఎన్ఎంలు కనీసం రెండు సమస్యలను గుర్తించి ఆ వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి పంచాయతీ సెక్రటరీలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశా నిర్ధేశం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అర్హులందరూ కోవిడ్ ప్రికాషనరీ వ్యాక్సిన్ వేయించుకునేలా వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. నాడు-నేడు రెండో విడత పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చెప్పారు. స్పందన అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. పిటీషన్‌లు రీఓపెన్ కాకుండా క్షేత్రస్థాయి సిబ్బంది పరిశీలిస్తున్న తీరును జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. సర్వీసులు మీ-సేవ ద్వారా కాకుండా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే ప్రజలకు సమర్ధంగా అందించేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్ధన్ ఆలీ, ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి, డ్వామా పీడీ శీనారెడ్డి, సీపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## మూడేళ్ళలో పేదలకు అండగా వైకాపా ప్రభుత్వం పాలన

- వైకాపా కొండపి ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు

కొండపి, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మర్రిపూడి మండలంలోని గార్లపేటలో నిర్విరామంగా జరుగుతుంది. సోమవారం ఉదయం నుండి గార్లపేట వైసీపీ క్యాడర్ మొత్తం వైకాపా కొండపి ఇంచార్జి వరికూటి అశోక్‌బాబుని వెంటబెట్టుకుని ప్రతివీధి, ప్రతి గడప తిరుగుతూ ఈ మూడేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందుతున్న సంక్షేమం, గణాంకాలతో సహా ప్రతి లబ్ధిదారునికి క్షుణ్ణంగా వివరించారు. దేశ చరిత్రలో ఇంత గొప్పగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి ఎవరు లేరని, ఆ ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి వరికూటి అశోక్‌బాబు లబ్ధిదారులకు గడపగడపలో వివరిస్తూ ప్రతి గడప తిరుగుతున్నారు. ఈ కార్యక్రమాన్ని వరికూటితోపాటు మర్రిపూడి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## సైబర్ నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

- ప్రతి ఇన్వెస్టిగేషన్ అధికారి సమర్ధవంతంగా పనిచేయాలి
- జిల్లా ఎస్పీ మలికాగర్గ్

ఒంగోలు క్రైమ్, ఆగస్టు 16, ప్రభాతవార్త

సైబర్ నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కొని, వాటిని త్వరితగతిన చేధించి బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా జిల్లాలోని ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు, టెక్నాలజీ అసిస్టెంట్లతో ఎస్పీ మలికాగర్గ్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇటీవల సైబర్ నేరాలపై ట్రైనింగ్ పొందిన మార్కాపుర సీఐ ఎం.భీమానాయక్, ఐటీ కోర్ ఎస్సై అజయ్‌కుమార్‌లు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు పోలీసు అధికారులు వెంనే స్పందించి ట్రాన్సాక్షన్ వివరాలు, నగదు విలువ, ఐడీ వివరాలు, ఇతర విషయాలు 1930కు కాల్ చేయించి రిజిస్ట్రార చేసినచో వారు వెంటనే స్పందించి బ్యాంకు అధికారుల దృష్టికి నేరగాళ్ల చేతికి పోకుండా అకౌంట్ ఫ్రీజ్ చేయించడం జరుగును. ఎఫ్ఐఆర్ నమోదు తరా ్వత కోర్టు ద్వారా బాధితులకు ఫ్రీజ్ చేసిన నగదును అందించే విధానము, తదితర అంశాలపై అధికారులకు పీపీటీ ప్రెజెంటేషన్ ద్వారా పూర్తి అవగాహన కల్గించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని, దీని వల్ల నేరాలను నివారించే అవకాశం ఉంటుందన్నారు. సైబర్ నేరాల ఫిర్యాదుకు టోల్‌ఫ్రీ నెంబరు 1930 గురించి ప్రజలకు తెలిసేలా ప్రతి పోలీసు స్టేషన్ ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు గుర్తుండేలా క్షేత్రస్థాయిలో మహిళా పోలీసుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్ల సైబర్ నేరాల చేధింపు కీలకంగా పరిణమించిందని, సాంకేతికత పెరుగుతాయని, కావున ప్రతి దర్యాప్తు అధికారి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ నిపుణులైన పోలీసులాగా మారాలని, ప్రతి ఇన్వెస్టిగేషన్ అధికారి సమర్ధవంతంగా పనిచేసి సైబర్ నేరస్థుల ఆటలు కట్టించాలని ఎస్పీ సూచించారు. ఈ వీడియో కాన ఫ్రరెన్స్‌లో ఏఎస్పీ(అడ్మిన్) కే.నాగేశ్వరరావు, డెస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, మార్కాపురం సీఐ భీమానాయక్, ఐటీ కోర్ ఎస్సై కే.అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యాన పంటల నమోదును పరిశీలించిన అధికారి



**మార్టూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
రైతులు సాగు చేసిన ఉద్యాన పంటల నమోదు ప్రక్రియను ఉద్యానశాఖ అధికారి మంగళవారం పరిశీలించారు. మండలంలోని ద్రోణాదు గ్రామంలో ఉద్యానశాఖ సహాయకులతో కలిసి రైతులు సాగు చేసిన బొప్పాయి. కూరగాయ తోటలను పరిశీలించి, పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. 2022 ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా కేంద్రాల్లో ఉద్యాన మరియు వ్యవసాయ సహాయకులు పంట నమోదు కార్య క్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. పంట నమోదు చేసుకోవడం ద్వారా పంట కొనుగోలు, విపత్తుల సమయంలో పంట నష్టపరి హారం, సున్నా వడ్డీ, పంట రుణాలు, వైయస్సార్ ఉచిత బీమాపథకం, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఉద్యానశాఖ ద్వారా అందించే పథకాలకు అర్హులన్నారు. మిరప పండించే రైతులు నాణ్యమైన నారును ఎంపిక చేసుకోవాలన్నారు. అనంతరం ద్రోణాదుల గ్రామంలో షెడ్‌నెట్ నర్సరీల్లో నారు మరియు వ స్త్రాలను పరిశీలించారు.

### పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు సుదర్శన్‌రాజ్



**మార్టూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని ఇసుక దర్శి గ్రామంలో పంటల నమోదు కార్యక్రమాన్ని మార్టూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సుదర్శన్‌రాజ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల నమోదు కార్య క్రమం గత రెండు రోజు క్రితం ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు తప్పని సరిగా సాగు చేస్తున్న పంటలను రైతు భరోసా కేంద్రంలో సంబంధిత అధికారులను సంప్రదించి పంటలను నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, కౌలు రైతులయితే సిసిఆర్‌సి కార్డును దరఖాస్తులతో కలిపి రైతు భరోసా కేంద్రంలో ఇవ్వాలని ఆయన సూచించారు. నమోదు చేసుకున్న రైతులకు ధాన్యం కొనుగోలు, పంట రుణాలు, సున్నా వడ్డీ, వైయస్సార్- పిఎంఎఫ్‌బివై ఉచిత పంటల బీమా, ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 31వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ కిరణ్‌కుమార్, ఎఇఓ మౌలాలి, విఎఎ లూధియా తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ ట్రస్టు నుండి 10 మంది విద్యార్థినిలకు స్కాలర్‌షిప్ పంపిణీ



**అద్దంకి, ఆగస్టు, 16 ప్రభాతవార్త**
స్థానిక ప్రకాశం ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన 10మంది విద్యార్థిలకు ఉల్లాస్ ట్రస్టు నుండి స్కాలర్ షిప్‌లను అందజేశారు. మంగళవారం బాలికల ఉన్నతపాఠశాలలో 9,10, తరగతులకు చెందిన ఐదుగురు చొప్పున 10మంది విద్యార్థినులు ఈ స్కాలర్ షిప్‌లు అందుకున్నారు. ఒక్కొక్కరికి రు.1000/-చొప్పున ట్రస్టుకు చెందిన గోపునారాయణ గుప్తా, ఆధ్వర్యంలో 9వ తరగతికి చెందిన ఎన్ సధ్యారాణి, జి.పూజిత, ఎ.లక్ష్మీపావని, ఎస్‌కె రఫియా, జి. అఖిల, 10వ తరగతికి చెందిన టి.లిఖిత, పి.హేమశ్రీ, ఆర్. ధనలక్ష్మి, ఎస్.కె. ఆశీయా, ఎం. మల్లేశ్వరిలకు ఈ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి. రాఘవులు, విద్యాకమిటీ చైర్మన్ పేరం సుధాకర్‌రెడ్డి, కూరపాటి రామకోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనంలో మొక్కలు నాటిన రోటరీ సభ్యులు



**అద్దంకి , ఆగస్టు, 16 ప్రభాతవార్త**
స్థానిక అంబేద్కర్ భవనంలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ ఆదేశాల మేరకు పర్యవరణ పరిరక్షణలో భాగంగా కొబ్బరి మొక్కలను అంబేద్కర్ భవన ఆవరణలో నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, తమ్మన శ్రీనివాసరావు, ఉబ్బా దేవపాలన, మలాది శ్రీనివాసరావు, మహ్మద్ రఫీ, చామర్తి గురుశేఖర్, కొల్లిపర నాగయ్య, తాళ్లూరు బాబురావు, మన్నం త్రిమూర్తులు, బాచిన పూర్ణచంద్రరావు, పొడపాటి కృష్ణారావు, కరి రామాయ్య, నర్రా శ్రీలక్ష్మిలు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా పుస్తకాలు పంపిణీ



**అద్దంకి , ఆగస్టు, 16 ప్రభాతవార్త**
మండలంలోనిమోదేపల్లి ఎలిమెంటరీ పాఠశాలకు పుట్టంరాజు తాండవ కృష్ణ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం పాఠశాలకు బిరువా, కొన్నిపుస్తకాలను బహుమతిగా అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం, పుట్టంరాజు బుల్లియ్య, రామలక్ష్మమ్మ, చారిట్రబుల్ ట్రస్టు ఆర్థిక సహకరించి, పాఠశాలకు హితోదికంగా సహాకారాన్ని అందిస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రోటరీ క్లబ్‌లోని ప్రతి రోటేరియన్ తమ పుట్టిన రోజులను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాకరించాలని సూచించారు. సుమారు 5వేల రూపాయల విలువ కలిగిన బిరువాతోపాటు 2500 విలువ కలిగిన పుస్తకాలు అంటే దినచర్య పుస్తకాలు వేమన శతన పుస్తకాలు, వ్రాత ప్యెడ్స్, కౌల చిత్రపటాలు, పలకలు, శ్రీరామచంద్రమూర్తి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.పోలిరెడ్డి, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, తమ్మన శ్రీనివాసరావు, మలాది నాగరాజు, మహ్మద్ రఫీ, అలహరి శ్రీహరి, కొల్లా భువనేశ్వరి, కొల్లా పవన్, కొల్లిపర నాగయ్య, వి. ఆంజనేయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి. లక్ష్మయ్య , పెద్దన్న తదితరులు ఉన్నారు.

## విధిగా ఈ పంటను నమోదు చేసుకోవాలి



**అద్దంకి ,ఆగస్టు, 16 ప్రభాతవార్త**
ప్రతి రైతు తాము సాగుచేసిన పంటల వివరాలను ఈపంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు కె. ధన్‌రాజ్ సూచించారు. మంగళవారం మండలంలోని సింగరకొండ పాలెంలో ఎడిఎ, ఎ.ఓ. వెంకట కృష్ణతో కలసి రైతులు సాగుచేసిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ కె. ధనరాజ్ రైతులతో మాట్లాడుతూ ఈపంట నమోదు తప్పని సరిగా చేసుకోవాలని, పొలానికి సంబంధించిన సర్వేనెం. ఆ పొలంలో ఎ పంట సాగుచేసామో నమోదు చేయించుకోని వ్యవసాయశాఖ వారి నుండి పత్రాన్ని పొందాలని, ఆయన సూచించారు. వేసిన పంట వర్షాధారమా, లేక నీటి వసతి వున్నదా, అనే విషయాలని కూడ నమోదు చేసుకోవాలని, ఆదే సమయంలో ఈకెవైసి చేయించుకొని రైతు తన వ్రేలిముద్రను వేయాలని ఆయన సూచించారు. దీని వలన రైతులకు పకృతి వైపరీత్యలవలన ఏర్పడే పంట నష్టాలకు భీమా, సున్నా వడ్డీ, పంట నష్టపరిహారం, గిట్టుబాటుధర రైతు బరోసా వంటి పథకాలు రైతుకు అందుబాటులోకి వస్తాయని, ఆయన సూచించారు. ఈ పరిశీలనలో ఎ.ఇ.ఓ. కోటేశ్వరరావు, వీఎఎ సాయిబాబు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



**లింగసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని చిన్నపవని- ముత్యాలపాడు సచివాలయాలను ఎంపీడీఓ కే.శ్రీనివాసులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలన్నారు.

## పెండ్లి కుమార్తెను ఆశీర్వదించిన ఇంటూరి



**లింగసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త**
లింగసముద్రం మండలం అంగిరేకుల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ముప్పరాజు వెంకటేశ్వర్లు కుమార్తె పావని వివాహం సందర్భంగా మంగళవారం ఆత్మీయ విందు కార్యక్రమం జరిగింది. టీడీపీ కందుకూరు నియోజకవర్గ ఇంఛార్జీ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై పెండ్లి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శిఖకొల్లు బాబు, స్థానిక నాయకులు అల్లం సుబ్బారావు, ముప్పరాజు మురళి, అల్లం మాధవ, మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నాయకులు కామినేని ప్రసాదు, గొర్రెపాటి సాంబయ్య, బోయినపల్లి వెంకటేశ్వర్లు, సోంపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం

### - దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్





**ముండ్లమూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలం పోలవరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ ఇంఛార్జి మద్దిశెట్టి వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన అంశాలలో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, యువతకు ఉపాధి, వైఎస్సార్ ఆసరా అనేక సంక్షేమ పతకాలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా అండగా నిలవాలని అన్నారు. జగన్ అన్న ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. గ్రామంలో చిన్నచిన్న సమస్యలు అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ప్రజల సమస్యలు పెండింగ్ ఏమి ఉండకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామ నాయకులు, మండల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## చూడచక్కని గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**దర్శి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
దర్శి మండలం శామంతపూడి గ్రామాన్ని చూడచక్కని గ్రామంగా తీర్చిదిద్దాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఏవీవీ ఉపేంద్రకుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుసుమ కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి శోభన్‌బాబు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం జగనన్న స్వచ్ఛ సంకల్పం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**దర్శి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా దర్శి నగర పంచాయతీ ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా దర్శి-3 సచివాలయం మొదటి బహుమతికి రూ.10వేలు నగదు, మెమోంటో, దర్శి-5 సచివాలయంకు రెండో బహుమతి రూ.5వేలు మెమోంటో, క్రికెట్ పోటీల్లో పాల్గొన్న అన్ని టీమ్స్‌కు మెమోంటోను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమీషనర్ మంజునాథగౌడ్, కౌన్సిలర్లు, టీమ్స్ పాల్గొన్నారు.

## రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

### - ఏవో బాలకృష్ణనాయక్



**దర్శి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఖరీఫ్ పంట కాలమునందు పంట సాగు చేసిన రైతు సోదరులకు మండల వ్యవసాయాధికారి వి.బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో పంట నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సోదరులకు పంట నమోదు యొక్క ప్రాముఖ్యతను మండల వ్యవసాయాధికారి వివరించారు. రైతు సోదరులు పంట నమోదు చేసుకొనుట వలన రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, పెరుగు మందులు, ఎరువులు కొనుగోలు సులభం అవుతుందిన, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటకు సంబంధించిన నష్టాలకు పరిహారం అందజేయుట, ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ బ్యాంకుల నందు సున్నా వడ్డీ పంట రుణాలు, ఇతరత్ర వ్యవసాయశాఖ తరుపున వ్వు లబ్దిలను పొందవచ్చని తెలియజేశారు. కౌలు సాగు చేసే రైతు సోదరులు గ్రామ రెవెన్యూ అధికారి వద్ద కౌలు కార్డు పొందాలని తెలియజేశారు పంట నమోదు గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వే సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు పట్టుపరిశ్రమ శాఖ సహాయకులు, ఎంపీఈఓలు, జాయింట్ ఆజమాయిషీ ద్వారా ఖచ్చితంగా పంట నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

**అద్దంకి ,ఆగష్టు, 15 ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ బుధవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధి కుక్కపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9.30గంటలకు, గురిజేపల్లి, 11.00గంటలకు కుంకుపాడు, 11.30గంటలకు అద్దంకిలోని కామేపల్లి కళ్యాణమండపం, 12.00గంటలకు బొల్లవరప్పాడులో జరిగే వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్యే రవికుమార్ పాల్గొంటారని ఆయన తెలిపారు.

## చెడు వ్యసనాల కారణంగా యువకుడు ఆత్మహత్య



**కొండపి, ఆగష్టు 16, ప్రభాతవార్త**
కొండపి మండలంలోని జాళ్ళపాలెం గ్రామంలో చెడువ్యసనాలకు అలవాటు పడి ఆత్మహత్యకు పాల్పడ్డ ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. కొండపి ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. జాళ్లపాలెం గ్రామానికి చెందిన ముదిరెడ్డి వెంకట సాయికుమార్‌రెడ్డి(18) చెడు వ్యసనాలకు అలవాటు పడి అనారోగ్య సమస్యలు రావడంతో మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గుర్తించి కొండపి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికి మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని తండ్రి బాలకోటిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండపి ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఒంగోలు-మార్కాపురం రహదారిపై రాస్తారోకో



**కొనకనమిట్ల,ప్రభాతవార్త**
మండలకేంద్రమైన కొనకనమిట్ల స్టేషన్‌పల్లెకు నీటి సరఫరా లేకపోవడంపై ఆ ప్రా ంతవాసులు ఒంగోలు-మార్కాపురం రహదారిపై మంగళవారం రాస్తారోకో నిర్వహించారు.రెండు వారాల క్రితం డీఫ్ మోటారు చెడిపోయినప్పటికీ ఇప్పటికీ మరామ్మత్తుల బకు నోచుకపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రాస్తారోకో సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనా కారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.తమకు నీళ్ళు సరఫరా చేసేంత వరకు ఆందోళన విరమించబోమని భీష్మించారు.పోలీసులు అధికారులతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చారు.దీంతో ఆందోళన కారులు రాస్తారోకోను విరమించారు.అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి చొరవతో ముమ్మాయిపాలెంకు ఆర్టీసి బస్సు సౌకర్యం



**కొనకనమిట్ల,ప్రభాతవార్త**
మండలంలోని మునగపాడు పంచాయతీ ముమ్మాయిపాలెంకు బస్సు సౌకర్యం లేకపోవడం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కెపి నాగార్జునరెడ్డికి సర్పంచ్ సిద్దాబీనబీ, విధ్యార్థులు విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కెపి పొదిలి డిపో మేనేజర్ సుందర్‌రావుతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు.దొనకొండ మండలం తెల్లపాడు ఉన్నపత పాఠశాలకు ముమ్మాయిపాలెం,బసాపురం గ్రామాల నుండి విద్యార్థులు గతంలో నడిచి పోయి పలు ఇబ్బందులకు గురయ్యేవారు.ఆయా గ్రామాల విద్యార్థుల బాధలను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి బస్సు సౌకర్యం కల్పించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు,ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా విజయ గణపతి వార్షికోత్సవాలు





**ఒంగోలు కల్చరల్, ఆగష్టు 16, ప్రభాతవార్త**
స్థానిక శ్రీనగర్ కాలనీలో వెలసియున్న విజయ గణపతి దేవస్థానంలో ఐదో వార్షికోత్సవ సందర్భంగా ఆలయ అర్చక స్వామి విశేషంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం గణపతికి వివిధ రకాల పూలతో పుష్పాలంకరణ గావించి నవహారతులతో భక్తులకు స్వామిదర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 10గం.లకు గణపతి హోమం, విమాన శిఖరానికి కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చక స్వాములు తీర్థప్రసాదాలు ఇచ్చి వారికి వేద ఆశీర్వచనం చేశారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్ ఎరిక్షన్‌బాబుదే

### - అనుమానాలే వద్దు.. కలిసికట్టుగా పనిచేద్దాం - ఎరిక్షన్‌బాబు విజయానికి కృషి చేద్దాం

### - వై.పాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు





**పెద్దదోర్నాల, ఆగష్టు 16, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్ గూడూరి ఎరిక్షన్‌బాబుదే అని, నియోజకవర్గంలోని నాయకులకు,కార్యకర్తలకు, అబిమానులకు ఎటువంటి అనుమానాలు వద్దని కలసికట్టుగా పనిచేసి గూడూరి ఎరిక్షన్‌బాబును భారీమెజార్టీతో గెలుపించుకుందామని టీడీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రకటించారు. పెద్దదోర్నాల మండలం బలిజేపల్లి ప్రాంతం టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి పొలాల గార్డెన్‌లో మంగళవారం క్లష్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం టీడీపీఇంఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి అధ్యక్షత వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో గూడూరి ఎరిక్షన్‌బాబు పట్ల కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు నమ్మవద్దని యర్రగొండపాలెం అభ్యర్థి టిక్కెట్ గూడూరి ఎరిక్షన్‌బాబుకే కేటాయించడం జరిగిందని తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పరిశీలకులు బీసీ జనార్ధన్‌రెడ్డి కూడా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టిక్కెట్ గూడూరి ఎరిక్షన్‌బాబునే ప్రకటించడం జరిగిందని, తాను కూడా గూడూరి ఎరిక్షన్‌బాబునే ప్రకటిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో బాదుడే బాదుడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని రెండో స్థానంలో ఉండే విధంగా గూడూరి ఎరిక్షన్‌బాబు కృషి చేశారని అభినందించారు. యర్రగొండపాలెం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు దూసుకెళ్తున్నాడని అన్నారు. మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్‌తో ఒరిగింది ఏమి లేని దుయ్యబట్టారు. అవినీతి అక్రమాలతో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కూరుకుపోయిందని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో హడావుడిగా వచ్చే వారికి కాకుండా పార్టీని కనిపెట్టుకుని పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మధ్యనే ఉంటున్న గూడూరి ఎరిక్షన్‌బాబుకే టిక్కెట్ ఇవ్వాలని తీర్మాణం చేయడం జరిగింది. ఆరు నూరైనా పార్టీ టికెట్ మాత్రం గూడూరి ఎరిక్షన్‌బాబుకే ఇవ్వడం జరుగుతుందని నియోజకవర్గ టీడీపీ పార్టీ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కేరళ మల్లారెడ్డి, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు షేక్ మాబు, రైతు సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జడి లక్ష్మయ్య, టీడీపీ సీనియర్ నాయకులు రావిక్రింది సుబ్బరత్నం, బట్టు సుధాకర్‌రెడ్డి, దొడ్డ శేషాద్రి, గుండారెడ్డి, వెంగళరెడ్డి, ఈదర మల్లయ్య, తంగిరాల చెన్నారెడ్డి, కళ్లె రవి, దేసు నాగేంద్రబాబు, ఎక్కంటి పోలిరెడ్డి, దొద్దుల రామకృష్ణయ్య, తాతిరెడ్డి నారాయణరెడ్డి, ఎలకపాటి చెంచయ్య, చాట్ల ఏసులు, తిమ్మాపురం కాశీరత్నం, పూర్ణకంటి గాలిబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పొదిలి పట్టణ ప్రజలకు వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలి


### - నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కందుల

### - ఖాళీ బిందెలతో నిరన వ్యక్తం చేసిన టీడీపి నాయకులు,మహిళలు



**పొదిలిటౌన్,ప్రభాతవార్త**
గత 16 రోజుల నుండి సాగర్ జలాలు విడుదల చేయకపోవడంతో పట్టణ ప్రజలుత్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నాగార్జునరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగ్లవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన ధర్నా కార్యక్రమం చేపట్టారు.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ కనీసం ప్రజలు త్రాగడానికి నీరు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగడానికి నీళ్ళు లేక దర్శి,రాజంపల్లి గ్రామాలకు ప్రజలు ఆటోల్లో వెళ్ళి సాగర్ జలాలను తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.పొదిలి పట్టణానికి గత 16 రోజుల నుండి సాగర్ జలాలు విడుల కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కాంట్రాక్టర్లు,అధికారులకు ఎందుకు కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు.వెంటనే సాగర్ జలాలు విడుదల చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్‌కు పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను ఆయన వివరించారు.అందుకు స్పందించిన కమీషనర్ రేపటి నుండి సాగర్ జలాలు పట్టణానికి సరఫరా చేస్తామని పట్టణ ప్రజలకు హామీనిచ్చారు.కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పొల్లా నరసింహారావు,ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్,జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ పప్పుగౌస్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు,శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,కొండాయపాలెం సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావు,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు,టిడిపి జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,లీగల్‌సెల్ కార్యదర్శి షేక్ షబ్బీర్,మాజీ ఎంపిటిసీలుడాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు, మైనార్టీ నాయకులుషేక్ మౌలాలీ,షేక్ మంగాపురం ఖాశిం,ఖలీనాయక్,షేక్ షహనాజ్‌బేం,షేక్ యాసిన్,ముల్లాఖయ్యుం,షేక్ సందానీ,పంచాయతీ జిలానీ,షేక్ యాసిన్ ,కుంచేపల్లి నాయకులు బాదం రవి,ఎస్సీ సెల్ నాయకులు తాగూర్ నాగేశ్వరరావు,ముని శ్రీను,రోళ్ళ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగ పరిరక్షణ కోసం జీబుజాతా ఉలవపాడులో ప్రారంభం



**ఉలవపాడురూరల్, ఆగష్టు 16, ప్రభాతవార్త**
వ్యవసాయ రంగ పరిరక్షణ కోస ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ ర్యంలో మంగళవారం అనగా 16వ తేదీ నుండి 21వరకు నెల్లూరు జిల్లా లో జరుగుతున్న జీబుజాతాను ఉదయం 11గం.లకు ఉలవపాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అద్యక్షులు దడాల సుబ్బారావు ప్రారంభించారు. సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అనేక మంది కమీషన్లు నిష్ణాతులు చెప్పిన విధంగా పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ ్బంది పెట్టేమోటార్లకు మీటర్లను బిగించే విధానం రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి 200 రోజుల పని, రూ.600 కూలి ఇవ్వాలనిడిమాండ్ చేశారు. వలసలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కౌలు రైతులకు రక్షణ కల్పించే దిశగా చట్టం అమలు చేయాలని కోరారు. ఉలవపాడులో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమస్యల సాధనకు ఈనెల 22న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు తరలి రావాలని ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా అద్యక్షులు ఎం.పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటరాజు, జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య, సీఐటీయు జిల్లా కార్యదర్శి జీవీబీ కుమార్, వ్యకాస జిల్లా నాయకులు ఎం.సభాను, ఎండీ రాయుడు, సీఐటీయు మండల అధ్యక్షులు ఎస్‌డి గౌస్‌భాషా, నాయకులు ఎస్‌డి జీర్, డి.కోటేశ్వరరావు, వ్యకాస ఉలవపాడు మండల నాయకులు కత్తి సుజాత, వై.నాగార్జున, కేవీపీఎస్ నాయకులు ఎస్.మాచర్లరావు, ఐద్వా కార్యదర్శి శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ ఫలాలు - బాచిన కృష్ణచైతన్య

## - ఆంధ్రప్రదేశ్ పథకాల అమలులో దేశంలో నంబర్ -1

## - అద్దంకి మండలం చక్రాయపాలెంలో కృష్ణచైతన్యకు ఘనస్వాగతం




**అద్దంకిరూరల్ ,ఆగస్టు 16 ,ప్రభాతవార్త**
అర్హత గలిగిన పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కరూ గడప దాటకుండా గడప గడగడపకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డికే దక్కిందని పథకాలను కరోనాలాంటి మహమ్మారితో ప్రపంచం తల్లకిందులైనా ఆంధ్రప్రధేశ్ లో సంక్షేమ క్యాలెండర్ ప్రకారం అమలు చేసిన పథకాల అమలులలో దేశంలోనే రాష్ట్ర నంబర్‌వన్‌గా నిలచిందని రాష్ట్ర శాప్ నెట్‌చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. అద్దంకి మండలం చక్రాయపాలెం సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మొదటిరోజు మంగళవారం రాష్ట్ర శాప్ నెట్‌చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్యకు స్థానిక నాయకులు దుశ్శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు.చక్రాయపాలెంగ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో కృష్ణచైతన్య అధికారులు పార్టీ నేతలతో కలసి గడప గడడపకు వెళ్ళి వారికి ఇప్పటివరకు సంక్షేమ పథకాలద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ ఎన్నికల మేనిఫెస్టోను మాటతప్పకుండా మడమ తిప్పకుండా అమలు చేసిచూపిస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డికి మనమందరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. .ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మానస పుత్రిక సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాదిమందికిఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించడమే కాకుండా వారి ఉద్యోగాలను శాస్వత ఉద్యోగాలుగా ఆడినమాటతప్పకుండా చేసి చూపించిన ఘనతకూడా ముఖ్యమంత్రి జగన్‌కు దక్కిందన్నారు.గడప గడడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన కృష్ణచైతన్యను పూలదండలతో మహిళలు అపూర్వ ఆదరణచూపారు.గత మూడేళ్లగా తాము గడడప దాటకుండానే సచివాలయ వాలంటీర్లద్వారా సంక్షేమపలాలు అందాయని వారు షంతోషం వ్యక్తపరిచారు.ఆయా కుటుంబాల్లో అర్హతగలిగి కూడా నవరత్నాలలో లబ్ధిచేకూరని వారి వివరాలు నమోదు చేసుకుంటూ పర్యటించడం పట్ల ప్రజలు నేరుగా ప్రభుత్వమే తమ ఇంటి గడపకు వచ్చినట్లుందని ఆనందం వ్యక్తపరిచారు.ఆ కార్యక్రమంలో అద్దంకి నియోజవర్గ యువజన అధ్యక్షులు అవిశన ప్రభాకరరెడ్డి, మల్లిపెద్ది రాంబాబు మరియు మండల, గ్రామ పార్టీనేతలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందిస్తున్న సర్పంచ్

**వలేటివారిపాలెం ఆగస్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని చుండిలో ఇటీవల చుండి లక్ష్మయ్య (37) అనారోగ్యంతోనూ,ముతకని నరసింహం (35) గుండెపోటుతోనూ మృతి చెందారు.వీరి కుటుంబాలను ఆదుకొనెందుకు గానూ ప్రభుత్వం వైఎస్సార్ భీమా మంజూరు ద్వారా ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందచేయనున్నట్లు సర్పంచ్ సతీష్ తెలిపారు.ప్రస్తుతం మట్టి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున మృతుల వారసులు లక్ష్మమ్మ,కిష్టమ్మలకు సర్పంచ్ సతీష్



చేతులుమీదుగా మంగళవారం అందచేశారు.మిగిలిన సొమ్మువారసులబ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్‌తెలిపారు. పలువురు పాల్గొన్నారు.

# వైసీపీలోకి 8 కుటుంబాలు



**వలేటివారిపాలెం ఆగస్టు 16,ప్రభాతవార్త**
మండలంలోని అంకభూపాలపురంలో మంగళవారం 8 కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీలో చేరినట్లు ప్రకటించారు.ఈ మేరకు పెగడా బలరామయ్య, పెగడా మాల కొండయ్య తదితరులు కందుకూరులో శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ మేరకు ఆయన వైసీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు బాపతు మాలకొండారెడ్డి, పల్లాల వెంకటేశ్వర్లు, తిరపతరెడ్డి, పెగడా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# తెలుగుదేశంపార్టీ - ఎగిరిన జెండా

**వలేటివారిపాలెం ఆగస్టు 16, ప్రభాతవార్త**
వలేటివారిపాలెంలోని టీడీపీ కార్యాలయం లో సోమవారం 75వ స్వాతంత్రదినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆ పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన జాతీయనేతల సమైక్యతావాదమే నేటి స్వాతంత్రపలాలకు మూలకారణమని లాయర్ శ్రీనివాస్ అన్నారు. ప్రజలంతా జాతీయబావాన్ని అలవరుచుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో



అడ్వకేట్స్ వలేటి శ్రీధర్‌నాయుడు, పి.శ్రీనివాస్, టీడీపీ నేతలు వలేటి నరిసింహం, గుతా కొండయ్య,కాకుమాని ఆంజనేయులు, వలేటి యలమందల మహేష్, కాకుమానిక హర్ష, బక్కముంతల మాల్యాద్రి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## దాతల ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పంపిణీ

**సంతనూతలపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మద్దిపాడుమండలం ఇనమనమెల్లూరు గ్రామంలో గల హైస్కూల్ నందు ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షలు, 6నుండి 9వరకు గల తరగతుల్లో అధికమార్కులు సాధించిన విద్యారు ్థలకు గ్రామానికి చెందిన నగదును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇనమన మెల్లూరు హైస్కూల్ హెచ్‌ఎం వసుంధరాదేవి



అద్యక్షత వహించారు. పదో తరగతి నందు అత్యధిక మార్కులు సాధించిన వై.సింధు, ఆర్.రాబిన్, శేషమ్మలకు గ్రామానికి చెందిన వాకా మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు నాగిరెడ్డి రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలను పంపిణీ చేశారు. అదే విధంగా 6 నుండి 9తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన వి.బసివిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె, అల్లుడు విజయలక్ష్మీ, సుధాకర్‌రెడ్డిలు నగదును అందజేశారు. గతేడాది చదివిన వారిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులైన డీవీ రమణారెడ్డి, డి.నరేంద్రరెడ్డిలు 23వేలను పంపిణీ చేశారు. గ్రామస్తులు సైన్సు ల్యాబ్ పరికరాల నిమిత్తం వాటి కొనగోలు కొరకు రూ.40వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. దాతలను ఘనంగా సత్కరించారు.

## వృద్ధాగా పోతున్న నీరు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కొత్తపట్నం ,ఆగస్టు 16,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కొత్తపట్నంలోని నూతనంగా నిర్మిస్తున్నటు వంటి జగనన్న కాలనీలో నీటి ట్యాంకులు నిర్మించారు. అయితే వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో కుళాయిలు సరిగా లేక నీరు వృద్ధాగా పోతున్నది. దీంతో ప్రజలు గృహాలు నిర్మించుకోవడానికి వాటర్ క్యూరింగ్ చేసుకోడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు దీనిపై స్పందించి నీటి కుళాయిలు మరమ్మత్తులు చేసి



వృద్ధాగా పోతున్న నీటిని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**చిన్నగంజాం, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని పల్లెపాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పర్చూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త రావి రామనాధంబాబు, గ్రామంలో ప్రతి గడపగడపకు ప్రజలకు వద్దకు వెళ్ళి, సంక్షేమ పతకాలు వస్తున్నాయా, వాలంటీర్లు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఇంటి ఇంటికి వచ్చి సంక్షేమ పథకాల యొక్క వివరాలు తెలియజేస్తున్నారా అని గ్రాస్తులను వివరాలను అడిగి తెలుసుకుంటూ ప్రతి ఇంటికి అమలైన సంక్షేమ పతకాలను, జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. మత్స్యకారుల సంక్షేమం కొరకు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. మండల వైసీపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రావి రామనాధంబాబు ప్రజలతో మమేకమై వారితో కలిసి మాట్లాడుతూ గత ప్రభుత్వంనకు, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా మధ్యవర్తి లేకుండా లంచాలు లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ ఫథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రజలకు వివరించడం జరిగిది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోమట్ల అంకమ్మరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అశోది బ్రహ్మానందరెడ్డి, పల్లెపాలెం సర్పంచ్ సైకం మణి, మండల బీసీసెల్ అధ్యక్షులు వాటుపల్లి ప్రసాద్, సైకం వెంకటరావు, కోమట్ల కోదండరామిరెడ్డి, అక్కల రామకృష్ణారెడ్డి, నల్లమాపు సుబ్బారెడ్డి, కుక్కల రమణారెడ్డి, అశోది నారపరెడ్డిలు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురష్కారం అందజేత

**చిన్నగంజాం, ఆగష్టు 16, ప్రభాతవార్త**
ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా సోమవారం మండలంలోని కడవకుదురు జిల్లా పరిషత్ పాఠశాల నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు బి.ప్రసన్న ఆధ్వర్యంలో కడవకుదురు సర్పంచ్ గొల్లమూరి శివకుమారి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదో తరగతి నందు ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు



పురష్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ జి.రామకృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు గొల్లమూరి రాజగోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారులైన గొల్లమూరి నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డిలు రూ.15వేలు రూపాయలు విద్యార్థులకు అందజేశారు. అలాగే రామిశెట్టి కోటేశ్వరరావు జ్ఞాపకార్థంగా వారి కుమారులు రామిశెట్టి రాఘవరావు మొదటి ఐదుగురు విద్యారుధలకు రూ.20వేలు ఇచ్చారు. పొట్టి గురవయ్య పొట్టి వెంకటేవ్వర్లు సుశీల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు చీరాలలో మెడికల్ షాపు నిర్వహిస్తున్న పొట్టి శ్రీనివాసరావు 5వేలు బహుమతి బహుకరించారు. ఈ కార్యక్రమంలో పీడీ దేవాభిక్షం, నక్కల నారాయణ, వడ్లమూడి సుబ్బారావు, తోట శ్రీనివాసరావు, అంకమ్మరావు, వెంటకేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

# సచివాలయ అధికారులతో సమీక్ష సమావేశం

**చిన్నగంజాం, ఆగష్టు 16, ప్రభాతవార్త**
మంగళవారం మండల అబివృద్ధి కార్యాలయం సమావేశ మందిరం నందు మండల ఎంపీడీఓ విజయలక్ష్మి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లతో సచివాలయ సర్వీసులు, అబివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ సచివాలయ



అబివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు డిఏలు, వేల్పర్ పాత్ర కీలకమన్నారు. లబ్ధిదారులు అందిస్తున్న సేవలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అర్జీలు పెండింగ్ ఉండరాదన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ స్వరూపారాణి, సెక్రటరీలు, వెలే ్ఫర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**చిన్నగంజాం, ఆగష్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని మున్నంవారిపాలెం ప్రాదమిక పాఠశాలోల మంగళవారం ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాతల సహకారంతో 1నుండి 5వ తరగతి వరకు చదివే బాల బాలికలందరికి ఒక్కొక్కరికి 4 నోట్ పుస్తకాలు చొప్పున రూ.10వేలు విలువ చేసే 360 నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఒక విద్యాభిమాని అయిన దాత ద్వారా సేకరించిన పది వేల రూపాయలను పిల్లలకు కావాల్సిన నోట్ పుస్తకాలను తెచ్చి పంపిణీ చేయడం జరిగింది. ఆ దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు సిద్ధం నాగమల్లేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దాతలు ఇచ్చే సహాయ సహకారాలు సద్వినియోగం చేసుకుని మంచిగా చదవాలని ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు బాలబాలికలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.హిమపంతేశ ్వరి, నాగకుమారిలు పాల్గొన్నారు.

# ఉత్తమ హోంగార్డుగా ఏడుకొండలు



**దర్శి, ఆగష్టు 16, ప్రభాతవార్త**
దర్శి పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న దేవవరపు ఏడుకొండలుకి 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ హోంగార్డు అవార్డును కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఇంచార్జి మంత్రి మెరువ నాగార్జున, ఎస్పీ మలికాగర్గ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఏడుకొండలకు అభినందనలు తెలిపారు.

# ఎస్సై శ్రీనివాసరావును సన్మానించిన పెద్దదోర్నాల పాస్టర్లు

**పెద్దదోర్నాల, ఆగష్టు 16, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండల క్రిస్టియన్స్ ఇవాంజిలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో పాస్టర్లు నూతన ఎస్సై ఎం.శ్రీనివాసరావును కలిసి అభినందనలు తెలిపి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో దేవుడు ఎస్సై శ్రీనివాస



రావుకు సకల ఆశీర్వాదాలు కలుగజేయాలని పాస్టర్ల సంఘం అడ్వైజర్ డీపీ యేసయ్య, గౌరవ అధ ఓఉలు పాస్టర్ బొప్పూరి ప్రభుదాసు ఆకాంక్షించారు. మండల పాస్టర్ల సంఘం అధ్యక్షులు తంగిరాల యాకోబు మాట్లాడుతూ తండ్రి అయిన దేవుని ప్రేమ కుమారుడైన యేసుక్రీస్తు కృప పరిశుద్ధాత్ముని దీవెనలు కలుగును గాకా అని ఆశీర్వచనం చేశారు. ఎస్సైమాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో



నడిపించుటకు పాస్టర్లు తమవంతు కృషిచేయాలని కోరుతూ అందరికిఅందుబాటులో ఉంటానని తెలిపారు.ఈకార్యక్రమంలో పాస్టర్ల సంఘం కార్యదర్శి దర్శనం యోహాను, డి.యోబు, తంగిరాల సురేష , మాండ్ల వెంకటేశ్వర్లు (యోహాను),పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న శాస్త్రవేత్త రాజేష్‌చౌదరి



**దర్శి, ఆగష్టు 16, ప్రభాతవార్త**
దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ ఎల్ రాజేష్‌చౌదరికి సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ ఉత్తమ వ్యవసాయ శాస్త్రవేత్త అవార్డును సోమవారం ఒంగోలులో జరిగిన అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దర్శి వ్యవసాయ పరిశోదన కేంద్రం సైంటిస్ట్ ప్రిన్సిపాల్ అండ్ హెడ్ డాక్టర్ సంక భారతి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కాశి విశ్వనాథ్, విద్యాసాగర్, జూపల్లి కోటేశ్వరరావు, మౌనిక, ప్రియాంక, కాంట్రాక్టు ఉద్యోగులు, ఏఆర్‌ఎస్ సిబ్బంది ఉన్నారు.

# ఉత్తమ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా చెన్నయ్య

**దర్శి, ఆగష్టు 16, ప్రభాతవార్త**
ఉత్తమ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా చెన్నయ్య అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం డివిజన్ ఫారెస్టు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఈ అవార్డును డివిజన్ ఫారెస్టు ఆఫీసర్ విగ్నేష్ అప్ప ఐఎఫ్ఎస్ వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బంది చెన్నయ్యను అభినందించారు.



## మాజీ వైస్ ఎంపీపీ ఖాజాకు మాజీ ఎమ్మెల్యే విజయకుమార్ ఘననివాళ్లు

**సంతనూతలపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని గుడిపాడులో మృతిచెందిన మాజీ వైస్ ఎంపీపీ ఖాజా శ్రీనివాసరెడ్డి మృతి టీడీపీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని గుడిపాడు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ ఖాజా శ్రీనివాసరెడ్డి(46) అనారోగ్యంతో



మృతిచెందారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్, మండల టీడీపీఅధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘననివాళ్లులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమతమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదాల అనిత-రమేష్, మాజీ సర్పంచ్ ఎస్సీసెల్ బాపట్లపార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆర్.అంకారావు, టీడీపీ బాపట్ల పార్లమెంటు కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి, మాజీ ఎంపీటీసీ బి.నాగమల్లేశ్వరి, టీఎన్ఎస్ఎఫ మండల అధ్యక్షులు పి.సందీప్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి, టీడీపీ నాయకులు బొమ్మినేని సుబ్బారావు, బొడ్డు శంకర్, అబ్బూరి శ్రీనివాసరావు, వీరరాఘవులు, పరుసురామిరెడ్డి, జి.సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, పి.సాంబశివరావు తదితరులు శ్రీనివాసరెడ్డికి ఘననివాళ్లుర్పించిన వారిలో ఉన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డికి జడ్పీటీసీ రవణమ్మ ఘననివాళ్లు

**సంతనూతపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త**
మాజీ వైస్ ఎంపీపీ ఖాజా శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో మృతిచెందడంతో మంగళవారం మండలంలోని గుడిపాడు గ్రామంలో మండల జడ్పీటీసీ దుంపా రవణమ్మ, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, గుడిపాడు ఎంపీటీసీ టి.సుజాత తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళ్లులర్పించారు. శ్రీనివాసరెడ్డి గుంటూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. మంగళవారం శ్రీనివాసరెడ్డి స్వగృహంలో అంత్యక్రియలు నిర్వహించారు. సిండికేట్ రైతు సొసైటీ అధ్యక్షులు దుంపా యలమందారెడ్డి, వైసీపీ నాయకులు టి.శేషిరెడ్డి, ఆంజేనేయులు తదితరులు శ్రీనివాసరెడ్డికి ఘననివాళ్లులర్పించిన వారిలో ఉన్నారు.

# గొర్రెలకు, మేకలకు ఉచిత వైద్యశిబిరం

**సంతనూతలపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త**
మద్దిపాడు మండలం ఇనమనమెల్లూరు గ్రామంలో దొడ్డవరప్పాడు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును తాపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మద్దిపాడు ఎంపీపీ వి.అరుణ కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఏడీ పి.రామారావు, ఇనమన మెల్లూరు సర్పంచ్ ఏ.ఏడుకొండలు, ఎంపీటీసీ వి.కోటిరెడ్డి, దొడ్డవరప్పాడు పశువైద్యాధికారిణి సి.మాధవి, పశువైద్య సిబ్బంది కోటేశ్వరరావు,



వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఉచిత పశువైద్యశిబిరాన్ని గొర్రెలు, మేకల పోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అరుణకోటిరెడ్డి,మాధవిలు కోరారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పాయ్ వర్ధంతి

**కొత్తపట్నం ,ఆగష్టు 16,ప్రభాతవార్త**
మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పాయ్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన కొత్తపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు నాటారు సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మన మాజీ ప్రధాపమంత్రి వాజ్‌పాయ్ గొప్ప కవి ,అభ్యుదయవాది అని అపర బీష్ములు అని ఆయన కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పి.సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి చిన్ని రాములు ,ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి , సిహెచ్ పోతురాజు ,పి.నాంచార్లు ,తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్‌ఫిల్మ్ పోటీల్లో జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలుగా నిలిచిన 12వ సచివాలయ సిబ్బంది

కనిగిరి రూరల్, ఆగష్టు 16, ప్రభాతవార్త



ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన షార్ట్ ఫిల్మ్ పోటీల్లో కనిగిరి గార్లపేట రోడ్డులో గల 12వ సచివాలయ సిబ్బంది జిల్లా స్థాయి అవార్డు అందుకోవడం జరిగింది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 12వ సచివాలయ సిబ్బంది అయిన అడ్మిన్‌ఫిరోజ్, విద్యాశాఖ సెక్రటరీ రసూల్, వెల్ఫేర్ సెక్రటరీ సురేష్, యామినిటి సెక్రటరీ సువర్ణ, ప్రణాళిక సెక్రటరీ ఖాదర్, రెవెన్యూ సెక్రటరి నాగేశ్వరరావు, మహిళా పోలీసు కరీమున్నీసాలు 75వ స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాగంగా ఒంగోలులో కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా జిల్లా స్థాయి అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ కార్యాలయం కమీషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కనిగిరి 12వ సచివాలయ సిబ్బంది ఈ అవార్డును అందుకోవడం గర్వకారణమని సభాముఖంగా వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ లావణ్య, 20వ వార్డు కౌన్సిలర్ దీప, వైసీపీ నాయకులు పసుపులేటి అరుణాదర్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు : ఎంపీపీ

కొమరోలు, ఆగష్టు 16, ప్రభాతవార్త



విద్యార్థుల విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని కొమరోలు మండల ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. కొమరోలులోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండలంలోని సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లతో ఎంపీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని, టిఫిన్ అందించాలని తెలిపారు. భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. విద్యార్థులుండే హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచాలని, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని తెలిపారు. విద్యార్థుల చదువుపైన దృష్టి సారించే విధంగా చూడాలని, పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు.

## యోగా టీచర్ నారాయణరెడ్డికి సత్కారం

గిద్దలూరు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త



ఆజాదీ కా అమృతోత్సవ్‌లో భాగంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ పౌరుల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో యోగా టీచర్, సంఘ సేవకులు బిఎస్ నారాయణరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను ఆదర్శ పౌరుల నిర్మాణ సంస్థ వ్యవస్థాపకులు రెడ్డి మల్లారెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాముడు, మాగులూరి శ్రీకాంత్, నాగేంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, ఓబులేసు, రాజు, మురళి, చక్రం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ అభినందనీయం

గిద్దలూరు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త



పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని గిద్దలూరు మండలం కే.ఎస్ పల్లె పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ షేక్ నాయాబ్ రసూల్ అన్నారు. మన స్నేహ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక పాత సత్యనారాయణ టాకీస్ సమీపంలోని సెయింట్ పాల్స్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు వంటి విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు అందించిన చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువుల మార్గనిర్దేశకత్వంలో క్రమ శిక్షణాయుత జీవితంతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో హెచ్.ఎం స్టీవెన్, షేక్ ఖాజా హుసేన్, షాకీర్ హుస్సేన్, నెమలిగుండం, నాయాబ్ రసూల్, వెంకట వినీత్, అబ్దుల్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



పేర్నమిట్ట 41వ డివిజన్ సచివాలయంలో జాతీయజెండాను ఎగురవేసిన కత్తినేని విజయభరత్‌రెడ్డి. పాల్గొన్న సొసైటి అధ్యక్షులు కె చెంచురామిరెడ్డి, సచివాలయసిబ్బంది.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

గిద్దలూరు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. గిద్దలూరు మండలం సూరేపల్లె గ్రామంలో మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి గత మూడేళ్ళుగా ఆ కుటుంబానికి చేకూరిన లబ్ధిని ఆయన వివరించారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు వైఎస్సార్ సామాజిక పెన్షన్లు, విద్యార్థులకు అమ్మఒడి, విద్యాకానుక, వసతి దీవెన, ఫీజు రీఎంబర్స్‌మెంట్, జగనన్న గోరుముద్ద, రైతులకు వైఎస్సార్ రైతు భరోసా, వడ్డీలేని రుణాలు, ఉచిత పంట భీమా, సున్నా వడ్డీ చెల్లింపు, యువతకు వాహనమిత్ర, కాపు నేస్తం, జగనన్న తోడు, జగనన్న చేదోడు, ఈబిసి నేస్తం, ఇలా పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా పథకాలు అర్హులకు అందజేస్తున్నామన్నారు. పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను సావధానంగా ఆలకించారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గిద్దలూరు ఎంపిపి కడప లక్ష్మి, జడ్పీటీసీ బుడతా మధుసూధనరావు, మాజీ ఎంపిపి కడప వంశీధరరెడ్డి, డాక్టర్ భూమా నరసింహారెడ్డి, సర్పంచ్ జంపారపు భాస్కర్, ముల్లా ముస్తఫా, పిడుగు శ్రీనివాసరెడ్డి, దాసరి సంగీతరావు, రామక్రిష్ణ, గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నగర పంచాయితీ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఉలవపాడు రూరల్, ప్రభాతవార్త





75 సంవత్సరాలు స్వాతంత్ర్య భారతావని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ వాయల మస్తానమ్మచే జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఫజల్, ఎపీటీసీ మండల విద్యాశాఖ సిబ్బంది, బాలబాలికలు హాజరవడం జరిగింది. అనంతరం వెలుగు కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, అంగన్‌వాడీ



కార్యాలయాల్లో జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మన్నేటికోటి అమృత్ సరోవర్ పథకంలో భాగంగా అమృత్ సరోవర్ పథకంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధికార్యక్రమం ద్వారా చేపట్టిన పని వద్ద సర్పంచ్ చేత జెండా వందనం కార్యక్రమం, ట్యాంక్ బండ్ మీద మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జగనన్న కాలనీలో నిర్మాణం పూర్తయిన ఇళ్లపై జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఏఈ హౌసింగ్, ఏపీఓ, ఇంజనీరింగ్, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనపరిచిన పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతి

ఉలవపాడు రూరల్, ప్రభాతవార్త



మండలంలోని కరేడు ఉన్నత పాఠశాలలో జరిగిన 76వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో పదో తరగతిలో ప్రతిబ కనపరిచిన విద్యార్థులకు కుంకళ శంకరమ్మ శంకరరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మురళీగోపాల్‌రెడ్డి వారి ప్రతినిధి ఎందేటి మధు ద్వారా ప్రథమ స్తానం సాధించిన నిమ్మకాయల వెంకట చాందినికి రూ.12వేలు, ద్వితీయ స్థానం సాధించిన పోకూరి దివ్యశ్రీకి రూ.10వేలు, తృతీయ స్థానం సాధించిన కల్లగుంట్ల వెంకట చరణ్‌కు రూ.8వేలు, అలాగే హాజరులో ప్రథమ స్తానం సాధించిన సొంగోతు సంధ్యకు రూ.6వేలు, కుంకాల మాలకొండారెడ్డి, ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, అత్యధిక హాజరు నమోదు చేసిన విద్యార్థినికి ప్రోత్సాహక నగదును అందించారు. విద్యా కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీధర్‌రెడ్డి, మాలకొండారెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్.శివశంకరరావు అధ్యక్షత వహించారు.

## దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి

ఉలవపాడు రూరల్, ప్రభాతవార్త

జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 75వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మి సుధారాణి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వజ్రోత్సవ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆజాదికా అమృత్ మహోత్సవంలో బాగస్వాములు కావడం మన అదృష్టమని తెలిపారు. ఈ 75వ సంవత్సరాల్లో దేశం సాధించిన ప్రగతిని వివరించారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఈ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని, అదే అమరల వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. చరిత్ర అధ్యాపకులు వెంకటేశ్వర్లు మాటాడుతూ స్వాతంత్ర్యోద్యమ చరిత్రని వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మునిశంకరస్వామి మాట్లాడుతూ ఇప్పుడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఎందరో అమరవీరుల త్యాగ ఫలమని వారి స్పూర్తితో విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉత్తమ తహశీల్దార్‌గా పుల్లారావు

కనిగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త



ఉత్తమ తహశీల్దార్‌గా కనిగిరి తహశీల్దార్ పయ్యావుల పుల్లారావు అవార్డును అందుకున్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంఛార్జి మంత్రి నాగార్జున చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వెలుగూరి వెంకట చంద్రశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షులు రాచర్ల నరేష్, వాసవి లెజెండ్ క్లబ్ ప్రెసిడెంట్ వనమా వెంకటేశ్వరరావు, వాసవీక్లబ్ సభ్యులు ఏవీ అనిల్, బీవీ గుప్త, కే.రమేష్, కే.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

### పలువురు అభినందనలు:



ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు అందుకున్న పుల్లారావును కనిగిరి షిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ముచ్చర్ల ధర్మారావు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రధాన కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి, పట్టణ కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు రమేష్‌లు కలిసి అభినందించారు.

## బాలినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన దద్దాల



కనిగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త

హనుమంతునిపాడు జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## బడుగు వర్గాల అభివృద్దే ముఖ్య ధ్యేయం

- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్

కనిగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అన్ని విదాల అండగా ఉంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ అన్నారు. మంగళవారం పర్యటనలో భాగంగా 11వ వార్డు కాశిరెడ్డి కాలనీలో మున్సిపల్ చైర్మన్ గఫూర్, కమీషనర్ డీవీఎస్ నారాయణరావు పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రజల సమస్యలు తెలుసుకుని వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, సచివాలయ ఎమినిటిస్ సెక్రటరీ షంషేర్, వార్డు వాలంటీర్ మురళి, వైసీపీ నాయకులు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న కృష్ణాష్టమి వేడుకలు

గిద్దలూరు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఈ నెల 17వ తేదీ బుధవారం నుండి 19వ తేదీ శుక్రవారం వరకు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఓ.వెంకటయ్య తెలిపారు. 19న వేడుకల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజాదికాలు, సాయంత్రం ఉట్టి ఉత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

చిన్నగంజాం, ఆగష్టు 16, ప్రభాతవార్త

మండలంలోని మున్నంవారిపాలెం ప్రాదమిక పాఠశాలోల మంగళవారం ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాతల సహకారంతో 1నుండి 5వ తరగతి వరకు చదివే బాల బాలికలందరికి ఒక్కొక్కరికి 4 నోట్ పుస్తకాలు చొప్పున రూ.10వేలు విలువ చేసే 360 నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఒక విద్యాభిమాని అయిన దాత ద్వారా సేకరించిన పది వేల రూపాయలను పిల్లలకు కావాల్సిన నోట్ పుస్తకాలను తెచ్చి పంపిణీ చేయడం జరిగింది. ఆ దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు సిద్దం నాగమల్లేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దాతలు ఇచ్చే సహాయ సహకారాలు సద్వినియోగం చేసుకుని మంచిగా చదవాలని ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు బాలబాలికలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.హిమపంతేశ్వరి, నాగకుమారిలు పాల్గొన్నారు.

## సేవలకు ప్రతిరూపం యాదాల సాయికిరణుడు

పామూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త



తండ్రి మాజీ ఎంపీపీ యాదాల శేషారావు కుమారుడు, మండల యువ జన అధ్యక్షులు, పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆదపలో ఉన్న వారిని తనవంతు విధిగా ఆదుకోవడంలో తండ్రిని మించిన తనయుడిగా పేరు గాంచారు. కరోనా కష్టకాలంలో వందలాది మందికి నిత్యవసర వస్తువులతో పాటు వివిధ రకాల సహాయ సహకారాలు అందించారు. ఆపదలో ఉన్న వారికి అర్ధరాత్రి అయినా తానున్నానంటూ ముందుకు రావడం యాదాల కుటుంబం వారి నైజం. గుత్తదానాలు అనేకం చేసి పంచాయతీ ప్రజల మనస్సును చూరగొన్నారు. వయస్సు చిన్నదైన గుణంలో మిన్నగా పది మందికి పల్లెంలో నాలుకలా వ్యవహారిస్తూ తనకంటూ గుర్తింపుకుని సాయి కిరణ్ సంపాదించుకున్నారు. గ్రామ పంచాయతీలోని స్థానిక ఇరువురు రోడ్డులో సయ్యద్ అబ్దుల్ మజీద్ అనారోగ్యంతో మృతిచెందడంతో తక్షణమే తనవంతు విధిగా ఆ కుటుంబానికి రూ.10వేల నగదును వార్డు మెంబర్లు అయిన షేక్ జిలాని, నీరుకట్టు రసూల్, కూటగుండ్ల నాయబ్‌రసూల్, సయ్యద్ సలాం కాజామొహిద్దీన్, షేక్ భాషా వారిచే వారి కుటుంబానికి అందజేశారు. ఎన్నో విధాలు తన దగ్గరకు వచ్చిన వారికి లేదనకుండా ఎంతోకొంత ఆర్థిక సాయం అందిస్తూ అందరివాడిగా పేరుగాంచారు. పంచాయతీల్లోని వివిధ వార్డుల్లోని పేదలకు హితోదికంగా సాయమందిస్తున్న సాయికిరణ్‌ను పలువురు అభినందించారు. వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్నప్పటికి, అతని వైశ్య కులంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు చిన్ననాటి నుండే పెద్దరికం కొనసాగిస్తూ శభాష్ సాయి అనిపించుకుంటున్నారు.

## వాజ్‌పేయికి ఘననివాళి

పామూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త



బీజేపీ పామూరు స్థానిక కార్యాలయంలో భారతరత్న వాజ్‌పేయి సంతాప కార్యక్రమం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండిశెట్టి వెంకట రమణయ్య వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళ్లులర్పించి మాట్లాడుతూ అజాత శత్రువు, ఉత్తమ పార్లమెంటేరియన్, గొప్ప వృక్త, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, పూర్వ ప్రధాన మంత్రి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పరిపాలనాదక్షుడు, కార్గిల విజయం, పోఖ్రాన్ అణు పరీక్షలతో శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన ధీరోదాత్తుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, లక్షలాది భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆరాధ్య నేత, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి అభిమానాన్ని చూరగొన్న ఆదర్శ నేత, భారతరత్న, స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి వర్ధంతి సందర్భంగా మహనీయుని స్మృతికి ఘననివాళి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాజం చిన్న సుబ్బయ్య, జిల్లా వాణిజ్య విభాగం కోకన్వీనర్ కొత్తూరు ఎర్ర గోపాల్, శక్తి కమిటీ ప్రముఖులు పవన్‌కుమార్, వాడే అరవింద, ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషకులకు అండగా జగనన్న ప్రభుత్వం

పామూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో పశుపోషకులందరూ ఆర్థికాభివృద్ధి సాధించేందుకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తుందని తూర్పుకోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ఉచితంగా అందించిన నట్టల నివారణ మందును గొర్రెల పెంపకం దారులకు అందించారు. ఈ సందర్భంగాఆ యన మాట్లాడుతూ పశుపోషకుల బాధతలను స్వయంగా గమణించిన ముఖ్యమంత్రి వారికి మందులను ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో సైతం సంచార పశువైద్య శాల ద్వారా ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీతో ఇంటి వద్దకు వెళ్ళి పశువులకు అవసరమైన చికిత్సలు చేస్తున్న ఏకైక ప్రభుత్వంగా వైసీపీని ప్రశంసించారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ నియోజకవర్గ అభివృద్ధేధ్యేయంగా కృషిచేస్తున్నారని అన్నారు. విద్యావంతురాలైన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డిఆద్వర్యంలో మండలం అన్ని రకాల అబివృద్ధి సాధిస్తుందని కొండబాబు కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెటర్నరీ అసిస్టెంట హరి, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

## మెటల్ కువ్వలు తొలగించి.. ప్రమాదాలు జరగకుండా చూడాలి

నాగులుప్పలపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్త



నాగులుప్పలపాడు నుండి ఇంకొల్లు పోవు రహదారిపై ప్యాచ్ వర్క్ జరుగుతుంది. సదరు మరమ్మతులు నిమిత్తం రోడ్డుపై మెటల్ కువ్వలు తోలినందున గత వారం రోజుల నుండి ఈ రహదారిలో మూడు యాక్సిడెంట్లు జరిగినవి. ద్విచక్ర



వాహనదారులు పలు ఇబ్బందులకు గురై ప్రాణాపాయ స్థితిలో యాక్సిడెంట్లకు గురి అవుతున్నారు. త్వరితగతిన పూర్తి చేసి కువ్వలను తొలగించి ప్రమాదాలు జరగకుండా ఆర్‌అండ్‌బి వారిని ప్రజలు వేడుకుంటున్నారు.

# ఫిఫా నుంచి భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** అఖిలభారత ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌కు అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఫిఫా) షాకిచ్చింది. భారత్ సమాఖ్యను సస్పెండ్‌చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమలుకువస్తుందని ఫిఫా వెల్లడించింది. ఫిఫా కౌన్సిల్ ఏకగ్రీవంగా తీసుకున్నట్లు తెలిపింది. థర్డ్‌పార్టీలప్రభావంతో ఫిఫా నిబంధనలను ఎఐఎఫ్‌ఎఫ్ ఉల్లంగించినందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఎఐఎఫ్‌ఎఫ్ నిర్వాహక కమిటీకి సంబంధించి కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌ను నియమిస్తామనే ఆదేశాలను వెలువరించేంతవరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని, కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌ను ఏర్పాటుచేస్తున్నామనే ఆదేశాలు వచ్చిన వెంటనే సస్పెన్షన్ ఎత్తివేస్తామని ఫిఫా తెలిపింది. మరోవైపు ఈ ఏడాది అక్టోబరు 11నుంచి 30వరకూ భారత్‌లో ఫిఫా అండర్17 వుమన్స్ వరల్డ్‌కప్ జరగాల్సిఉంది. ఎఐఎఫ్‌ఎఫ్ నిషేధం విధించిన నేపథ్యంలో ఈ టోర్నీని మరోదేశానికి తరలిస్తామని ఫిఫా వెల్లడించింది మరోవైపు భారతయువజన క్రీడా మంత్రిత్వశాఖతో టచ్‌లో ఉన్నట్లు వివరించింది. భవిష్యత్తులో ఈ వివాదం సర్దుకుంటుందని భావిస్తున్నట్లు ఫిఫా వివరణ ఇచ్చింది.



# రేప్ నిందితుల విడుదలకు కేంద్రం వ్యతిరేకం

## అయినా బిల్కిస్‌బానో నిందితులను విడుదల చేసిన గుజరాత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** గుజరాత్‌లో జరిగిన 2002 దాడుల్లో బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం అనంతరం ఆకుటుంబాన్ని హత్యచేసిన 11 మంది నిందితులను విడుదలచేయడంపై ఒకేపార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గుజరాత్ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలమధ్య వివాదం తలెత్తింది. ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా కొందరు ఖైదీలను విడుదలచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం ఇందుకు సంబంధించి రాష్ట్రాలకు మార్గదర్శకాలు కూడా జారీచేసింది. అయితే వీరిలో అత్యాచార బాధితులను విడుదలచేయడానికి వీలులేదు. ఈ విధానంలో కీలకంగా కేంద్రం పొందుపరిచింది. అయితే సాంకేతికంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు బిల్కిస్ బానో కేసుకు వర్తింపచేయలేదు. కేసులో జీవితఖైదుపడిన 11 మంది నిందితులను విడుదలచేసారు. గర్భిణీగా ఉన్న మహిళపై అత్యాచారంచేయడంతోపాటు ఆకుటుంబాన్ని హత్యచేసిన దుండగులను గుజరాత్‌ప్రభుత్వం తన సొంత విధానంతో విడుదలచేసింది. 1992లో అప్పటి ప్రభుత్వ విదానాలనుచూపించి వారికి విముక్తినిచ్చింది. అయితే గడచిన మేనెలలో సుప్రీంకోర్టు ఇందుకు సంబంధించి ఒక నిందితుడికి రిమిషన్ కల్పించాలన్న అభ్యర్థనను సుప్రీం కోర్టు పరిగణనలోనికి తీసుకుంది. అయితే గుజరాత్ అనుసరించిన విధానం ఇపుడు కేంద్రం అత్యాచార నిందితులను విడుదలచేసేందుకు వీలులేదన్న నిబంధనను అతిక్రమించినట్లుగా ఉంది. నాలుగోనెంబరు పేజి, ఐదోనెంబరు పాయింట్‌లో కేంద్రం మార్గదార్శకాలు స్పష్టంగా రూపొందించిందని, హోంశాఖ వెబ్‌సైట్‌లోనే ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. ఈ నిబంధనలప్రకారం జీవితఖైదు శిక్షపడిన 11 మంది నిందితులు విడుదలకు అర్హతలేదని స్పష్టంచేసాయి. కేంద్రం నిబంధనలకు విరుద్ధంగా బిల్కిస్‌బానో కేసులో నిందితులను జైలునుంచి విడుదలచేసారు. 21 ఏళ్ల బిల్కిస్ బానో ఐదునెలల గర్భిణీగా ఉన్న సమయంలో ఆమెపై అత్యాచారంచేసి అనంతరం ఆమెకుమార్తెతోపాటు ఆకుటుంబంలోని ఆరుగురిని చంపివేసారు. 2002 మార్చి 3వతేదీ దాహోద్‌జిల్లాలో ఈ దారుణం జరిగింది. హింసనుంచి తప్పించుకునేందుకు వారంతా పొలాల్లో దాక్కున్నారు. అంతకు కొద్దిరోజులముందే 59 మంది కరసేవలకులను సాబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండగా బోగీని మొత్తం దగ్ధంచేసారు. ఈపరిణామాలక్రమంలో బిల్కిస్‌బానోపై దారుణం జరిగింది. 2008లో ముంబయిలోని ప్రత్యే కోర్టు 11 మంది నిందితులకు జీవితఖైదు శిక్ష విధించింది. తర్వాత బాంబే హైకోర్టు స్టే విదించింది. 2019లో సుప్రీంకోర్టు గుజరాత్‌ప్రభుత్వం బాధిత కుటుంబానికి 50 లక్షలపరిహారం, ఒక సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనికూడా పక్కా ఇంటిని సమకూర్చాలని ఆదేశించింది. ఆదేశాల జారీఅయిన మూడేళ్ల తర్వాత ఇపుడు నిందితులందరూ విడుదలయ్యారు.

తామంతా 15 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించామని, సిఆర్‌పిసి ప్రకారం తమకు విముక్తికల్పించాలని అభ్యర్థించారు. గోద్రా జైలునుంచి విడుదలయిన వెనువెంటనే నిందితులు వారి కుటుంబసభ్యులు మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తంచేసారు. బిల్కిస్ బానో భర్త యాకూబ్ రసూల్‌మాట్లాడుతూ నిందితుల విడుదలపై తాము మాట్లాడలేమని అన్నారు. తమకు ఈ సమాచారం కూడా తెలియదని, ప్రాణాలు కోల్పోయిన తమ కుటుంబీకుల ఆత్మలకు శాంతిచేకూరాలనే తాము ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 8,813, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,77,194

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

**హైదరాబాద్ ఆగస్టు16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8,813కేసులు నమోదయ్యాయి. 29 మంది మర ణించారు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,77,194కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,38,844మంది కోలు కోగా 1,11,252మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కార ణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,098కు చేరినట్లు కేంద్ర ప్రభు త్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.56 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మర ణాల రేటు 1.19శాతంగా ఉంది. మహ రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,73,529కి చేరగా, 79,13,209 మంది వరకు కోలుకున్నారు. 1,48, 172 మంది ప్రాణాలు కోల్పో యారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,38,154కి చేరింది. అందులో 66, 58,740 మంది కోలుకున్నారు. 70,644మంది మరణించారు. కర్ణాట కలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,32,489కి చేరింది. అందులో 39, 81,825మంది కోలుకున్నారు. 40,189మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య 35,59,491కి చేరింది. అందులో 35,14,313మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.



# రక్షణరంగంలో అత్యాధునిక టెక్నాలజీ రక్షణమంత్రి రాజ్‌నాథ్

## డిఆర్‌డిఒ తయారీ సామగ్రి సైన్యానికి అందచేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం దేశీయంగా అభివృద్ధిచేసిన రక్షణరంగ సామగ్రిని భారత సైన్యానికి అందచేసారు. ఎఫ్ ఇన్సాస్‌కు ఈ మొత్తంసామగ్రిని ప్రత్యేకంగా జరిగిన కార్యక్రమంలో అందించారు. కొత్తతరం యాంటీపర్సనల్ మైన్; నిపున్, ఆటోమేటిక్ సమాచార వ్యవస్థల సామగ్రిని కూడా అందించారు. యుద్ధట్యాంకులకు అధునిక వ్యవస్థలు, థెర్మల్ ఇమేజర్స్, అత్యధిక సామర్థ్యం కలిగిన సాయుధ వాహనాలను, సాయుధ పడవ లను కూడా అందించారు. డిఆర్‌డిఒ ఆధ్వర్యంలో భారత ఆర్మీ సంయుక్తంగా వీటిని తయారుచేసింది. సాయుధ దళాలకు అవసరమైన మౌలిక వనరుల అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయుధ ఆధునీకరణ జరుగుతోందని సింగ్ అన్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఇపుడు రక్షణరంగంలో వినియోగిస్తున్నామని, భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనేందుకు ధీటుగా దేశీయ పరిజ్ఞానం అభివృద్ధి చెందిందని అన్నారు. ఎఫ్ ఇన్సాస్ విభాగం సైనికునికి మూడు ప్రాథమిక ఉపవ్యవస్థ లుంటాయి. అసాల్ట్ ఆధునిక తుపాకితోపాటు పగలు రాత్రి కూడా స్పష్టంగా కనిపించేవిధంగా హోలోగ్రాఫిక్ దృష్టిమాద్యమాలు కలిగి ఉంటారు. సైనికుడికి హెల్మెట్‌పై వీటిని ఏర్పాటుచేస్తారు. మల్టీమోడ్ హ్యాండ్‌గ్రేనేడ్ కూడా ఉంటుంది. ప్రత్యేకంగా డిజైన్‌చేసిన బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్‌తోపాటు హెల్మెట్‌కూడా ఆధునిక వ్యవస్థతో ఉంటుంది. ఇక మూడో వ్యవస్థలో అత్యాధునిక సమాచార వ్యవస్థలున్న పరికరాలుంటాయి. ఇపుడు సియాచిన్ హిమనీ ప్రాంతంలో సోలార్ ఫోటో వోల్టాయిక్ ఎనర్జీ ప్రాజెక్టును ఏర్పాటుచేస్తున్నారు. దీనితో ఆప్రాంతంలో బసచేసే సైనికులకు విద్యుత్ అవసరాలను పూర్తిస్థాయిలో అందించేందుకు నిర్ణయించారు.

# మాజీ మంత్రి సుభాష్ సింగ్ మృతి

**పాట్నా, ఆగస్టు 16:** బీహార్ మాజీ మంత్రి సుభాష్ కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం



ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో పలువురు నేతలు, మాజీ ఉప ముఖ్యమంత్రి తర్కిషోర్ ప్రసాద్ ట్వీట్‌లో ట్విట్టర్ ద్వారా నివాళ్లు అర్పించారు. బీహార్ ప్రభుత్వ మాజీ మంత్రి, గోపాల్ గంజ్ ఎమ్మెల్యే సుభాష్ సింగ్ మృతికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, దేవుడు ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చడంతో పాటు ఆయన కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఆయన మరణం బీహార్ రాజకీయాలకు, బిజెపికి తీరని లోటు అని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

# దళిత విద్యార్థి మృతితో రాజస్థాన్‌లో పెరిగిన రాజకీయ వేడి



## సిఎం గెహ్లాత్‌కు రాజీనామాల తలనొప్పులు

**కోట,(రాజస్థాన్), ఆగస్టు 16:** రాజస్థాన్‌లోని కోట ప్రాంతంలో ఒకస్కూలులోని కుండలో నీళ్లుతాగాడని దళిత విద్యార్థిని చితక్కొట్టిన కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా తలపోట్లు పెరిగాయి. గ్రామంలోని ఒక ప్రైవేటుపాఠశాలలో తొమ్మిదేళ్ల దళిత విద్యార్థి ఇంద్రకుమార్‌ను ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విద్యార్థి చనిపోయాడు. దీనిపై బారన్ అత్రు నియోజకవర్గంలో రాజీనామాలపర్వం ముమ్మరం అయింది. ఎమ్మెల్యే కూడా తన రాజీనామా లేఖను సీఎం గెహ్లోత్‌కు పంపించారు. కాంగ్రెస్ నేత సచిన్‌పైలట్ మంగలవారం జలోర్ ప్రాంతానికివెళ్లి బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అయితే ఎమ్మెల్యే రాజీనామాకు మద్దతిస్తూ బారన్ మున్సిపాలిటీలో 12 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీనామాలుచేసారు. వీరంతా తమ రాజీనామాలను డివిజనల్ కమిషనర్‌కు పంపిస్తామని ప్రకటించారు. జాలోర్‌ప్రాంతంలోజరిగిన ఈసంఘటనపై సచిన్‌పైలట్ స్పందిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఈసంఘటనను రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ చీఫ్ గోవిందసింగ్ దోతాస్రా మాట్లాడుతూ 20 లక్షల రూపాయలు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. దోత స్రాతో పాటువమిళా శిశుసంక్షేమ మంత్రి మమతా భూపేష్, ప్రజాపనులశాఖమంత్రి భజన్‌లాల్ జాతవ్, ఉపద్రవ నివారణమంత్రి గోవింద్‌రామ్ మేఘ్‌వాల్‌లు బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు. జ3ఆలోర్‌ప్రాంతంలోని సురానా గ్రామంలో వీరు నివసిస్తున్నారు. ఆర్థికసాయం పార్టీతరపున అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున ఐదులక్షలరూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్‌నుంచి అందిస్తున్నట్లు వివరించారు.

పార్టీ అధినేత్రిసోనియా గాంధీ , నాయకుడు రాహుల్‌గాంధీలుకూడా ఆకుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇవ్వాలని ఆదేశాలు జారీచేసారన్నారు. వేగంగా విచారణజరిపి నిందితులకు శిక్షపడేలా చూస్తామన్నారు. విద్యాశాఖ ఇప్పటికే ప్రైవేటు స్కూలుకు నోటీసులు జారీచేసిందని,

గుర్తింపును కూడా రద్దుచేస్తామని అన్నారు. ఈసంఘటనకు సంబంధించి ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్‌చేసినట్లు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో ఆగని కరోనా ఉధృతి

## *59.63* కోట్లకు పెరిగిన బాధితులు – *64.57* లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 16:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతూనే ఉంది. ఒక్కరోజులోనే 3.68 లక్షలమందికి కొత్తగా వైరస్ సోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,497 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 828.4 గురు చని పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం మంగళవారం నాటికి 59.63 కోట్లమందికి కరోనాసోకి 64.57 లక్షలమంది చని పోయారు. మరో 44,353 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలపరంగాచూస్తే 57.04 కోట్లమంది కోలుకోగా మరో 1.94 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.88 కోట్లమందికి కరోనాసోకి 18.90 లక్షలమంది చనిపోయారు. మరో 9440 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 9845 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.76 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.57 లక్షలమంది చనిపోయారు. మరో 13,330 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 16.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.30 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.30 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.21 లక్షలమంది చనిపోయారు. మరో 10,583 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.61 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లవరకూ బాధితులుంటే వారిలో 2,57,126 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.98లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీప కల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.18 కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 18,250 మంది చనిపోయారు. రికవరీలు 1.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.20 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వెంటిలేటర్‌సాయంతో చికిత్సలు అందు కుంటున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ఒకేసారి 27 వేల టన్నుల బొగ్గుతో సూపర్ వాసుకి

## భారతీయ రైల్వే చరిత్రలో ఇదే మొదటిసారి

**న్యూఢిల్లీ, ఆగస్టు16:** భారతీయ రైల్వే మరో ఘనతను సాధించింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 3.5 కిలోమీటర్ల పొడవైన గూడ్స్ రైలు 'సూపర్ వాసుకి'ని విజయవంతంగా పరీక్షించింది. 'ఆజాది కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ఆగ్నేయ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ నుంచి కోర్బా వరకు ఈ సరకు రవాణా రైలు ప్రయాణించింది. అయిదు ఇంజిన్లు, 295 లోడెడ్ వ్యాగన్‌లతో మొత్తం 27 వేల టన్నుల బొగ్గును ఒకేసారి తరలించింది. ఒకే రైలులో ఇంత మొత్తంలో బొగ్గు రవాణా భారతీయ రైల్వే చరిత్రలో ఇదే మొదటిసారి. ప్రస్తుతం ఒక ట్రిప్‌లో 9000 టన్నుల బొగ్గును మోసుకెళ్లే రైల్వే రేక్‌ల కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ. సూపర్ వాసుకి తరలించే బొగ్గుతో 3000 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను ఒకరోజు పూర్తిగా నడపొచ్చు. గతేడాది సైతం వాసుకి, త్రిశూల్ పేర్లతో రైల్వేశాఖ పొడవైన సరకు రవాణా రైళ్లను నడిపింది. అయితే ఆ ఏర్పాట్లు సూపర్ వాసుకితో పోల్చితే చిన్నవే. ఇదిలా ఉండగా రైల్వేశాఖ ఈ పొడవైన సరకు రవాణా రైళ్లను తరచుగా ఉపయోగించాలని యోచిస్తోంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో బొగ్గు కొరతను నివారించేందుకు, డిమాండ్ సీజన్‌లో వీలైనంత ఎక్కువ బొగ్గు రవాణా చేసేందుకు వినియోగించాలని భావిస్తోంది. ప్రత్యేక సరకు రవాణా కారిడార్ పూర్తయితే ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా పొడవైన గూడ్స్ రైళ్లను నడిపేందుకు మరింత వీలు కలుగుగుతుందని రైల్వేశాఖ భావిస్తోంది.



# బస్సు ఆయిల్ ట్యాంకర్ ఢీ

## 20 మంది సజీవ దహనం

**పంజాబ్(పాకిస్తాన్'),ఆగస్టు 16:** పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. ఇక్కడి ఓ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న బస్సు వెనకనుంచి ఆయిల్‌ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో భారీ ఎత్తున మంటలు చెలరేగి 20 మంది సజీవదహనం అయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 24 మంది ప్రయాణీకులు ఇద్దరు సిబ్బంది ఉన్నారు. ఆ బస్సు కరాచీనుంచి లాహోర్ వెళుతోంది. కాగా ఘటన జరిగిన వెంటనే ట్యాంకర్‌డ్రైవర్ పరారీ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కొందరి దేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. డిఎన్‌ఎ టెస్టుల ద్వారా మృతదేహాల గుర్తింపుచేపడతామని తెలిపారు. గాయాలపాలయిన ఆరుగురుని ముల్తాన్‌నగరంలోని నిష్తార్ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. రోడ్డుప్రమాదఘటనపై పాకిస్థాన్‌ప్రధాని షెబాజ్ షరీఫ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం కలిచివేస్తోందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతితెలిపారు.

# భారత్ విజ్ఞప్తులు శ్రీలంక బేఖాతరు – హంబన్‌తోట్టె చేరిన నిఘా నౌక

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ ఎంత వారించినప్పనటికీ చివరి నిమిషంలో శ్రీలంక అనుమతులు ఇవ్వడంతో చైనా నిఘా 'యువాన్ వాంగ్-5' మంగళవారం ఉదయం హంబన్‌టొట రేవును చేరుకొంది. ఈ విషయాన్ని రేవులోని హార్బర్ మాస్టర్ కెప్టెన్ నిర్మల్ డిసెల్వ ధ్రువీకరించారు. ఈ నౌక రాకను కొన్ని వారాల ముందే పసిగట్టిన భారత్ తక్షణమే స్పందించి శ్రీలంకకు అభ్యంతరాలను తెలియచేసింది. దీనిపై స్పందించిన లంక అధికారులు యువాన్ వాంగ్-5 ప్రయాణాన్ని వాయిదా వేయాలని చైనా అధికారులను కోరారు. శ్రీలంక సూచన మేరకు ఈ ప్రయాణం వాయిదా పడినట్లు ప్రచారం జరిగినా, గత వారం యువాన్ వాంగ్ హంబన్‌టొట దిశగా 1,000 కిలోమీటర్ల దూరంలో కదులుతున్నట్లు గుర్తించారు. ఈ నౌక ప్రయాణాన్ని ఎందుకు వాయిదా వేయాలంటూ చైనా అధికారులు శ్రీలంక అధికారులను ప్రశ్నించడంతో, వారు సరైన వివరణ ఇవ్వలేకపోయారు. ఫలితంగా నౌకకు శనివారం శ్రీలంక అనుమతి మంజూరు చేసింది. ఈ నౌక శ్రీలంక జలాల్లోకి ప్రవేశించిన తర్వాత ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను ఆఫ్ చేయాలనే నిబంధనపై అనుమతి ఇచ్చినట్లు కొలంబో అధికారులు చెబుతున్నారు. లంక జలాల్లో ఎటువంటి సర్వేలు నిర్వహించడానికి అనుమతించమని పేర్కొన్నారు. ఆగస్టు 16–22 మధ్యలో కేవలం ఇంధనం నింపుకోవడానికి మాత్రమే అనుమతి ఇచ్చామని పేర్కొన్నారు. 'యువాన్ వాంగ్-5 విషయంలో మా పొరుగు దేశాలతో భద్రత, సహకారం తమ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తాము. ప్రతి దేశం సార్వభౌమత్వం సమానమే అనే సూత్రానికి అనుగుణంగా అన్ని పక్షాల ప్రయోజనాలు, ఆందోళనను పరిగణనలోకి తీసుకొంటాము' అని శ్రీలంక విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. హంబన్‌టొట అభివృద్ధికి చైనా 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చింది. శ్రీలంక ఆ రుణం చెల్లించలేకపోవడంతో ఈ పోర్టును 99 యేళ్ల లీజుకు బీజింగ్ తీసుకొంది.

# మాజీ కెప్టెన్‌పై శ్రీలంకబోర్డు రూ.200 కోట్లకు దావా



కొలంబో,ఆగస్టు 16: శ్రీలంక క్రికెట్‌పరిస్థితులపై మాజీ సారథి అర్జునరణతుంగ దారుణమైన వ్యాఖ్యలుచేసారంటూ శ్రీలంక క్రికెట్‌బోర్డు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. తప్పుడు ప్రకటనలుచేసినందుకు అర్జున రణతుంగపై 200 కోట్ల రూపాయలకు దావావేయాలని ఎస్ఎల్‌సి నిర్ణయించింది. ఈమేరకు లెటర్స్ ఆఫ్ డిమాండ్ పంపించినట్లు బోర్డు ఒక ప్రకటనలో వెల్లడించింది. రణతుంగ వ్యాఖ్యలపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలన్న అంశాన్ని సోమవారం జరిగిన ఎస్ఎస్‌సి కార్యనిర్వాహక కమిటీ సమీవేశంలోనిర్ణయించారు. శ్రీలంక క్రికెట్‌లోని సుహృద్భావ పూరిత వాతావరణాన్ని దెబ్బతీసేలా రణతుంగ ఉద్దేశపూర్వకంగా క్రికెట్‌బోర్డుపై ద్వేషభావనలు గుప్పించాడని ఆరోపించింది. గడచిన కొంతకాలంగా శ్రీలంక క్రికెట్ పతనం కావడం బోర్డు వ్యవహారాల్లో స్థిరత్వం లేకపోవడం, అవినీతి వంటి విషయాలపై అర్జున రణతుంగ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# కాశ్మీరీ పండిట్ హత్య, సోదరుడికి తీవ్రగాయాలు

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్మూకశ్మీర్‌లో హై అలర్ట్ ప్రకటించి, భద్రతా బలగాలు అడుగడుగునా పహారా కాస్తున్నప్పటికీ ఉగ్రవాదులు రెచ్చిపోతూనే ఉన్నారు. మంగళవారంకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు కశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. అతని సోదరుడిని గాయపరిచారు. బాధితుడి సోదరుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇక తాజాగా చోటు చేసుకున్న ఘటనతో మరోమారు కాశ్మీరీ పండిట్‌లు భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. బుద్గామ్‌లోని ప్రభుత్వ కార్యాలయంలో కాశ్మీరీ పండిట్ హత్యకు గురైన మూడు నెలల తర్వాత మళ్లీ చోటు చేసుకున్న ఈ ఘటన ఆందోళన కలిగిస్తుంది. షోపియాన్‌లోని చోటిపోరా ప్రాంతంలోని ఆపిల్ తోటలో ఉగ్రవాదులు పౌరులపై కాల్పులు జరిపారు. ఇద్దరూ మైనారిటీ వర్గానికి చెందినవారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఉగ్రవాదులు హతమార్చిన మృతుడు కాశ్మీరీ పండిట్ 45యేళ్ల సునీల్ కుమార్‌గా, అతని సోదరుడిని పింటు కుమార్‌గా భద్రతా బలగాలు గుర్తించారు. దాడి చేసిన ఉగ్ర వాదులను పట్టుకునేందుకు ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టారు.



# వాళ్ల కాళ్లు విరగ్గొట్టండి.. నేను బెయిల్ ఇప్పిస్తా

## ఠాక్రే వర్గంపై శిండే వర్గం ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

**ముంబై, ఆగస్టు 16:** శివసేన పార్టీ హక్కులపై మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యం ఠాక్రే వర్గాన్ని హెచ్చరిస్తూ శిండే వర్గం ఎమ్మెల్యే ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'మీకు అడ్డుపడితే వాళ్ల కాళ్లు విరగ్గొట్టండి.. అవసరమైతే నేను బెయిల్ ఇప్పిస్తా' అంటూ ఆ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమా రానికి దారితీశాయి. ముంబైలోని మాగాఠణే ప్రాంతంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఆ ప్రాంత ఎమ్మెల్యే ప్రకాశ్ సుర్వే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శివసేనలో విభేదాల గురించి పరోక్షంగా ప్రస్తావించారు.

'ఎవరిది నిజమైన శివసేన? దీని గురించి మీకు ఎవరైనా ఏమైనా చెబితే గట్టిగా జవాబు చెప్పండి. ఎవరి దాదాగిరీని సహించేది లేదు.

# 31 మందితో నితీష్‌కుమార్ కేబినెట్ విస్తరణ

- హోంశాఖతనవద్దనే ఉంచుకున్న సిఎం
- డిప్యూటీకి హెల్త్, రోడ్లు, పట్టణ,గ్రామీణాభివృద్ధిశాఖలు

**పాట్నా,ఆగస్టు 16:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పట్నాయక్ తన కేబినెట్‌ను 31 మందితో విస్తరించారు. వీరిలో ఆర్జేడికి 16 మంత్రిపదవులు దక్కాయి. జనతాదళ్‌యునైటెడ్ పార్టీకి 11 మందికి మంత్రిపదవులు కల్పించారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ హోంశాఖను తనవద్దే ఉంచుకోగా ఆయన డిప్యూటి తేజస్వియాదవ్‌కు ఆరోగ్యం, రరోడ్లనిర్మాణం, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిశాఖలు కేటాయించారు. తేజస్వి యాదవ్ సోదరుడు తేజ్‌ప్రతాప్‌యాదవ్ బీహార్‌కు కొత్త పర్యావరణ మంత్రిగా నియమితులయ్యారు. జెడియు తనకు గతంలో ఉన్న మహ్మ ద్ జామాఖాన్, జయంత్‌రాజ్, శీలాకుమారి, సునీల్‌కుమార్, సంజయ్‌ఝా,మదన్ సాహ్ని, శ్రావణ్‌కుమార్, అశోక్ చౌదరి, లేషిసింగ్, విజయ్‌కుమార్‌ఛౌదరి, బిజేంద్రయాదవ్‌లకు మంత్రిపదవులు మళ్లీ లభించాయి. ఆర్‌జెడినుంచి తేజ్‌ప్రతాప్ యాదవ్, అలోక్‌మెహతా, సురేంద్ర ప్రసాద్‌యాదవ్, రమానంద్‌యాదవ్, కుమార్ సర్వజీత్, లలిత్‌యాదవ్, సమీర్‌కుమార్, మహాసేథ్, చంద్రశేఖర్, జితేంద్రకుమార్‌రాయ్, అనితాదేవి, సుధాకర్‌సింగ్, ఇజ్రాయిల్ మన్సూరి, సురేంద్రరామ్, కార్తికేయసింగ్; షానవాజ్ ఆలమ్, షమిమ్ అహ్మద్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు అఫాక్ ఆలమ్, మురారిలాల్ గౌతమ్‌లను కేబినెట్‌లోకి తీసుకున్నారు. సంతోష్‌సుమన్‌జితన్‌రామ్ మాంజి పార్టీనుంచి ఎన్నికకాగా ఆయనకు మంత్రిపదవి లభించింది.

అలాగే ఏకైక స్వతంత్రఎమ్మెల్యే సుమిత్‌కుమార్‌సింగ్‌ను కూడా కేబినెట్‌మంత్రిగా తీసుకున్నారు. ముఖ్యమంత్రితో సహా బీహార్ కేబినెట్‌కు 36 మందివరకూ మంత్రులను నియమించుకునే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి కొన్ని మంత్రిపదవులను ఖాళీగానే భవిష్యత్తు విస్తరణకోసం ఉంచినట్లు తెలుస్తోంది. బీహార్‌లోని మహాకూటమి ప్రభుత్వం మొత్తం 163 మందివరకూ ఉన్నారు. ఇపుడు మొత్తం స్వతంత్ర ఎమ్మెలేతో కలిపితే 164కి పెరిగింది. కొత్తప్రభుత్వం ఈనెల 24వ తేదీ బీహార్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంది.

# జర్నలిస్టుల సమస్యలపై ఎపిఎంఎస్ నిరంతర పోరాటం: జిల్లా అధ్యక్షుడు బాబి

**నూజివీడు, ఆగస్టు 16, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఏలూరు జిల్లా అధ్యక్షుడు మత్తే బాబి అన్నారు. ఎపిఎంఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పివి కిషోర్, బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం భవిష్యత్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బాబా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో ఎపిఎంఎఫ్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నూజివీడు నియోజకవర్గ స్థాయి ఏపిఎంఎఫ్ కమిటీ కార్యవర్గ ఎన్నిక సమావేశం ఈ నెల 24న నూజివీడులో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తినా వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. ఈ యూనియన్‌లో సభ్యతం ఉన్నవారికి రూ.2 లక్షల వరకు భీమా వరి ్తంచే విధంగా ఒక ప్రణాళిక ప్రకారం సభ్యత్వాలను స్వీకరిస్తామని తెలిపారు.



జర్నలిస్టులందరికి న్యాయం చేయడమే ఏపిఎంఎఫ్ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె.శ్రీనివాసరావు, కె.వి.బ్రహ్మాచార్యులు, పివి సుబ్రహ్మణ్యం పి.అర్జునరావు, వి.రవికుమార్, పి.వెంకటేశ్వరరావు, డి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం విద్యాసంస్థల్లో విద్యాశాఖ అధికారుల తనిఖీ

**గుంటూరు విద్య, ఆగష్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు గాను గుంటూరు జోన్‌లోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేషన్ రిజిష్టర్ చేయించుకోవాలని ఇంతవరకు జోన్ పరిధిలోని 1800పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని వెంటనే జోన్‌లోని ప్రతి ప్రైవేట్ పాఠశాల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, వి.ఎస్.సుబ్బారావు అన్నారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్స్ పొందేందుకు తల్లిదండ్రుల మరికయు సహాయకులకు టోల్ ఫ్రీ 14417ను కల్పించినట్లు,ఆ టోల్ ఫ్రీ నెం అన్ని పనిదినాల్లో ఉదయం 9నుండి సాయంత్రం 6గంటల వరకు పనిచేస్తున్నట్లు తెలిపారు.నేడు గుంటూరులోని సాంబశివపేట,చంద్రమౌళినగర్ లోని భాష్యం విద్యాసంస్థలను గుంటూరు జిల్లావిద్యాశాఖాధికారి పి.శైలజ, గుంటూరు ఉపవిద్యాశాఖాధికారి ఎన్.సుధాకర్ రెడ్డి,గుంటూరు మండల విద్యాశాఖాధికారి ,ఎస్ఎం ఎమ్ఎం ఖుద్దూస్ తో కలసి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ కు తగు సూచనలు చేశారు.తప్పక 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేష్ రిజిష్టర్ చేయించుకోవాలని,పాఠశాలలో విద్యార్థులుసంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు తీసుకోవాలని పాఠశాలలో తప్పక ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మాట్లాడుతూ అడ్మిషన్ రిజిస్టర్లు పక్కా ఉండాలని భవిష్యత్‌లో ఎటువంటి తేడాలు రాకుండా చూసుకోవాలని,ప్రభుత్వం సరఫరా చేసిన ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు విద్యార్థులు అందరికి అందించాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు.



రికార్డులు పరిస్థితి వివరిస్తున్న పాఠశాల విద్య ఆర్జేడి సుబ్బారావు డిఈఓ శైలజ,ఎంఈఓ ఖుద్దూస్



# విదేశీ విద్యాపథకంపై అంబేడ్కర్ పేరు తొలగింపునకు నిరసనగా దీక్ష

**మంగళగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరుతో విదేశీ విద్య పథకం గతంలో ప్రవేశపెడితే సీఎం జగన్ అధికారంలోనికి వచ్చాకా విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టుకోవడం పై మంగళగిరి టిడిపి నాయకులు పోరుబాటకు సిద్దమయ్యారు.మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరు తొలగింపుపై టిడిపి ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు.టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు మంగళవారం నాటి దీక్షలను ప్రారంభించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా పలువరు నాయకులు మాట్లాడుతూ ఏ రాజ్యాంగం పై ప్రమాణం చేసి జగన్‌రెడ్డి సీఎంగా గద్దెనెక్కాడో, అలాంటి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేడ్కర్ పేరు తొలగించి,తన పేరు పెట్టుకోవడం దళితులను అవమానపరచడమే అవుతుందన్నారు.జగన్ అధికారంలోనికి రాగానే 29 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశారని ఆరోపించారు.ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నవారిలో టిడిపి నాయకులు కనికళ్ళ చిరంజీవి,వేమూరి మైనర్‌బాబు,యర్రగుంట్ల భాగ్యరావు, కంభంపాటి శిరీష ,పినపాటి జీవన్‌కుమార్,పడవల మహేష్,కొప్పుల మధుబాబు, బేతపూడి సుధాకర్,మేకల అనిల్ కుమార్, తెనాలి మాణిక్యం,నెమలికంటి అనూష తదితరులు ఉన్నారు.పెద్దసంఖ్యలో టిడిపి శ్రేణులు,ప్రజా,దళిత సంఘాల నేతలు ఆమరణ నిరాహారదీక్షలో కూర్చున్నవారికి సంఘీభావం తెలియజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి,కళ్ళం రాజశేఖరరెడ్డి,గుత్తికొండ ధనుంజయ,ఆరుద్ర భూలక్ష్మీ,జంగా వెంకటేష్ తదితరులు ఉన్నారు.విదేశీ విద్యకు డాక్టర్ అంబేడ్కర్ పేరు తొలగింపుపై ఆమరణ నిరాహారదీక్షకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంఘీభావం ప్రకటించారు.

# రాష్ట్రానికి మళ్లీ జగనే సిఎం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగష్టు 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డి కానున్నారని జాతీయ మీడియా సర్వేలు వెల్లడించాయని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. తిరుగులేని ప్రజాదరణ కలిగిన సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లోనూ ప్రజలు పట్టం కడతారని వరుస సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్ అత్యధిక సీట్లతో ప్రభంజనం సృష్టిస్తారని జాతీయ మీడియా సంస్థలు టైమ్స్ నౌ, ఇండియా టుడే నిర్వహించిన సర్వేలు స్పష్టం చేశాయని చెప్పారు. రాష్ట్రంలోని 25 పార్లమెంట్ స్థానాలకు గాను వైఎస్సార్‌సీపీ 17 నుంచి 23 లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటుందని టైమ్స్ నౌ, ఇండియా టుడే 18 స్థానాలు, ఇండియా టీవీ 19 స్థానాలు గెలుస్తోందని ఆయా సర్వేల్లో వెల్లడించినట్టు ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఈ మేనిఫెస్టోనే కరదీపికగా సమన్యాయం, సమగ్రత, సమానత్వం ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలను ఉచితాలుగా చూడటం సరికాదనన్న ఆయన ప్రజల భవిష్యత్ కోసం పెడుతున్న పెట్టుబడిగా చూడాలని చెప్పారు.

# జిఎంసీ అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగష్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ నగరపాలక సంస్థల్లో పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు మంగళవారం రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి ఆదిమూలపు సురేష్‌కు క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. నవరత్నాలను కార్మికులందరికీ వర్తింపచేయాలని, మున్సిపల్ శాఖలోని 30కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్న నాన్ పిహెచ్ కార్మికులను వెబ్‌సైట్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపటం వలన సంక్షేమ పథకాలు ఆయా కార్మికులకు అందటం లేదని పేర్కొన్నారు .కార్మికులను విభజించి పాలించటం తగతన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# తెలుగు జాతి చిరస్మరణీయుడు గౌతు లచ్చన్న

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేయడం, అనేకసార్లు అరెస్టు కావడం గౌతు లచ్చన్న పోరాటం బ్రిటీష్ ప్రభుత్వానికి కనిపించి, కాల్చివేత ఆర్డర్స్ పాస్ చేసిందని, ఆయన తలపై రూ.10వేలు రివార్డు ప్రకించడం లచ్చన్న పోరాట స్ఫూర్తిని నిదర్శనమని అఃల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు పేరం శివనాగేశ్వరరావు అన్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో మంగళవారం గౌతు లచ్చన్న జయంతి ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా జాతీయ అధ్యక్షుడు శివనాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతైఉ నాయకుడిగా, అనేక రైతు కార్యక్రమాలు చేయడంతో పాటు బహుజననాయకుడిగా బలహీనవర్గాల కోసం అనేక ఉద్యమాలను నెరిపి వారి అభివృద్ధి కోసం ఇతోధికమైన కృషి చేశారన్నారు. ఈ దేశంలో ప్రజలచేత సర్దార్ బిరుదును పొందినటువంటి మహనీయుడు గౌతు అచ్చన్న అని నివాళులర్పించారు. ఈయనకు కేంద్ర ప్రభుత్వంవెంటనే భారతరత్న ప్రకటించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిలర్ పిపిఎన్.చంద్రరావు, గౌడ సంఘ నాయకులు బత్తిన చిన్న, మేకా సింహాద్రి, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మారిశెట్టితాతాజీ, తల్లాడ సంజయ్,గుబ్బల సత్యవేణి, మార్గాని సుశీల, రాజులపాటి అన్నవరం, గురవయ్య, కాసాని ప్రసాద్, పరసా రాంబాబు, పడమటి గిరి, కొప్పుల దుర్గారావు, మట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అధిక సంఖ్యలో గౌడ సంఘీయులు పాల్గొన్నారు.



# రేపు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు విడుదల

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యేక ప్రవేశదర్శనాలు 300 రూపాయలు టిక్కెట్లు ఆన్ లైన్‌కు సంబంధించి అక్టోబర్ నెల కోటాను టిటిడి గురువారం ఉదయం విడుదల చేస్తోంది. రోజు వారీగా 25వేల దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులో వుంచింది. ఈ టిక్కెట్లను భక్తులు ముందుగానే ఆన్‌లైన్‌లో అందుకునే వీలు కల్పిస్తూ గురువారం సాలకట్ల బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని విడుదల చేస్తోంది.



# చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య

## ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమంటున్న బంధువులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడి మృతదేహాన్ని డిఆర్ఎఫ్,ఎన్డిఆర్ఎఫ్,ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంగళవారం బయటకు తీసారు.మృతున్ని నాగర్‌కర్నూల్ జిల్లా,తూడూరు మండలం,హెత్మకూరు గ్రామానికి చెందిన సింగిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి(19)గా గుర్తించారు.మృతుడు ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామంలోని తన అమ్మమ్మ బుచ్చమ్మ ఇంటి వద్ద ఉంటూ మంగల్‌పల్లిలోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.కాగా సోమవారం ఉదయం చెరువుతూము పైనుండి ఒ యువకుడు చెరువులో దూకినట్లు ఒ మహిళా 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంలో పోలీసులు వెంటనే చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో మంగళవవారం ఉదయం బోట్లు,స్విమ్మర్లతో గాలింపుచర్యలు చేపట్టి ఎట్టకేలకు మృతదేహాన్ని చెరువులోనుంచి వెలికి తీసారు. చెరువుతూము వద్ద లభ్యమైన సెల్‌ఫోన్, బస్‌పాస్ ఆధారాలతో ప్రాథమికంగా ఎస్. విష్ణు వర్ధన్‌రెడ్డిగా నిర్ధారణకు వచ్చినప్పటికి మృతదేహం లభ్యమయ్యేవరకు కొంత సదిగ్ధం నెలకొంది. విష్ణువర్ధన్‌రెడ్డి ఆత్మమత్యకు ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమవచ్చని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదులు తెలిపారు.

# సిఎం విద్యాదీవెనతో నిరుపేదల జీవితాల్లో చదువుల వెలుగులు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విన్నూత్న పథకం విద్యాదీవెనతో నిరుపేదల జీవితాల్లో విద్యావెలుగులు ప్రసరిస్తున్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని సుబ్బమ్మ మోహన్‌రావు ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసిన విద్యార్థుల సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు.ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో వ్యయ ప్రయాసకోర్చి నిరుపేదల చదువులకు నిధులు కేటాయిస్తున్నారని వివరించారు. సత్తాలేని ప్రతిపక్షాలు అవాక్కులు చెవాక్కులు పేలుతున్నారన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కార్పొరేట్ పాఠశాలల్లో చదువులా నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అవకాశం కల్పించటాన్ని కకూడా తప్పు పడుతున్నారని మధుసూదనరెడ్డి విమర్శించారు.జగనన్న విద్యాదీవెన ఎంత ఉపయోగపడుతుందో వివరిస్తూ ఇక్కడ చదివే విద్యార్థుల తల్లిదండ్రులను ఎలా అమలు జరుగుతున్నదన్నది అడిగి తెలుసుకున్నారు. ఇలా నిరుపేదలు ఎంతో సంతృప్తిగా ఉంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయటం తగదన్నారు.రాష్ట్రంలోని నిరుపేదల చదువులకు ముఖ్యమంత్రి భరోసాగా నిలిచారన్నారు. పారదర్శకతో కమిషన్లను ఏర్పాటు చేసి ప్రభుత్వోద్యోగాల్లో నియామకాలు చేపడుతున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు తమకు ఇష్టమైన చదువులను చదువుకొనుటకు పైసా ఖర్చులేకుండా ప్రభుత్వం భరిస్తుందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం అయినా ఇలాంటి పథకాలు అందించారా? అని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి ప్రశ్నించారు.



ప్రశంసా పత్రాలను పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు

విద్యార్థులకు ప్రశంసలు: శ్రీకాళహస్తి పట్టణంలో పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ ప్రసంశాపత్రాలు,వెండి పతకాలను అందించారు.విద్యార్థులకు రూ.వెయ్యి నగదు బహుమతితో పాటు వెండి డాలర్‌ను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి అందించారు. ఈ కార్యక్రమాలకు ఎఫౌండేషన్ నిర్వాహకులు మోహన్‌రావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధుగులు శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనంరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యుడు మున్నారాయల్, ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి, వెంకటేశ్వర్లు రెడ్డి, కంచిగురవయ్య, బావాజి, సుమతి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఓ పెద్ద కుంభకోణం బయటపెట్టబోతున్నా

## నారా లోకేష్

**మంగళగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త :**రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఓ పెద్ద కుంభకోణం వచ్చేవారం బయట పెట్టబోతున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లోని సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ 10వ తరగతి పాస్ డిగ్రీ ఫెయిల్ అయిన తెలివితేటలు సీఎం జగన్ రెడ్డి వని ఎద్దేవచేశారు.జగన్మోహన్‌రెడ్డి హాయంలో రా ్ర్టానికి వచ్చిన పరిశ్రమలు ఏమి లేవని,రాష్ట్రం నుంచి వెళ్ళిపోయిన పరిశ్రమలు తప్ప అని ఎద్దేవాచేశారు.పెట్టుబడులు పెట్టాలంటే సీఎంఓలో వాటా ఎంత ఇవ్వాలి అనేచర్చ జరుగుతుందని ఆరోపించారు. గత 3ఏళ్ళలో రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలపై శ్వేతపత్రం విడుదలు చేస్తే చర్చకు సిద ్ధమని నారా లోకేష్ సవాలు విసిరారు. జగన్మోహనరెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్న ప్రతి పరిశ్రమ తెలుగుదేశం ప్రభుత్వం కృషి ఫలితమే అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో 5లక్షల ఉద్యోగుల కల్పన జరిగిందని జగన్ ప్రభుత్వమే ఒప్పుకుందని చెప్పారు.దాదాపు 500 హామీలుఇచ్చిమాట తప్పి మడమ తిప్పిన జగన్మోహనరెడ్డిని 175నియోజకవర్గాలు గెలిపించాలా? అని ప్రశ్నించారు. మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లో సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు.నియోజకవర్గంలో పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ప్రారంభమైన సంజీవని ఆరోగ్యకేంద్రం.ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రుల చుట్టు తిరగలేని డబ్బు ఖర్చు చేయలేని నిరుపేదలు మద్యతరగతి ప్రజల కోసం సంజీవని ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేశారు.ఒక జనరల్ ఫిజిషియన్ అయిన డాక్టర్ క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్,ఫిమేల్ నర్స్ కాంపౌండర్. ఆరోగ్యకేంద్రంలోనే 200కి పైగా రోగనిర్ధారణ పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైనవారికి ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.



# ప్రసూతి ఆస్పత్రిని తరలించడం అన్యాయం

## - సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ

**తిరుపతినగరం, ఆగష్టు 16 ప్రభాతవార్త :** రాయలసీమకే తలమానికమైన పేద మహిళల ప్రసూతి ఆస్పత్రిని నగర పాలక సంస్థగా మార్చడం అధికార దుర అహంకారమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ప్రసూతి ఆస్పత్రి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మొదట ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలోని మహిళలకు ఉన్న ఏకైన ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని తిరుపతి నగర పాలక సంస్థకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. చుట్టు పక్కల ఉన్న స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులు ఉండగా ప్రసూతి ఆస్పత్రిని తరలించడం బాధాకరమన్నారు. మహిళా సంఘాలు మాట్లాడుతూ మహిళలకు ఉన్న ఏకైన ప్రసూతి ఆస్పత్రిని తరలించడం మేము సహించమని, దాని వెంటనే విరమించుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నేతలు రామానాయుడు, మురళీ, చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్, ఏఐటీయూసీ రాధాకృష్ణ, జయలక్ష్మి, నదియా, మంజుల, శశికుమార్, చలపతి, శ్రీరాములు, రామకృష్ణ, శీను, బలరాం, పద్మనాభరెడ్డి, మహేంద్ర, నాగరాజు, కుమార్, బాల, పూర్ణ, మహేంద్ర, రవి, హరిత, ప్రమీల, విజయ, పార్వతి, వనిత, వినయ్, ప్రసాద్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ :ఎస్‌పిడిసిఎల్

**తిరుపతి,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించేందుకు, హోల్‌సేల్ మార్కెట్‌లో గరిష్ట విద్యుత్ కొనుగోళ్ళను తగ్గించి, డిస్కామ్‌ల కార్యకలాపాల వ్యయాన్ని తగ్గించే లక్ష్యంగా పనితీరుసాగించే దిశగా ఏపిఎస్‌పిడిసిఎల్ కృషి చేస్తోంది,. కేంద్ర సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసిఎంసి సహకారంలో ఏపి ఎస్‌పిడిసిఎల్ తమ డిస్కామ్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌ను సమర్ధవంతంగా అమలుచేయాలని యోచిస్తోంది. మంగళవారం తిరుపతిలో ఏపిఎస్‌పిడిసిఎల్ సమన్వయంతో ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ డిస్కామ్ కెపాసాటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ నిర్వహించి విద్యుత్ ఆదా, కొనుగోళ్ళు, మెరుగైన విద్యుత్ సరఫరాపై సమీక్షంచింది. 2070 నాటికినెట్‌జీరో ఎమిషన్స్ సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక ఉపయోగపడుతుందన్నారు.

# ఎస్సీ గురుకులాల్లో సప్లిమెంటరీ విద్యార్థులకు అడ్మిషన్లు

**సచివాలయం, ఆగష్టు 16, ప్రభాతవార్త :** ఈఏడాది పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉతీ ్ర్ణలైన విద్యార్థులకు కూడా ఎస్సీగురుకులాల్లో ఇంటర్ అడ్మిషన్లు ఇవ్వాలని రాష్ట్ర సా ంఘీయ సంక్షేమ శాక మంత్రి మేరుగు నాగార్జున ఆదేశించారు.ఇంటర్‌లో ఎంఈసి,సీఇసి కోర్సులను, ఎంపిసీ,బైపీసీలుగా మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా గురుకులాల సమన్వయకర్త (డిసీఓ)ల సమావేశంలో నాగార్జున గురుకులాల్లో ప్రవేశాలతో సహ పలు అంశాలను సమీక్షించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఒక క్సీటు కూడా మిగిలిపోకుండా చూడాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అలోచన అని చెప్పారు.ఇంటర్మీడియట్ లో ప్రస్తుతం ఉన్న సీట్లు కాకుండా అదనపు సీట్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులను నాగార్జున ఆదేశించారు.గురుకులాల్లో ఎక్కువగా డిమాండ్ లేని ఎంఈసి,సీఇసీ సీట్లను ఎంపిసీ బైపీసీలుగా మారే ్చదు చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.రిజర్వుడు కేటగిరికీ చెందిన విద్యార్థుల సంక్షేమం పట్ల సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.గురుకులాలకు అవసరమైన లైబ్రేరియన్,ఎలక్ట్రిషియన్ ఖాళీలను జిల్లా స్థాయిలో భర్తీ చేసుకోవడానికి కూడా చర్యలు చేపట్టాలని డిసిఓలను మంత్రి ఆదేశించారు.కావాల్సిన నిధులను మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని నాగార్జున పేర్కొన్నారు.



సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

# తిరుపతిలో తెలంగాణ వాసి ఆత్మహత్య

**తిరుపతిక్రైమ్,ఆగస్టు 16ప్రభాతవార్త:** తిరుపతి నగరంలోని వేశాలమ్మగుడి వీదిలో తెలంగాణా నిజామాబాద్‌కు చెందిన వృద్ధుడు (62) ఆత్మహత్య చేసుకున్నట్లు తిరుపతి పోలీసులు భావిస్తున్నారు. నగరంలోని వెస్టు పోలీసుస్టేషన్ పరిధిలోని వేశాలమ్మగుడి ప్రాంతంలో మున్సిపల్ మినరల్ వాటర్ ప్లాంట్‌వెనుక ఖాళీస్థలంలో పంచెతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం వెస్టు పోలీసులకు సమాచారం అందింది. తిరుపతి వెస్టు సిఐ శివప్రసాద్, ఎస్ఐ చలపతి సంఘటనాస్థలికి చేరుకున్నారు. మృతుని జేబులోని రైల్వే టిక్కెట్ ఆధారంగా నిజామాబాద్‌కు చెందిన వ్యక్తిగా తెలుస్తోందన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 0877-2289009,9440796750,9492707027 నంబర్లకు సమాచారం అందించాలని సిఐ శివప్రసాద్ కోరారు. మృతదేహాన్ని శవపంచనామా కోసం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు.

## లక్ష్యసాధనలో వైఫల్యాన్ని ఒప్పుకోకుండా

# కొత్తవి చెబితే విశ్వసనీయత ఏముంటుంది?

- గతంలో ఇచ్చిన ఏ వాగ్దానాన్ని ప్రధాని మోడీ నెరవేర్చలేదు: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి కావాల్సిన చిత్తశుద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేదని మంత్రి కె.తారకరామారావు ఎద్దేవా చేశారు. ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ 2047 సంవత్సరం నాటికి సాధించాల్సిన కొత్త లక్ష్యాలపై మాట్లాడారన్నారు. అవి వినడానికి ఎంతో బాగున్నాయన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన వాగ్దా నాల్లో ఏ ఒక్కటి నెరవేరలేదన్న సంగతిని మోడీ ఇప్పటికైనా గుర్తించాలని కెసిఆర్ ట్విట్టర్‌లో సూచించారు. 2022 నాటికి దేశ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, 2014లో చేసిన వాగ్దానం ఏమైందన్నారు. 2022 నాటికి ప్రతి ఇంటికి సురక్షిత తాగు నీరు, కరెంటు, టాయిలెట్ కల్పిస్తామని 2014లో ఇచ్చిన హామీ మరిచిపోయారన్నారు. 2022 మన దేశ ఆర్థిక వ్యవస్థను ఐదు ట్రిలియన్ డార్లర్లుగా 2018లో హామి ఇచ్చా రన్నారు. 2022 నాటికి ప్రతి ఒక్క భారతీయుడికి ఇల్లు కట్టిస్తామని అది కూడా 2018లో హామి ఇచ్చి మరిచిపోయారన్నారు. వీటిలో ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ప్రధాని నెరవేర్చలేదన్నారు. లక్ష్యసాధనలో ఎదురైన వైఫల్యాన్ని ఒప్పుకోకుండా కొత్త వాటి గురించి చెపితే విశ్వసనీయత ఏముంటుందన్నారు.

# మరణించిన రైతు కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి

## జాతీయ రైతు సంఘం కార్యకర్త విమల్‌కుమార్ కుటుంబానికి రూ.10 లక్షల సాయం



**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతుల పట్ల తన అభిమానం, ప్రేమను మరోసారి చాటుకున్నారు. మరణించిన రైతు కుటుంబానికి అండగా నిలిచారు. నేనున్నానంటూ సాయం అందించారు. వివిధ రాష్ట్రాల నుండి ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి అనంతరం హైదరాబాద్ వచ్చిన జాతీయ రైతు సంఘం కార్యకర్త విమల్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి విమల్‌కుమార్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ నేపధ్యంలో జాతీయ రైతు సమాఖ్య కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు శాంతకుమార్ అధ్యక్షతన మైసూరులో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఆకుటుంబానికి సాయం చేసేలా చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రైతులకు ఉపయోగపడుతున్నాయని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాయని తెలిపార. తెలంగాణ పథకాల గురించి తెలుసుకున్న కర్నాటక రైతాంగం తమ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకాలు కావాలని అమలు చేస్తే బావుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తదనంతరం 10 లక్షల రూపాయలను విమల్ కుమార్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత రైతు సంఘాల అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు, తెలంగాణ రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరావు, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసిలో ఘనంగా కవి సమ్మేళనం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు భావి తరాల వారికి స్ఫూర్తి నిస్తాయని అదనపు కమిషనర్ శృతి ఓజా అన్నారు. స్వాతంత్ర్యం సాధించుకుని 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని అదనపు కమిషనర్ శృతి ఓజా ప్రారంభించారు. జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో కవులు, కళాకారులు, రచయితలు ప్రజలను చైతన్యం కల్పించడంలో వారి పాత్ర అమోఘం అన్నారు. జానపద కళారూపాలు ప్రదర్శన, కవి సమ్మేళనం స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో మరింత శోభనిస్తున్నాయనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి ఉప్పొంగేలా, మువ్వెన్నల జెండా గొప్పతనం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కవితా రూపంలో తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో కవులు తమ కవితల ద్వారా ఆకట్టుకునేలా తమ సాహిత్యం ద్వారా సందేశాన్ని అందించారు. ఈ కవి సమ్మేళనంలో వెంకటేశ్వర్లు, డా.రాఖేష్ భవాన్ని, నరేందర్, పద్మకుమారి, అంతియాబ్‌ఇజాస్, నహీద్, సవిత సోని, షకీల్, షానవాజ్, ధర్మేందర్, ఖైతరాబాద్ ఎస్‌ఈ రత్నాకర్, గాజుల రామారం డిసి ప్రశాంతి, నవీద్ జాఫర్, వాలి హరియాన, ఉమాదేవి, రమణమ్మ, లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు. కవి సమ్మేళనం అనంతనం పాల్గొన్న కవులకు ఈఎన్‌సి జియాఉద్దిన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, సిపిఆర్‌ఓ మహ్మద్ ముర్తుజా, పిఆర్‌ఓ పద్మ కవులను సత్కరించారు.

# కనీస మద్దతు ధరలపై 22న కేంద్ర కమిటీ తొలి భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సాగవుతున్న వివిధ వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఈ నెల 22వ తేదీన తొలిసారిగా భేటీ కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతు సంఘాల నేతలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవడ సాయ ఆర్థిక వేత్తలు ఈ కమిటీలో ఉన్నారు. మొత్తంగా వివిధ రాష్ట్రాల నుండి 29 మంది ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. తొలిసారిగా భేటీ అవుతున్న ఈ కమిటీ తొలుత పరిచయ కార్యక్రమం అనంతరం వివిధ రాష్ట్రాల్లో పంటల సరళి, సాగు నిమిత్తం అయ్యే పెట్టుబడి వ్యయం వంటి అంశాలపై చర్చించనుంది. అంతేకాకుండా కనీస మద్దతు ధరలతోపాటు, జీరో బడ్జెట్ వ్యవసాయం, పంటల మార్పిడి వంటి అంశాలు గూర్చి ప్రస్తావనకు రానుంది. ఇప్పటికే కనీస మద్దతు ధర విషయమై మూడు విధి విధానాలను రూపొందించింది. వ్యవస్థను మరింత ప్రభావవంతంగా, పారదర్శకంగా చేయడం ద్వారా కనీస మద్దతు ధరను అందుబాటులో ఉంచడానికి సూచనలు చేయనుంది. కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైసెస్‌కు మరింత స్వయం ప్రతిపత్తి కల్పించేందుకు సూచనలు చేయనుంది. అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసే అంశాలపై కూడా ఈ కమిటీ సలహాలు ఇవ్వనుంది. అలాగే ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడికి కూడా సలహాలు, సూచనలను కేంద్రానికి ఈ కమిటీ సిఫార్సులను చేయనుంది. కాగా ఈ కమిటీ ఛైర్మన్‌గా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ వ్యవహరిస్తారు. సభ్యులుగా నీతి ఆయోగ్‌కు చెందిన రమేశ్, ఆర్థిక వేత్త సిఎస్‌సి శేఖర్, రైతు భరత్ భుషణ్ త్యాగి, ఎస్‌కెఎంకు చెందిన ముగ్గురు సభ్యులు ఉన్నారు. అలాగే మరికొంత మంది నిపుణులు కమిటీలో భాగస్వామ్యంగా కలిగి ఉన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, సిక్కిం, ఒడిశా నుండి అడిషనల్ చీఫ్ సెక్రటరీలు ఈ కమిటీలో ఉన్నారు. అయితే ఈ కమిటీలో తెలంగాణకు మాత్రం స్థానం కల్పించ లేదు.

- పంటల సరళి, పెట్టుబడుల ప్రస్తావన
- తెలంగాణ నుండి ఎవరికీ కల్పించని ప్రాతినిధ్యం

## పంద్రాగస్టు రోజున టి24 టిక్కెట్లకు విశేష ఆదరణ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పంద్రాగస్టు రోజున రాయితీ కల్పించిన టి24 టిక్కెట్లను జంట నగరాల ప్రయాణికులు భారీగా వినియోగించుకున్నారు. రూ.120 ఉన్న టి24 టిక్కెట్టు ధరను ఆగస్టు 15న రూ.75కు తగ్గించడంతో భాగ్యనగరంలో అత్యధికంగా వినియోగించుకోవడం కొసమెరుపు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ టి24 టిక్కెట్టు ధరను 15న తగ్గించడంతో హైదరాబాద్ రీజియన్లో 17,204, సికింద్రాబాద్ రీజియన్లో 15,829 మంది ప్రయాణికులు ఎక్కువ మొత్తంలో వినియోగించుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. టి24 టిక్కెట్టు ద్వారా రోజు ఆసాంతం సిటీలో ఎక్కడి నుంచి ఎక్కడికయినా ప్రయాణించే సౌలభ్యం ఉందనీ, ఈ టిక్కెట్టును కొనుగోలు చేసి సిటీ బస్సుల్లో తిరగడం ద్వారా ప్రయాణికుల ఖర్చు ఆదా అవుతుందని చెప్పారు. కాగా, జెబిఎస్‌ను సంస్థ వైస్ ఛైర్మన్, ఎండి విసి సజ్జన్నార్ మంగళవారం సందర్శించారు. జెబిఎస్‌లో సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం మనకు ఏమి ఇచ్చింది అనే ఆలోచన చేయకుండా మనం దేశానికి ఎంత మేర సేవ చేయగలుగుతామనే భావనతో వ్యవహరిస్తే స్ఫూర్తివంతంగా ఉంటుందన్నారు.

# ఆధునిక భారత నిర్మాణంలో వాజ్‌పాయ్ పాత్ర అమోఘం: గవర్నర్ హరిచందన్




**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక భారత నిర్మాణంలో భారత రత్న ,దివంగత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయ్ నిర్వహించిన పాత్ర ఆమోఘమని ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.వాజ్‌పాయ్ వర్ధంతి సందర్భంగా రాజ్‌భవన్ ఆవరణలోని ఆయన చిత్రపటానికి ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారత దేశాన్ని వాజపాయ్ ఎంతగానో అభివృద్ధి చేసారన్నారు.గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయిలో రహదారుల నిర్మాణానికి వాజ్‌పాయ్ అత్యంత గుర్తింపును పొందారన్నారు. దేశంలోని నాలుగు మెట్రోపాలిటిన్ నగరాలు,ప్రధాన నగరాలను కలుపుతూ స్వర్ణచతుర్భుజి జాతీయ రహదారు ఏరా ్పటు చేసి,వాటిని గ్రామీణ ప్రాంత రహదారులు ఏర్పాటు చేసి.వాటిని గ్రామీణ రహదారులతో సైతం అనుసంధానం చేసారన్నారు.జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా అమెరికా,రష్యాలతో స్నేహాన్ని కలిగి ఉండటం ఆయన రాజనీతిజ్ఞతకు నిదర్శనమని కొనియాడారు.ఒడిషాలో 1972 నుంచి వాజ్‌పాయ్ మృతి చెందే వరకు పార్టీ అధ్యక్షుడిగా,మంత్రిగా,వివిధ హోదాల్లో ఆయన నాయకత్వంలో పని చేసే భాగ్యం కలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉప కార్యదర్శి సన్యాసిరావులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 108.08 | 2,14,419 | 1,76,492 |
| నారాయణపూర్ | 37.64 | 33.08 | 1,88,249 | 1,69,080 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 42,000 | 65,156 |
| జూరాల | 9.66 | 8.22 | 3,04,082 | 2,98,943 |
| తుంగభద్ర | 105.86 | 104.22 | 84,608 | 79,032 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 4,36,820 | 4,47,961 |
| నాగార్జునసాగర్ | 312.05 | 302.32 | 3,75,316 | 3,38,586 |
| పులిచింతల | 45.77 | 36.77 | 2,88,834 | 2,84,466 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 98.89 | 30,479 | 29,014 |
| సింగూరు | 29.91 | 28.56 | 2,824 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 2,430 | 2,430 |
| శ్రీరామసాగర్ | 90.31 | 80.66 | 44,871 | 38,865 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 1,368 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 20.23 | 5,605 | 8,337 |
| కడెం | 7.60 | 5.79 | 7,748 | 5,550 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.21 | 40,874 | 24,359 |

# లలితా వారి డైమండ్ జ్యుయెలరీ ఎగ్జిబిషన్





**హైదరాబాద్ - ప్రభాతవార్త:** వజ్రాలు గనుల నుంచి చాలా దూరం ప్రయాణించి విక్రయానికి వస్తాయి. వాటిలో అద్భుతమైన, అందమైన వజ్రాలను మీరు సులభంగా ఎంచుకోవడం కోసం లలితా జ్యుయెలరీ ప్రత్యేకమైన డైమండ్ జ్యువెల్లరి ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తోంది. దీని ద్వారా అరుదైన, అద్భుతమైన, అందమైన వజ్రాభరణాలను అతి తక్కువ ధరకు అందిస్తోంది. ఇది సరైన, గొప్ప అవకాశం. మహోన్నతమైన ఈ గొప్ప మరియు మెరిసే డైమండ్ జ్యుయెలరీ ఎగ్జిబిషన్ లలితా జ్యువెల్లరి, సోమాజిగూడ షోరూంలో మొదలైంది. ఈనెల (ఆగస్టు) 11 నుంచి 22వ తేదీ వరకు జరుగనుంది. ప్రపంచవ్యాప్తంగా సేకరించిన అరుదైన, అందమైన నగలు ఈ ప్రదర్శనలో నెలకొన్నాయి. విశేషం ఏంటంటే, వ జ్రాభరణాలు క్యారెట్‌కు మార్కెట్ కంటే అతి తక్కువ ధరకు ఇక్కడ లభిస్తాయి. అంతేకాకుండా వీ.ఏ ఛార్జీలలోనూ ప్రత్యేక తగ్గింపు కలదు. ఇక్కడ అతి చిన్న ఉంగరం నుంచి అతిపెద్ద నెక్లెస్ వరకు ఉన్నాయి. అలాగే, కమ్మలు బ్రేస్‌లెట్, గాజులు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. కళ్లను మిరమిట్లుగొలిపే ఈ విస్తృతశ్రేణి నగల ప్రదర్శన హైదరా బాద్‌కే అతిపెద్ద మకుటంగా నిలుస్తోంది. ఈ వ జ్రాభరణాలకు అంతర్జాతీయ స్థాయి నాణ్యత సర్టిఫికెట్ కలదు. నాణ్యతలో లలితా జ్యుయెలరీ ఎక్కడా రాజీ పడలేదు. వజ్రాభరణాలు కొనేటప్పుడు కలర్ (రంగు) చాలా కీలకమైన అంశ్శం. లలితా జ్యువెల్లరి ఈ-ఎఫ్ కలర్ గ్రేడ్ వజ్రాలను మాత్రమే విక్రయిస్తుంది. అలాగే అన్నింటికీ వీవీఎస్ క్లారిటీ కలదు. అందువల్ల నాణ్యత 100 శాతం నిర్ధారణ అవుతుంది. (జీ-హెచ్ అనే నాణ్యత తక్కువైన కలర్ గ్రేడ్‌ను విక్రయించడం లేదు) అలాగే సులభమై బైబ్యాక్ పాలసీని లలితా జ్యువెల్లరి తమ ప్రియమైన వినియోగదారులకు కల్పిస్తోంది. వజ్రాభరణాలుగా మార్చుకునేందుకు 100 శాతం కలదు. బంగారంగా, నగదుగా అయితే 85 శాతం బైబ్యాక్ కలదు. అదనపు వివరాలకు 6-3-883, ఏస్‌బీఆర్ సౌక్, రాజీవ్ గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్ అనే చిరునామాలో లేదా ఫోన్ : 9133323016 నెంబరులో సంప్రదించవచ్చు.

# విమానాశ్రయంలో కన్నుల పండువగా జాతీయ గీతాలాపన



**శంషాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంత ర్జాతీయ విమానాశ్రయంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జరిగింది. సిఐఎస్ఎఫ్ సిబ్బందితో పాటు రక్షా సిబ్బంది విమాన ప్రయా ణికులు మరియు విద్యార్థులు సామూహిక జాతీయ గీతాలాపన కార్య క్రమంలో పాల్గొన్నారు.మంగళవారం ఉదయం 11:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పనికర్ పాల్గొన్నారు.ఆయనతో పాటు ఎయిర్‌పోర్టులోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.శంషాబాద్ పట్టణంలోని ఎస్ఆర్ డిజే స్కూల్ పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు అధ్యాపకులు జాతీయ గీతాలాపన చేశారు.అధికారులు విద్యార్థులు కలిసి స్వాతంత్ర సమరయోధుల పేర్లతో నినాదాలు చేశారు.

# ఉల్లాసంగా కొనసాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బాపుపేట్ ప్రభుత్వ అభ్యుదయ ప్రాథమికోన్నత పాఠశాల 1979-80 సంవత్సరం 7వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం బాపుపేట్‌లో జరిగింది. ఆద్యంతం ఉల్లాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు అయిన నాలువల గంగారావు, పెరుక జలపతిరావు, తోట భూమయ్య, మూలస్తం చంద్రయ్య, దొమ్మాటి లక్ష్మీనారాయణ, దేవిశెట్టి రాజమౌళి, అటెండర్ అహమ్మద్ హుస్సేన్‌లను ఘనంగా సన్మానించారు. కోవిడ్ ఫ్రంట్ వర్కర్‌గా సేవలందించిన సిరిసిల్ల ఏఎస్‌ఐ వి.శ్రీనివాసాచారి, కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ వీరగోని శ్రీనివాస్, ఆర్ఎంపి దూల మల్లేశంలను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే, పూర్వ విద్యార్థులు పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ దేవిశెట్టి శ్రీనివాస్, లండన్‌లో స్థిరపడిన మురికి సురేష్, కొండ శ్రీనివాస్, ఎం.జ్ఞానేశ్వర్, జుట్టు రమేశ్, ఎం.దామోదర్, వి.శ్రీనివాస్, డి.మల్లేశం, నాగయ్య, ఓ.మల్లేశం, జి.అశోక్ రావు, ఆర్.శ్రీనివాస్, స్వర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌పై చర్చ

## క్షమాపణలు చెప్పడం.. పార్టీ వీడొద్దంటూ వీడియో

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై నేతలు తీవ్రస్థాయిలో చర్చించుకుంటున్నారు. ఎప్పుడు ఫైర్‌గా ఉండే రేవంత్‌రెడ్డి ఇప్పుడు వీడియోలలో మాట్లాడుతున్న తీరును గమనించిన నేతలు రేవంత్ మెత్తపడ్డారు అంటూ వ్యాఖ్యానించుకుంటున్నారు. ఆగ్రహం, దూకుడుగా వ్యవహరించే రేవంత్‌రెడ్డి ఇటీవల కాలంలో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్షమాపణలు చెప్పడం పార్టీలో మొదట చర్చనీయాశంగా మారిం ది. ఆ తరువాత పార్టీలో ఎవరు పోయినా పర్వాలేదు, ఏమీ కాదూ అంటూ వ్యాఖ్యలు చేసి తాజాగా ఎవరు వెళ్లవద్దంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ నేత లు ఎవరూ ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోను కావద్దని అంటూ వ్యాఖ్యలు చేసి, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అంటున్నారు. క్యాడర్, లీడర్‌లలో నమ్మ కా న్ని కలిగించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు నేతలు బుజ్జ గిం చే ప్రయత్నం రేవంత్ చేస్తుండడంచూసి నేతలు ఆశ్యర్యం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్‌ఎఆర్‌ఎఫ్‌బిఆర్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం



తుర్కపల్లి సమీపంలో జీనోలమ్‌వ్యాలీలో ఐసిఎంఆర్ సెంటర్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తదితరులు

- ఈ కేంద్రం ఏర్పాటుకు ప్రధాని ప్రత్యేక చొరవ
- జీనోమ్‌వ్యాలీలో ఐసిఎంఆర్‌ను సందర్శించిన కేంద్ర పర్యాటక మంత్రి కిషన్‌రెడ్డి

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నగర సమీపంలో నేషనల్ ఎనిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయో మెడికల్ రీసెర్స్ సెంటర్ (ఐసిఎంఆర్-ఎన్ఎఆర్ఎఫ్‌బిఆర్) ఏర్పాటు అభినందనీయమని, హర్షించదగ్గ విషయమని, దీని ఏర్పాటుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 18నవంబరు 2015లోనే రిసెర్చ్ కేంద్రం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని 346కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టేందుకు మంత్రి మండలిలో ఆమోదం తెలిపారని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి సమీపంలో ఉన్న జీనమ్‌వాలీలోని ఆ ఐసిఎంఆర్ కేంద్రాన్ని కేంద్ర మంత్రి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దీని ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం వంద ఎకరాల స్థలాన్ని కేటాయించిందని అన్నారు.

ఐసిఎంఆర్-నేషనల్ యూనిమల్ రిసోర్సు ఫెసిలిటి ఫర్ బయో మెడికల్ రీసర్చ్ నిర్మించటంపై జాతీయ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం సైతం హర్షం వ్యక్తం చేసిందని మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సుమారు 4లక్షల చ.అ.స్థలంలో నిర్మించబడ్డ పరిశోధన కేంద్రంలో, చిన్న జంతువులు (ఎలుకలు,చిట్టెఎలుకలు,గినియా పంది, కుందేలు) , పెద్ద జంతువులపై (కోతి,గొర్రెలు,మేక, కుక్క,పంది, గుర్రం) బయోమెడికల్ పరిశోధన కార్యకలాపాలు కొనసాగుతాయని అన్నారు. దీంతో పాటుగా వివిధ జాతుల ప్రయోగాత్మక జంతువుల కోసం అత్యాధునిక మౌళిక సదుపాయాలతో ప్రత్యేక భవనాలు నిర్మించబడినట్లు తెలిపారు. అంతే కాకుండ ఈ ఇన్స్టూట్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఇటిపి), మురుగునీరు నీటిశుద్ది కర్మాగారాన్ని (ఎస్‌టిపి) కూడ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇక్కడ ఎన్ఎఆర్ఎఫ్‌బిఆర్ క్యాంపస్‌లో ఉత్పన్నమయ్యే ద్రవవ్యర్థాలు ఈ సదుపాయాలతో ఇక్కడే శుద్ది చేయబడుతుందన్నారు. రీసైకిల్ చేసిన నీటిని గార్డెనింగ్ ప్రయోజనాల కోసం, శీతలీకరణ యంత్రంలో ఉపయోగిస్తారని అన్నారు. ఈ ఇన్స్టూట్ త్వరలో 3మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని దాని ద్వారా సాదారణ కార్యకలాపాల కోసం వినియోగించే విద్యుత్ రీసర్చ్ సెంటర్‌లో సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను వినియోగించనుందని అన్నారు. దేశంలో మానవులు, జంతువులకు వచ్చే ప్రమాదకర వైరస్ వ్యాధుల బారి నుంచి ఆరోగ్యంను రక్షించుకోవటానికి అనేక రకాల పరిశోధనలు చేసుకోవటానికి ఈ బయోమెడికల్ రీసర్చ్ సెంటర్ ప్రపంచ స్థాయిలో ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. కోవిడ్ వంటి ప్రమాదకర వైరస్ వ్యాధులను కూడ ఈ రిసర్చ్ సెంటర్‌లో పరిశోధనలు చేయటానికి అనువుగా ఉంటుందన్నారు. ఆ తరువాత కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, ఎస్.మల్లారెడ్డి, బుద్ది శ్రీనివాస్, జిల్లా నాయకులు వి.హృదయ్‌కుమార్, మండల కమిటీ అధ్యక్షులు కైర యాదగిరి,ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# తొలిసారిగా మహిళా క్రికెట్‌లో ఎఫ్‌టిపి

## మూడేళ్లపాటు 300కుపైగా మ్యాచ్‌లు

## ఐసిసి నిబంధనావళి షెడ్యూలు జారీ

**దుబాయి:** తొలిసారిగా మహిళా క్రికెట్‌కు సంబంధించి భవిష్యత్ పర్యటనల కార్యా చరణ(ఎఫ్‌టిపి)లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదలచేసింది. వచ్చే మూడేళ్లపాటు అన్ని పార్మాట్లలో ద్వైపాక్షిక సిరీస్‌లను నిర్వహిస్తోంది. ఐసిసి మహిళా చాంపియన్‌షిప్ ఈవెంట్‌లోభాగంగా పదిటీమ్‌లు వన్డేసిరీస్‌లను ఆడతాయి. దీనితో భారత్ వేదిగా జరిగే వన్డేప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించే అవకాశం జట్లకు ఉంటుంది. 2022:25 ఎఫ్‌టిపిలో ఐసిసితోపాటు ద్వైపాక్షిక సిరీస్‌లను కలుపుకుని దాదాపు 300కిపైగా మ్యాచ్‌లు జరుగుతాయని అంచనా. ఇందులో ఏడు టెస్టులు, 135 వన్డేలు, 159 టి20లున్నాయి. మరిన్ని మ్యాచ్‌లునిర్వహించాలని సభ్యదేశాలు విశేషంగా కృషిచేసాయని ఐసిసి వెల్లడించింది. భారత్ ద్వైపాక్షిక సిరీస్‌లలోనే 59 మ్యాచ్‌లు ఆడుతుంది. మూడేళ్ల వ్యవధిలో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, విండీస్‌జట్లతో భారత్‌మ్యాచ్‌లను ఆడుతుంది. ఇందులో కొన్ని ద్వైపాక్షిక, ట్రైసిరీస్‌లు కూడా ఉన్నాయి.పాక్‌తో ఒక్క సిరీస్‌కూడా లేదు. 2023 డిసెంబరులో ఇంగ్లండ్, ఆసీస్‌తో టీమిండియా ఒక్కో టెస్టుమ్యాచ్ ఆడుతుంది. 2025లో భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ జరుగుతుంది. మల్టీఫార్మాట్‌లో ఇంగ్లండ్ ఆసీస్‌లమధ్య రెండు యాషెస్ సిరీస్‌లునిర్వహిస్తారు. ఒకటెస్టు, మూడేసి వన్డేలు, టి20లతోకూడిన సిరీస్‌ను ఆయా దేశాలపిచ్‌లమీద ఆడతాయి. ఇంగ్లండ్, ఆసీస్, దక్షిణాఫ్రికా, భారత్ జట్లుమాత్రమే టెస్టులు ఆడతాయి. ఇతర జట్లు ఎక్కువగా టి20సిరీస్‌లకు మొగ్గుచూపించాయి. ఎఫ్‌టిపి షెడ్యూల్‌ను రూపొందించడం మహిళల క్రికెట్‌లో ఒక అద్భుతమని, ఎఫ్‌టిపి కేవలం భవిష్యత్తు పర్యటనలకోసమే కాకుండబా మహిళా క్రికెట్‌పునాదులు పటిష్టంచేసేందుకు ఉపకరిస్తుందని ఐసిసి ప్రకటించింది. న్యూజిలాండ్ వేదికగా జరిగిన మహిళల వన్డేప్రపంచకప్‌లో హోరాహోరీచూసామని అందుకే ఎఫ్‌టిపిలో మరిన్ని మ్యాచ్‌లునిర్ణయించామని ఐసిసి జనరల్‌మేనేజర్ వసీమ్ ఖాన్ తెలిపారు. ఐసిసి మెగాటోర్నీల్లో ఫిబ్రవరి 2023లో దక్షిణాఫ్రికా వేదికగా టి20 ప్రపంచకప్, సెప్టెంబరు అక్టోబరు 2024లో బంగ్లాదేశ్ వేదికగా పొట్టిప్రపంచకప్, సెప్టెంబరు అక్టోబరు 2025లో భారత్‌లో జరిగే వన్డేప్రపంచకప్‌లలో భారత్ జట్టు ఆడుతుంది. ఇంగ్లండ్‌తో ఈ ఏడాది సెప్టెంబరు 10నుంచి 24 వరకూ మూడు టి20లు, మూడు వన్డేలు, డిసెంబరులో ఆస్ట్రేలియాతో ఐదు టి20ల సిరీస్, వచ్చే ఏడాదిజనవరిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్,భారత్‌తో కూడిన ట్రైసిరీస్‌లో నాలుగు టి20లు, 2023జూన్‌లో బంగ్లాదేశ్‌తో మూడు వన్డేలు, మూడు టి20లు, భారత్ వేదికగా సెప్టెంబరు అక్టోబరు 2023లో దక్షిణాఫ్రికాతో మూడు టి20లు, మూడు వన్డేలు, కివీస్‌తో మూడు టి20లు, మూడు వన్డేలు2023డిసెంబరులో ఇంగ్లండ్‌టో టెస్ట్, మూడు టి20లు, అదేనెలలో ఆసీస్‌తో ఒక టెస్టు,మూడు టి20లు, మూడు వన్డేలు, 2024 నవంబరులో ఆసీస్‌తో అక్కడే మూడు వన్డేలు, 2024 డిసెంబరులో విండీస్‌తో మూడు వన్డేలు,మూడు టి20లు, 2025 జనవరిలో ఐర్లాండ్‌తోమూడు వన్డేలు, మూడు టి20లు ఉంటాయి.



## బిసిసిఐ మాజీ కార్యదర్శి అమితాబ్‌చౌదరి మృతి

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ కార్యదర్శి అమితాబ్ చౌదరి గుండెపోటుతో మృతిచెందారు. రిటైర్డ్ సీనియర్ ఐపిఎస్ అధికారి అయిన అమితాబ్‌చౌదరి జార్ఖండ్ పబ్లిక్‌సర్వీస్‌కమిషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ఆయన హయాంలో జర్ఖాండ్‌కు ఫస్టక్లాస్ హోదా వచ్చింది. జార్ఖండ్ రాష్ట్రానికి ఫస్టక్లాస్ హోదా వచ్చినతర్వాత ఎంఎస్‌దోనీ బీహార్‌నుంచి జార్ఖండ్ టీమ్‌కు మారాడు. రాంచీలోప్రపంచస్థాయిలో జర్ఖాండ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం నిర్మించడంలో అమితాబ్‌చౌదరి ఎంతో చొరవచూపించాడు. కోహ్లీ, అప్పటికోచ్ అనిలక్ష్‌కుంబ్లేలమధ్య విభేదాలు తలెత్తినపుడు అమితాబ్‌చౌదరి జోక్యంతో సర్దుబాటుజరిగింది.



## కెకెఆర్ జట్టులోకి జానీ బెయిర్‌స్టో

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన కెకెఆర్ యుఎఇ వేదికగా జరగనున్న ఇంటర్నేషనల్ లీగ్ టి20లో అబూదాబి నైట్‌రైడర్స్ జట్టును కొనుగోలుచేసింది. 14 మందితోకూడిన అబూదాబి నైట్‌రైడర్స్ జట్టును కెకెఆర్ యాజవాన్యం మంగళవారం ప్రకటించింద.ఇ ప్రస్తుతం ఐపిఎల్‌లో కెకెఆర్‌కు ఆడుతున్న ఆండ్రీ రసెల్, సునీల్‌నరైన్‌లు యుఎఇ టి20లీగ్‌లోనూ అబూదాబి నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తుననఆనరు. వీరితోపాటు ఇంగ్లండ్ స్టార్ జానీ బెయిర్‌స్టో, ఐర్లాండ్ విధ్వంసకర ఆటగాడు పాల్‌స్టిర్లింగ్, లంక క్రికెటర్లు చరిత్ అసలంక, లాహిరు కుమారలు ఉన్నారు. కొలిన్ ఇంగ్రామ్, అకిల్‌హోసేన్‌లను కూడా ఎంపికచేసింది. కెకెఆర్ సిఇఒ వెంకీ మైసూర్ మాట్లాడుతూ క్రికెట్‌లో ప్రపంచ వ్యాప్తంగా మా అడుగులు వేయడం గొప్ప లక్ష్యం సాధించినట్లయిందని అన్నారు. ఐపిఎల్‌లో కేకెఆర్ కరీబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో టికెఆర్ తాజాగా ఐఎల్‌టి20లో ఎడికెఆర్ అని ఆయన అన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు ఐర్లాండ్‌క్రికెటర్ గుడ్‌బై

**లండన్:** ఐర్లాండ్‌క్రికెట్‌జట్టు ఆల్‌రౌండర్, స్టార్ హిట్టర్ కెవిన్ ఓబ్రెయిన్ తన అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. 38 ఏళ్ల కెవిన్ 2006 జూన్‌నెలలో జాతీయ జట్టుతరపున అరంగేట్రంచేసాడు. ఇక రిటైర్మెంట్‌కు సంబంధించి ఓబ్రెయిన్ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటన విడుదలచేసాడు. ఐర్లాండ్ జట్టునుంచి తాను ఈరోజు రిటైర్ అవుతున్నట్లు మంగళవారం వెల్లడించి తన 16 ఏళ్లక్రికెట్ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు తెలిపాడు. అరివీరభయంకర అటగాడుగా పేరొందిన బ్రెయిన్ ఐర్లాండ్‌మేటిజట్లను కూడా కొన్ని కీలక సందర్భాల్లో ఐర్లాండ్ ఓడించిందంటే బ్రెయిన్‌ప్రతిభేనని చెప్పాలి. 2007 ప్రపంచకప్‌లో ఐర్లాండ్ రెండోరౌండ్‌కు చేరింది. ఇక ఆటోర్నీలో ఓబ్రెయిన్ చెలరేగడంతో పాకిస్థాన్ మట్టికరిచింది. 2011లో భారత్‌లోప్రపంచకప్‌లో ఎప్పటికీ గుర్తిండిపోయే ఇన్నింగ్స్‌ను బ్రెయిన్ ఆడాడు. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆతడు 63 బంతుల్లోనే 113 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ విధించిన 328 పరుగుల లక్ష్యాన్ని ఐర్లాండ్ ఛేదించడంలో ఓబ్రెయిన్ కీలకంగా ఉన్నాడు. ఇంగ్లండ్‌ఐు మూడు వికెట్ల తేడాతో ఐర్లాండ్ ఓడించింది. వన్డే ప్రపంచకప్‌లో సెంచరీ సాధించిన నలుగురు ఐరిస్‌బ్యాటర్లలో ఓబ్రెయిన్ ఒకరడు. మిగిలినముగ్గురు విలియమ్ పోర్టర్‌ఫీల్డ్, ఎడ్‌జాయిస్ పాల్ స్టిర్లింగ్‌లున్నారు. టి20 ప్రపంచకప్ 2021లో షార్జాక్రికెట్‌స్టేడియంలో నమీబియాతో జరిగినమ్యాచ్‌లో చివరిసారి ఓబ్రెయిన్ ఆడాడు. ఆతడు 2019లో లండన్‌లోని ఐకానిక్ లార్డ్స్‌గ్రౌండ్‌లోకూడా ఆడాడు. తన కెరీర్‌లో మూడు టెస్టులు, 153 వన్డేలు, 110 టి20లు ఆడిన ఓబ్రెయిన్ నాలుగు సెంచరీలు, 24 అర్ధసెంచరీలు చేసాడు. మంచి బ్యాటర్‌గానేకాకుండా మీడియం పేస్‌బౌలర్‌గా పేరుపొందాడు. బౌలింగ్‌లో 172 వికెట్లుతీసాడు.






# ఆసియాకప్ టోర్నీకి అఫ్ఘాన్ జట్టు ఎంపిక

**కాబూల్:** యుఎఇలో ఈనెల 27వ తేదీనుంచి జరిగే ఆసియాకప్‌కోసం 17 మంది జట్టు సభ్యులతో జట్టును ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది.ఐర్లాండ్‌లో జరుగుతున్న టి20 సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు సారథ్యం వహిస్తున్న మహ్మద్ నబీ ఆసియాకప్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. షరాపుద్దీన్ అష్రాఫ్ స్థానంలో సమీవుల్లా షిన్వారీ జట్టులోకి వచ్చాడు. మణికట్టు స్పిన్నర్ నూర్ అహ్మద్‌కూడా జట్టులోకి వచ్చాడు. ముజీబ్‌ఉర్ రెహ్మాన్, రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్ లాంటి స్పిన్నర్లతో ఆఫ్ఘాన్ జట్టు స్పిన్ విభాగం దుర్భేధ్యంగా కనిపిస్తోంది. ఇక నజీబుల్లా జద్రాన్‌జట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గత సంవత్సరం టి20 ప్రపంచకప్ జట్టులో రెగ్యులర్ ప్లేయర్‌గా ఆడిన గుల్బాదిన్‌నైబ్ జట్టుకు ఎంపిక కాకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఆతడు టి20 ప్రపంచకప్‌నుంచి జట్టుకు ఎంపికకాలేదు. జట్టులో ఇక అఫ్సర్‌జజాయ్, వికెట్ కీపర్‌గా వచ్చాడు.అజ్మతుల్లా ఒమర్జాయ్, ఫరీద్ అహ్మద్‌మాలిక్, ఫజల్ హక్ ఫారూఖీ, హష్మతుల్లా షాహిదీ, హజ్రతుల్లా జజాయ్, ఇబ్రహీం జద్రాన్, కరీంబుల్; రెహమాన్, ముజీబ్, ముజీబ్‌హక్, నూర్ అహ్మద్; రహ్మానుల్లా గుర్బాజ్ రషీద్‌ఖాన్, సమీవుల్లా షిన్వారీలను ఎంపికచేసినట్లు ఆఫ్ఘన్ క్రికెట్‌బోర్డు వెల్లడించింది. ముగ్గురు రిజర్వు ఆటగాళ్లను కూడా ఎంపికచేసింది. నిజత్ మసూద్, కైస్ అహ్మద్, షరాపుద్దీన్ ఆష్రఫ్‌లను తీసుకుంది. ఈనెల 27న గ్రూప్‌బిలో శ్రీలంకతో ఆఫ్ఘనిస్తాన్‌జట్టు తలపడుతున్నది. 30వ తేదీ బంగ్లాదేశ్‌తో రెండోమ్యాచ్ ఆడుతుంది.

## 18నుంచి హరారేలో జింబాబ్వే వర్సెస్ ఇండియా

**హరారే:** జింబాబ్వేతో మూడురోజుల సిరీస్‌కోసం భారత జట్టు హరారేకు చేరుకుంది. మొదటి వన్డే హరారేస్పోర్ట్స్‌క్లబ్‌లో ఈనెల 18వ తేదీజరుగుతుంది. మూడు మ్యాచ్‌లను కూడా అదే వేదికపై నిర్వహించనున్నట్లు జింబాబ్వే క్రికెట్ బోర్డుప్రకటించింది. భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12.45 గంటలకు టీమిండియా జింబాబ్వేమధ్య వన్డేమ్యాచ్‌లు జరుగుతాయి. సోనీ స్పోర్ట్స్‌నెట్‌వర్క్, సోనీలివ్‌లో ప్రత్యక్షప్రసారం అవుతాయి.జింఆబ్వేలో సూపర్‌స్పోర్ట్‌టివిలో మ్యాచ్‌లుచూడొచ్చు. భారత్ జట్టుపరంగా క8ఎల్‌రాహుల్, శిఖర్‌ధావన్, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్; రాహుల్‌త్రిపాఠి, దీపక్ హుడా, షాబాజ్ అహ్మద్, అక్షర్‌పటేల్, ఇషాన కిషన్, సంజూశాంసన్, శార్దూల్‌ఠాకూర్, కుల్దీప్‌యాదవ్, ఆవేశ్‌ఖాన్, ప్రసిద్‌కృష్ణ, వమ్మద్ సిరాజ్, దీపక్ చాహర్‌లు ఉన్నారు. మూడుమ్యాచ్‌లు 18,20,22 తేదీల్లో జరుగుతాయి. జింబాబ్వేజట్టులో రెగిస్ చకబ్వా(కెప్టెన్), తనకాచివాంగా, బ్రాడ్లీ ఎవాన్స్, ల్యూకక్ష్ జోంగ్వే, ర్యాన్‌బర్ల్, ఇన్నోసెంట్‌కైయా, కైటానో టకుడ్జ్వానాషే,క్లైవ్ మడాండే, వెస్లీ మాధెవెరే, తాడివానాషేమారుమని, జాన్‌మసారా, టోనీ మున్యోంగా, రిచర్డ్‌టరాంగార్వా, సికందర్‌రజా, మిల్టన్ షుంబా, డోనాల్డ్ తిరిపానో, విక్టర్ నయౌచిలు ఉన్నారు. బంగ్లాదేశ్‌ను స్వదేశంలో టి20 వన్డేసిరీస్‌లలో 2:1తో ఓడించిన జింబాబ్వే ఆత్మవిశ్వాసంతో ఉంది. రెగ్యులర్ కెప్టెన్ క్రెయిన్ ఎర్విన్ గాయంకారణంగా జట్టుకు దూరం అయితే ఆతడిస్థానంలో చకబ్వా కెప్టెన్‌గా వస్తున్నాడు. కోచ్‌గా భారత్‌జట్టుకు వివిఎస్ లక్ష్మణ్ వ్యవహాటిస్తున్నారు. గాయంనుంచి కోలుకోవడంతో కెఎల్‌రాహుల్‌ను ఎంపిక చేసారు. వాషింగ్టన్‌సుందర్ గాయంతో దూరం అయితే షాబాజ్ అహ్మద్‌తో భర్తీచేసింది.

# 8 మెట్రో నగరాల్లో పెరిగిన ఇళ్ల ధరలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కరోనా సంక్షోభం తర్వాత దేశంలో నిర్మాణ రంగంలో వృద్ధి కనబడుతోంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నివాస గృహాలకు డిమాండ్ పెరిగింది. అదే సమయంలో నిర్మాణ వ్యయం పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎమినిది ప్రధాన నగరాల్లో ఇళ్లు, నివాస సముదాయాల ధరల్లో ఐదు శాతం వార్షిక పెరుగుదల కనిపించిందని ఒక నివేదిక తెలిపింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో గృహాల ధరలు గరిష్ఠంగా 10 శాతం పెరిగాయి. రియల్టర్ల అత్యున్నత సంస్థ 'క్రెడాయ్', రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా, డేటా అనలిటిక్ సంస్థ 'లియాసెస్ ఫక్షరాస్' ఎనిమిది ప్రధాన నగరాల్లో నివాస సముదాయాల ధరల రిపోర్టును తాజాగా విడుదలచేశాయి. ఈ జాబితాలో ఢిల్లీ-ఎన్సీర్, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, పుణె, అహ్మదాబాద్‌లు ఉన్నాయి. ఈ యేడాది రెండవ త్రైమాసికం సమయంలో దేశంలో నివాస ధరలు కరోనా మహమ్మారికి ముందు స్థాయులను అధిగమించాయని ఈ నివేదిక పేర్కొంది. ఇది డిమాండ్‌కు సరిపోయే సరఫరాను సూచిస్తోందని తెలిపింది. డేటా ప్రకారం, ఈ సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అహ్మదాబాద్‌లో గృహాల ధరలు సంవత్సరానికి 9శాతం పెరిగి చదరపు అడుగు ధర రూ.5,927కి చేరుకుంది. బెంగళూరులో చదరపు అడుగుకు 4శాతం ధర పెరిగి రూ.7,848కి చేరుకోగా, చెన్నైలో ఒక్క శాతం మాత్రమే పెరిగి చదరపు అడుగు రేటు రూ.7,129కి చేరుకుంది. హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు ఏప్రిల్-జూన్‌లో చదరపు అడుగుకు రూ.9,218గా ఉంది. గతేడాదితో పోలిస్తే హైదరాబాద్‌లో చదరపు అడుగు ధర 8శాతం పెరిగింది. కోల్‌కతాలో నివాస ప్రాపర్టీల ధరలు కూడా 8శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.6,362కి చేరుకున్నాయి. అత్యంత ఖరీదైన రియల్ ఎస్టేట్ మార్కెట్ అయిన ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో మాత్రం నివాస గృహాల ధరలు ఒక్క శాతమే పెరిగి చదరపు అడుగుకి రూ.19,677 వద్ద ఒక శాతం మాత్రమే పెరిగాయి.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దేశీయంగా వెలువడిన గణాంకాలు మార్కెట్లను నడిపించాయి. రిటైల్, టోకు ధరల ద్రవ్యోల్బణాలు కాస్త తగ్గుముఖం పట్టడం సెంటిమెంట్‌ను బలపరించింది. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే నెల జరిగే పరపతి సమీక్ష విధానంలో రేట్ల పెంపు నిర్ణయాన్ని ఆర్‌బిఐ పక్కన పెట్టొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి. దీనికి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లకొనుగోళ్లు కూడా సూచీలకు కలిసొచ్చింది. ఉదయం 59,675పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ చివరికి 379.43 పాయింట్లు లాభపడి 59,842.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 127.10 పాయింట్లు పెరిగి 17,825.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, హిందు స్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి సంస్థల షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, ఎన్‌టి పిసి వంటి షేర్లు నష్టపోయాయి.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 112 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 134 |
| విత్ స్కిన్ | (with skin) | 194 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 221 |

# ఉద్యోగులకు ఆపిల్ ఉద్వాసన

**ముంబై, ఆగస్టు 16:** ప్రతికూల మార్కెట్ పరిస్థితులు, మాంద్యం భయాలతో దిగ్గజ సంస్థలు ఉద్యోగుల నియామకాల్ని నిలిపివేస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించింది. టెస్లా, మైక్రోసాఫ్ట్ బాటలో మరికొన్ని సంస్థలు నడుస్తున్నాయి. ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. ఇప్పటికే తొలగింపుపై ఉద్యోగులకు మెయిల్ పెట్టింది గూగుల్. ఈ నేపథ్యంలో ఆపిల్ గత వారంలో 100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని తొలగించింది. ప్రస్తుతం ఆపిల్‌లో తొలగింపు అంశం చర్చాంశనీయంగా మారాయి. మరోవైపు వర్క్ ఫ్రం హోమ్ చేస్తున్న ఉద్యోగుల్ని ఆఫీస్‌కు రావాలంటూ ఆపిల్ డెడ్‌లైన్ విధించింది. ప్రస్తుతం కొవిడ్-19 తగ్గి కార్యకలాపాలు నిర్విరామంగా కొనసాగుతుండడంతో వర్క్ ఫ్రం హోమ్‌కి స్వస్తి పలకనుంది. కొవిడ్‌తో ఆపిల్ ఉద్యోగులు హైబ్రిడ్ వర్క్ పేరుతో వారానికి రెండు రోజులు మాత్రమే ఆఫీస్‌కు వచ్చేవారు. ఆ తర్వాత ఆ పనిదినాల్ని వారానికి మూడు రోజులకు పెంచింది.



# క్షీణిస్తున్న ఝున్‌ఝున్‌వాలా షేర్లు

**ముంబై, ఆగస్టు 16:** స్టాక్ మార్కెట్ బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా హఠాన్మరణం చెందిన విషయం విదితమే. ఆయన మరణం తర్వాత తొలిసారి ప్రారంభమైన స్టాక్ మార్కెట్‌లో బిగ్‌బుల్‌కు చెందిన అన్ని షేర్లు కుంగిపోతున్నాయి. ముఖ్యంగా యాప్‌టెక్ లిమిటెడ్,స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ షేర్లు 5శాతం క్షీణించాయి. టైటాన్ షేర్లు 1.54శాతం క్షీణించగా, గత వారం మార్కెట్ ముగిసే సమయానికి ఈ షేర్లు విలువ రూ.2,471.95 ఉండగా, ఇప్పుడు అదే షేరు ధర రూ.2,433 వద్ద ట్రేడింగ్‌ను కొనసాగిస్తుంది. జూన్ నెల త్రైమాసికంలో టైటాన్ కంపెనీలో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా, ఆయన భార్య రేఖ షేర్లు 5.10 శాతంతో రూ.11,086.9 కోట్లుగా ఉంది. తొలి త్రైమాసికంలో యాప్ టెక్ లిమిటెడ్‌లో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా 23.40 శాతంతో రూ.225 కోట్లను పెట్టుబడులు పెట్టగా, ఆయన మరణం కారణంగా బిఎస్‌ఇలో ఆ షేరు విలువ 3.67 శాతం కంటే తక్కువగా రూ.224.20 వద్ద ట్రేడవుతోంది. బిగ్‌బుల్‌కు పెద్ద మొత్తంలో పెట్టుబడులున్న స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ షేర్లు భారీగా పతనమవుతున్నాయి. మంగళవారం ట్రేడింగ్ కొనసాగే సమయానికి మునుపటి ముగింపు రూ.696.10తో పోలిస్తే 4.79శాతం తగ్గి రూ.662.75 వద్ద ట్రేడింగ్‌ను కొనసాగిస్తుంది. జూన్ 2022 త్రైమాసికం నాటికి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఝున్‌ఝున్ వాలాకు 14.39 శాతంతో 8.28కోట్ల షేర్లు, ఆయన భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలాకు 3.10 శాతంతో 1.78 కోట్ల షేర్లు ఉన్నాయి. స్టార్ హెల్త్‌లో ఝున్‌ఝున్ వాటా విలువ రూ.7,017.5 కోట్లుగా ఉంది. రాకేష్ ఝున్‌ఝున్‌వాలా పోర్ట్ ఫోలియోకి చెందిన టాటా మోటార్స్ స్టాక్స్ 0.68 శాతం పడిపోయి రూ.480.75వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. జూన్ త్రైమాసికం చివరి నాటికి టాటా మోటార్స్‌లో రూ.1731.1 కోట్ల విలువైన షేర్లున్నాయి. బిఎస్‌ఇలో ఝున్‌ఝున్‌వాలా షేర్లున్న క్రిసిల్ లిమిటెడ్ షేరు మునుపటి ముగింపు రూ.3,261.60తో పోలిస్తే 0.56 శాతం పడిపోయి రూ.3,243కు పడిపోయింది. జూన్ త్రైమాసికంలో క్రెడిట్ రేటింగ్ సంస్థలో ఆయనకు రూ.1,301.9 కోట్ల విలువైన వాటా ఉంది. ఫోర్టిస్ హెల్త్ కేర్ షేర్లు బిఎస్‌ఇలో 0.20 శాతం తగ్గి 281.30 రూపాయల వద్ద ట్రేడవుతుండగా, ఇలా బిగ్‌బుల్‌కు చెందిన అన్ని షేర్లు నష్టాలపాలవ్వడంతో ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## వాణిజ్యం

# మరోసారి అమూల్ పాల ధర పెంపు

**ముంబై, ఆగస్టు 16:** దేశంలో నిత్యావసర సరుకుల ధరలు మండిపోతున్నాయి. రోజురోజుకు ప్రతి వస్తువు ధర పెరుగుతుండడంతో సామాన్యుడికి మరింత భారంగా మారుతోంది. తాజాగా అమూల్ పాల ధర కూడా పెరిగింది. దేశవ్యాప్తంగా లీటరు పాలపై రూ.2 చొప్పున పెంచుతున్నట్లు గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. దీంతో గుజరాత్ రాష్ట్రంతో పాటు ఢిల్లీ, బెంగాల్, ముంబై అన్ని రాష్ట్రాల్లో ఈ అమూల్ పాల ధర పెరగనుంది. ఇప్పుడు పెరిగిన ధరతో అమూల్ గోల్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.31కి చేరింది. అదే అమూల్ టాటా రూ.25, అమూల్ శక్తి ధర రూ.28కి చేరనుంది. పెరిగిన ధరలు ఆగస్టు 17 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అమూల్ బ్రాండ్ పేరుతో దేశవ్యాప్తంగా పాల ఉత్పత్తి కొనసాగుతోంది. అమూల్ పాలు విక్రయించే అన్ని రాష్ట్రాల్లో ఈ ధరను పెంచుతున్నట్లు అమూల్ మిల్క్ తెలిపింది. పాల ఉత్పత్తిలో పెరిగిన వ్యయం కారణంగా ఈ ధరలు పెంచుతున్నట్లు కంపెనీ తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే కేవలం పశువుల దాణా ఖర్చు దాదాపు 20శాతం పెరిగినట్లు, ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాల ఉత్పత్తుల కోసం వినియోగదారులు చెల్లించే ప్రతి రూపాయిలో దాదాపు 80పైసలను అమూల్ పాల ఉత్పత్తిదారులకు చెల్లిస్తుంది. గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ రోజుకు 150 లక్షల లీటర్ల పాలను విక్రయిస్తుండగా, అందులో గుజరాత్ 60 లక్షల లీటర్లు, ఢిల్లీ 35 లక్షల లీటర్లు, మహారాష్ట్ర 20 లక్షల లీటర్లు విక్రయిస్తోంది.




# తగ్గిన టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం కాస్త తగ్గింది. ఆహార పదార్థాల ధరలు, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడంతో జులైలో ఇది 13.93 శాతంగా నమోదైంది. జూన్‌లో ఈ ద్రవ్యోల్బణం 15.18 శాతంగా నమోదైంది. గతేడాది జులైలో టోకు ధరల ద్రవ్యోల్బణం 11.57 శాతం మాత్రమే. ఈ యేడాది మేలో గరిష్ఠంగా 15.88 శాతంగా నమోదైన విషయం విదితమే. టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గడం వరుసగా ఇది రెండోసారి కావడం ఊరట కలిగించే అంశం కాగా, గత సంవత్సరం ఏప్రిల్ నుంచి వరుసగా 16వ నెల కూడా రెండంకెల పైనే ఉంటుండడం విశేషం. ఇక ఆహార పదార్థాల ధరలు జూన్‌తో పోలిస్తే 14.39 శాతం నుంచి 10.77 శాతానికి తగ్గాయి. కూరగాయల ధరలు కూడా 56.75 నుంచి 18.25 శాతానికి తగ్గాయి. చమురు, ఇంధన ధరలు మాత్రం 40.38 నుంచి 43.75 శాతానికి పెరిగాయి. తయారీ ఉత్పత్తుల ధరలు 8.16 శాతం పెరగ్గా, నూనె గింజలు 4.06శాతం మేర క్షీణించినట్లు కేంద్ర గణాంక కార్యాలయం పేర్కొంది. రిటైల్ ద్రవ్యోల్బణం 6.71 శాతంగా నమోదైనట్లు ఇటీవల వెల్లడించిన విషయం విదితమే. సాధారణంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఇటీవల మూడుసార్లు రెపోరేట్లను ఆర్‌బిఐ పెంచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14